# కరీంనగర్ వార్త

కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్నసిరిసిల్ల

ఆదివారం 9, జులై 2023 | 16 పేజీలు


## త్రైపాక్షిక రక్షణ మీటింగ్‌పై ముందస్తు సమావేశం




2లో...

## నకిలీ ఫైర్ సేఫ్టీతో పాఠశాల

# పర్మిషన్




**సిరిసిల్ల, ప్రభాతవార్త :** పిల్లలకు మంచి చదువు ఇప్పించాలని తల్లిదండ్రులు వేల రూపాయలు ఖర్చుకు వెనుకాడకుండా అప్పులు చేసి మరీ కార్పోరేట్ స్కూల్లో చదివిస్తున్నారు. సిరిసిల్ల పట్టణంలో రెండు కార్పోరేట్ స్కూళ్లు ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా నడిపిస్తున్నారు.

2 లో..

అనుమతులు లేకుండానే కార్పోరేట్ ప్రైవేటు పాఠశాలలు

అధిక ఫీజులు వసూలు చేస్తున్నా చర్యలు శూన్యం

నిబంధనలకు నీళ్లు



## రాజన్న సేవలో ఆంధ్రప్రదేశ్

# హైకోర్టు జస్టిస్

**వేములవాడ, ప్రభాతవార్త :** వేములవాడ శ్రీరాజరాజేశ్వర స్వామివారిని శనివారం ఆంధ్రప్రదేశ్ హైకోర్టు జస్టిస్ వి.గోపాలకృష్ణరావు కుటుంబ సమేతంగా దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. ముందుగా ఆలయ అర్చకులు వారికి ఘన స్వాగతం పలికారు. దర్శనానంతరం ఆలయ అద్దాల మండపంలో అర్చకులు వేదోక్త ఆశీర్వచనం గావించి స్వామివారి తీర్థ ప్రసాదాలను అందజేశారు. రాజన్న సిరిసిల్ల జిల్లా అడిషనల్ ఎస్పీ చంద్రయ్య, వేములవాడ ఆర్డీవో పవన్ కుమార్, వేములవాడ ఇంచార్జి డిఎస్పీ విశ్వప్రసాద్, వేములవాడ జూనియర్ జడ్జి జ్యోతిర్మయి, పట్టణ సిఐ వెంకటేష్ పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలికారు. వారివెంట ఆలయ ఏఈవో బ్రహ్మన్నగారి శ్రీనివాస్, ఆలయ పర్యవేక్షకులు సిరిగిరి శ్రీరాములు, తిరుపతిరావు, ఇన్స్‌పెక్టర్ చెక్కిళ్ళ అశోక్, పోసాని రాజు ఉన్నారు.

## కేబుల్ బ్రిడ్జి వద్ద ప్రజల రక్షణకు

# పోలీసు పహారా

పోలీసుల వాహనాలను ప్రారంభించిన కమీషనర్ ఎల్.సుబ్బరాయుడు



2వ పేజీలో...

**కరీంనగర్ టౌన్ ప్రభాతవార్త:** కరీంనగర్ పట్టణంలో అత్యంత సుందరంగా, ఆకర్షణీయంగా సుమారు 200 కోట్లతో నిర్మించిన కేబుల్ బ్రిడ్జిని గత జూన్ 21న తెలంగాణ రాష్ట్ర ఐటీ, పురపాలక శాఖ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు ప్రారంభించిన విషయం విధితమే. కరీంనగర్ పట్టణానికి మణిహారంగా ఉన్న ఈ కేబుల్ బ్రిడ్జి ప్రారంభించిన రోజు నుండే కరీంనగర్ పట్టణవాసులే కాకుండా చుట్టుపక్కల వారిని కూడా విపరీతంగా ఆకర్షించడంతో ప్రజలు ప్రతిరోజు వేలాదిమంది ఈ కేబుల్ బ్రిడ్జిని సందర్శించడం జరుగుతుంది.

## జీరో ప్రమాదాలే లక్ష్యంగా

# పని చేయాలి

16లో...



## ప్రతి అవకాశాన్ని యువత

# సద్వినియోగం చేసుకోవాలి

### రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్

**ధర్మపురి, ప్రభాతవార్త :** ప్రతి ఒక్క అవకాశాన్ని యువకులు సద్వినియోగించుకొని ముందుకు వెళ్లాలని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ అన్నారు. ధర్మపురి మండల కేంద్రలోని సంస్కృతాంధ్ర కళాశాలలో నేషనల్ అకాడమీ ఆఫ్ కన్స్ట్రక్షన్ కేంద్రాన్ని శనివారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ 18 నుండి 35 సంవత్సరాల మధ్య వయస్సు ఉన్న నిరుద్యోగులకు వివిధ వృత్తుల్లో ఉపాధి కల్పించేందుకు ఇట్టి శిక్షణా కేంద్రం ఉపయోగపడుతుందని పేర్కొన్నారు.



2 లో..

# నకిలీ ఫైర్ సేఫ్టీతో పాఠశాల పర్మిషన్

మొదటి పేజీ తురువాయి..






శ్రీచైతన్య స్కూల్ గత సంవత్సరం జిల్లా విద్యాశాఖ నుండి పాఠశాల పర్మిషన్ తీసుకున్నారు. పర్మిషన్ తీసుకునే సమయంలో ఫైర్ సేఫ్టీ నకిలీవి సమర్పించారు. ఈ సంవత్సరం రెన్యూవల్ కోసం దరఖాస్తు చేసుకున్నారు. అధికారులు తనిఖీ చేపట్టగా ఫైర్ సేఫ్టీ సర్టిఫికెట్లు నకిలీవి అని తేలాయి. దీంతో విద్యాశాఖ శ్రీచైతన్య స్కూల్ పర్మిషన్ రద్దు చేశారు. పాఠశాలకు 8, 9, 10 తరగతులు మాత్రమే పర్మిషన్ ఉంది. ఈ విద్యార్థులకు మాత్రమే తరగతులు నిర్వహించాలి. శ్రీచైతన్య స్కూల్ యాజమాన్యం నిబంధనలకు విరుద్ధంగా పర్మిషన్ లేకుండా ఎల్‌కేజీ నుండి 7వ తరగతి వరకు పాఠశాల నిర్వహిస్తున్నారు. అధికారులు మాత్రం పాఠశాలను సీజ్ చేశామని తెలిపారు. కానీ పాఠశాలకు వెళితే నిబంధనలకు విరుద్ధంగా పాఠశాలను ఓపెన్ చేసి నడిపిస్తున్నారు. అధికారులకు తెలిసే పాటశాలను నడిపిస్తున్నామని విమర్శలు ఉన్నాయి. స్కూల్ యాజమాన్యం పర్మిషన్ లేదనే విషయాన్ని తల్లిదండ్రులకు తెలవకుండా గోప్యంగా ఉంచుతున్నారు. నారాయణ కార్పోరేట్ స్కూల్‌కు కూడా ఎలాంటి అనుమతులు లేకుండానే నిర్వహిస్తుండడంతో సీజ్ చేశామని అధికారులు తెలిపారు. ఈ విద్యా సంవత్సరం నారాయణ స్కూల్లో చాలా మంది విద్యార్థులను స్కూల్‌కు పర్మిషన్ లేకుండానే అడ్మిషన్లు తీసుకున్నారు. శ్రీచైతన్య నారాయణ కార్పోరేట్ స్కూల్లో అధిక ఫీజుల వసూలు చేస్తున్నా అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని విద్యార్థి నాయకులు ఆరోపిస్తున్నారు. ఈ రెండు స్కూళ్లలోనే నిబంధనలకు విరుద్ధంగా చట్ట వ్యతిరేకంగా పాఠశాలల్లోనే అధిక ధరలకు పాఠ్యపుస్తకాలు విక్రయిస్తున్నారు. అధికారుల దృష్టికి విద్యార్థి నాయకులు తీసుకుపోయినా వారిపైన ఎలాంటి చర్యలు తీసుకుంటలేరని ఆరోపిస్తున్నారు. విద్యార్థి నాయకులు స్కూళ్ల వద్ద ధర్నా చేసే వరకు అధికారులకు పర్మిషన్ లేదనే విషయం అధికారులకు తెలియదనే విషయం అధికారులు పని తీరుకు అద్దం పడుతుంది. జిల్లా విద్యాధికారులకు తెలిసి కార్పోరేట్ స్కూల్ నడుస్తున్నాయని విద్యార్థి నాయకులు ఆరోపిసుతన్నారు. విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పించాల్సిన స్కూల్ యాజమాన్యమే చట్ట వ్యతిరేకమైన చర్యలకు పాల్పడుతుంది. ఫైర్ సేఫ్టీ నకిలీ సర్టిఫికెట్ సమర్పించిన శ్రీచైతన్య స్కూల్‌పై ఫైర్ సేఫ్టీ అధికారులు మరియు జిల్లా విద్యాశాఖ అధికారులు ఎలాంంటి చర్యలు తీసుకుంటారో వేచి చూడాలి..

**అనుమతి లేకుండా పాఠశాలలు నడిపిస్తే చర్యలు**

**- జిల్లా విద్యాధికారి రమేష్ కుమార్**

నకిలీ ఫైర్ సర్టిఫికెట్ సమర్పించి గత సంవత్సరం పర్మిషన్ తీసుకున్న శ్రీచైతన్య పాఠశాలను సీజ్ చేశామని, అలాగే నారాయణ స్కూల్‌కు కూడా ఎలాంటి అనుమతులు లేకుండానే అడ్మిషన్లు తీసుకొని పాఠశాలను నడిపిస్తున్నారని తెలిసి సీజ్ చేశామని తెలిపారు. జిల్లాలో అనుమతి లేని పాఠశాలలు నడిపిస్తే చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా వైద్యాధికారి రమేష్ కుమార్ తెలిపారు.

# కేబుల్ బ్రిడ్జి వద్ద ప్రజల రక్షణకు పోలీసు పహారా

మొదటి పేజీ తురువాయి..



దీనివల్ల కేబుల్ బ్రిడ్జిపై ట్రాఫిక్ రాకపోకలకు అతరాయం కలగడం, వేలాది మంది సందర్శకులు ప్రతిరోజు రావడం వల్ల ఇతర సమస్యలు వచ్చే అవకాశమున్నందున, వాటిని దృష్టిలో ఉంచుకొని శనివారం కరీంనగర్ కమీషనర్ ఎల్.సుబ్బరాయుడు కేబుల్ బ్రిడ్జికు పోలీసు పహారా ఏర్పాటు చేయడం జరిగింది. కేబుల్ బ్రిడ్జి పోలీస్‌కి ఒక ఎస్ఐ ఆధ్వర్యంలో సిబ్బందిని, ఒక ఇన్నోవా వాహనము, రెండు మోటార్ సైకిల్‌లతో పాటు ఇతర సామాగ్రిని కూడా ఈ సందర్భంగా అందించడం జరిగింది. వీరు కేబుల్ బ్రిడ్జిపై పెట్రోలింగ్ చేస్తూ ట్రాఫిక్ అంతరాయం కలగకుండా మరియు అక్కడికి విచ్చే మహిళలు, బాలికలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా, వాహనాలు రద్దీ పెరిగిన సమయంలో క్రమబద్ధీకరించుట, ఎటువంటి ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవడం జరుగుతుంది. ఈ సందర్భంగా పోలీస్ కమీషనర్ ఎల్.సుబ్బరాయుడు మాట్లాడుతూ.. మన కరీంనగర్‌కి మణిహారంగా ఉన్న కేబుల్ బ్రిడ్జి పరిసరాలను ఆకర్షణీయంగా ఉంచవలసిన బాధ్యత సందర్శకులకు కూడా ఉన్నదని తెలియజేస్తూ కొన్ని సూచనలను పాటించవలసిందిగా తెలిపారు. కేబుల్ బ్రిడ్జి పరిసరాలు సీసీ కెమెరాల నిఘాలో ఉన్నవని, ఎవరైనా అత్యుత్సాహం ప్రదర్శించి తప్పుడు పనులకు, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. శబ్ద కాలుష్యానికి కారణమయ్యే సైలెన్సర్లను బిగించి వాహనాలు నడుపడం, విన్యాసాలకు పాల్పడేవారి వాహనాలను స్వాధీనం చేసుకుని కేసులు నమోదు చేసి, కోర్టులో హాజరుపరుస్తామని హెచ్చరించారు.

# వన్యప్రాణుల వేటగాని పై పీడీ యాక్ట్

**- వేటగానికి ఉత్తర్వులు అందజేసిన సీఐ కిరణ్**

**- చర్లపల్లి జైలుకు తరలింపు**

**కోనరావుపేట,ప్రభాతవార్త:** వన్యప్రాణులను వేటాడమే కాకుండా ఒకరి మృతికి కారణమైనా వ్యక్తి పై పీడీ యాక్ట్ పెట్టి జైలుకు పంపించినట్లు చందుర్తి సీఐ కిరణ్‌కుమార్ తెలిపారు. శనివారం ఆయన మాట్లాడుతూ కొద్ది రోజుల క్రితం మరిమడ్ల అటవీ ప్రాంతంలో వన్యప్రాణుల కోసం బిగించిన కరెంట్ తీగలకు గిరిజన యువకుడు మృతికి కారణమైనా చందుర్తి మండలం బండపల్లి గ్రామానికి చెంది పల్లపు దేవరాజు అనే వ్యక్తి పై జిల్లా కలెక్టర్ అనురాగ్‌జయంతి ఆదేశాల మేరకు జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఆదేశాల మేరకు దేవరాజు పై పీడీ యాక్ట్ ప్రవేశపెట్టి శనివారం హైదరాబాద్‌లోని చర్లపల్లి జైలుకు తరలించడం జరిగిందన్నారు. వన్యప్రాణుల వేటాడం కానీ,పంట పొలాల వద్ద కరెంట్ వైర్లతో షాక్ పెట్టేందుకు ప్రయత్నించిన వారి పై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. అటవీ జంతువులను కాపాడుకోవడం మన అందరి బాధ్యత అన్నారు. పీడీ యాక్ట్ కోసం అమలు చేయుట కోసం వేములవాడ డీఎస్పీ నాగేంద్ర చారీ, చందుర్తి సీఐ కిరణ్‌కుమార్, కోనరావుపేట ఎస్సై రమాకాంత్‌లను జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ అభినందించారు.



## ప్రతి అవకాశాన్ని యువత సద్వినియోగం చేసుకోవాలి

మొదటి పేజీ తురువాయి..

వయస్సులో అర్హులైన ఎస్సీ,బిసి,ఎస్టీ,మైనార్టీ యువకులు వివిధ కోర్సుల శిక్షణ కోసం ధరఖాస్తు చేసుకోని ఉచితంగా శిక్షణ పొందవచ్చని పేర్కొన్నారు. ఇట్టి కేంద్రంలో టైలరింగ్, ఎలక్ట్రికల్, పెయింటింగ్, ప్లంబింగ్, మిషన్ తదితర రంగాలలో ఉచిత శిక్షణ పొందవచ్చని శిక్షణ సమయంలో ఉచిత భోజన వసతి కల్పించడం జరుగుతుందని అన్నారు.ఈ శిక్షణ కేంద్రాన్ని సద్వినియోగించుకుంటే ఉపాధి అవకాశాలు లభిస్తాయని అన్నారు.కుట్టు మిషన్‌లో శిక్షణా పొందే వారికి శిక్షణ పూర్తయిన తర్వాత సంస్థ పక్షాన ఉచితంగా కుట్టు మిషన్‌లు పంపిణీ చేస్తారని అన్నారు.యువకులను ఉపాధి లభించాలనే మంచి ఉద్దేశంతో ఏర్పాటు చేసిన ఇట్టికేంద్రాన్ని యువకులు సద్వినియోగించుకోవాలని సూచించారు. అనంతరం స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ధర్మపురి నియోజకర్గంలోని వివిధ మండలాలకు చెందిన ముఖ్యమంత్రి సహాయనిధి లబ్ధిదారులైన 139 మందికి రూ.45.94 లక్షల విలువగల చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డిసిఎంఎస్ చైర్మన్ ఎల్లాల శ్రీకాంత్‌రెడి, మున్సిపల్ చైర్‌పర్సన్ సంగి సత్తమ్మ,వైస్ చైర్మన్ ఇందారపు రామన్న, బిఆర్ఎస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## తాళం వేసిన ఇంట్లో చోరీ



**వీర్నపల్లి, ప్రభాతవార్త:** తాళం వేసిన ఇంట్లో చోరీ జరిగిన ఘటన వీర్నపల్లి మండలం కంచర్లలో శనివారం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.... బండి నాగలక్ష్మి దంపతులు ఇంటికి తాళం వేసి బంధువుల వద్దకు వెళ్లారు. శనివారం వచ్చే సరికి ఇంటికి వేసిన తాళం పగలగొట్టి కనిపించింది. ఇంట్లో వస్తువులతో పాటు బీరువాలోని బట్టలు చిందరవందరగా పడి ఉన్నాయి. అందులో దాచుకున్న 1.50 లక్షలు, ఒక తులం బంగారం కనిపించలేదు. వెంటనే పోలీసులకు సమాచారం చేరవేయడంతో ఘటనా స్థలాన్ని ఎస్సై నవత పరిశీలించారు. కేసు నమోదు చేసినట్లు వివరించారు. డాగ్ స్వాడ్, టవర్ డంపర్ సాయంతో దొంగలు పట్టుకుటామని చెప్పారు.

## త్రైపాక్షిక రక్షణ మీటింగ్‌పై ముందస్తు సమావేశం

మొదటి పేజీ తరువాయి..

**యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త:** ఈ నెలలో నిర్వహించనున్న 19వ ఏరియా లెవల్ త్రైపాక్షిక రక్షణ మీటింగ్‌పై శనివారం సింగరేణి ఆర్జీ 2 జిఎం కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్‌లో ముఖ్య అధికారులతో ఏరియా జిఎం ఎ.మనోహర్ శనివారం ముందస్తు సమావేశంనిర్వహించారు. త్రైపాక్షిక రక్షణ సమావేశం ఏర్పాట్లపై అధికారులతో చర్చించి, అక్కడికి వచ్చే డిడిఎంఎస్ అధికారులకు, యూనియన్ నాయకులకు, అతిథులకు చేయాల్సిన ఏర్పాట్లు, అక్కడికి వచ్చే వారికి ఎలాంటి ఇబ్బంది కలగకుండా ఏర్పాట్లు చేయాలని ఆయన అధికారులకు సూచించారు. సమావేశంలో అఫిషియేటింగ్ ఎస్ఓటూజిఎం బచ్చు రవీందర్, ఓసిపి 3 ప్రాజెక్ట్ అధికారి మధుసూదన్, వకీలుపల్లి ప్రాజెక్ట్ అధికారి శ్రీనివాస్ రెడ్డి, డిజిఎం పర్సనల్, అధికార ప్రతినిధి జి.రాజేంద్ర ప్రసాద్, ఏరియా ఇంజనీర్ నర్సింహ రావు, డిజిఎం సివిల్ ధనుంజయ, డిజిఎం వర్క్‌షాప్ ఎర్రన్న, డిజిఎం ఐఇ మురళీక్రిష్ణ, సీనియర్ సెక్యూరిటీ అధికారి పివి.రమణ, అఫీషియేటింగ్ ప్రాజెక్ట్ అధికారి విజయ్ కుమార్, మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ మహిపాల్ తదితరులున్నారు.

## విజయ సంకల్ప సభకు తరలిన బిజేపి శ్రేణులు

**సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త :** హన్మకొండ ఆర్ట్స్ కాలేజిలో నిర్వహించే విజయ సంకల్ప సభకు సిరిసిల్ల పట్టణ చెందిన బిజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి బూర విష్ణు అధ్వర్యంలో శనివారం నాయకులు తరలివేళ్లారు.ఈ సందర్భంగా విష్ణు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రానికి కేంద్రం కోట్లలో నిధులు మంజురు చేసిన రాష్ట్ర ప్రభుత్వన్నికి కనబడుట లేదని అన్నారు. 486 కోట్ల ఓవర్ హూలింగ్ వ్యాగన్ వర్కషాపు వ్యాగన్ యూనిట్ ప్రారంబించడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు కొండ నరేష్, భాస్కర్, నరేష్, శ్రీదర్, సాయి, సురేష్, రాహుల్ , వంశీ తదితరులు పాల్గొన్నారు.



# జమ్మికుంట బిఆర్ఎస్ పార్టీలో ముసలం..

## ఎంపిటిసిల ఫోరం అధ్యక్షునిగా మల్లేశం ఇన్... మమత ఔట్...

*జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:*





హుజురాబాద్ నియోజకవర్గంలోనే గత ఆరు మాసాలుగా బిఆర్ఎస్ పార్టీలో అంతర్గత కుమ్ములాటలు అతలాకుతలం చేస్తుంటే జమ్మికుంట మండలంలో గత నెల రోజులుగా సర్పంచులు రహస్య సమావేశాలు జరిపి ఎమ్మెల్సీ పాడి కౌశిక్‌రెడ్డికి వ్యతిరేకంగా ప్రణాళికలను రూపొందించుకుని గీత దాటబోయే లోపే వారిని బుజ్జగింపులతో మూడు రోజుల క్రితమే కౌశిక్‌రెడ్డి సర్పంచులను మచ్చిక చేసుకోగా ఉరిమి ఉరిమి మంగళం మీద పిడుగుపడ్డట్టు బిఆర్ఎస్ పార్టీలో సర్పంచుల కంటే మేము ఎమన్న తక్కువన అన్న రీతిలో శనివారం ఒక రహస్య ప్రదేశంలో జమ్మికుంట మండల మెజార్టీ ఎంపిటిసిలు రహస్య సమావేశం నిర్వహించుకోని ఎమ్మెల్సీ కౌశిక్‌రెడ్డికి తెలియకుండానే ఎంపిటిసిల ఫోరం అధ్యక్షురాలుగా ఉన్న కోరపల్లి గ్రామ ఎంపిటిసి మమతపై ఆవిశ్వాస తీర్మాణం పెట్టుకుని ఆమె స్థానంలో వావిలాల గ్రామ ఎంపిటిసి మల్లేశంను ఎంపిటిసిల ఫోరం అధ్యక్షునిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు జమ్మికుంట మండల పరిషత్ వైస్ ఎంపిపి పోల్నాని తిరుపతిరావు ఎనిమిది మంది సంతకాలతో కూడిన ఒక ప్రెస్‌నోట్‌ను విడుదల చేసారు. ఎంపిటిసిల సమావేశంలో ఎమ్మెల్సీ కౌశిక్‌రెడ్డి ఎంపిటిసిలను ఖాతరు చేయడం లేదని, ఎంపిటిసిల కనీస ప్రజా అవసరాలకు చేయుతనివ్వడం లేదని, ఆయన ఒంటెద్దు పోకడపై ఎంపిటిసిలు ఒక్కొక్కరు పలు విధాలుగా నిరసన వ్యక్తం చేసినట్లు తెలిసింది. గత ఎన్నికలలో గ్రామాలలో ప్రజలకు ఇచ్చిన అభివృద్ధి పథకాలపై ఈరోజు వరకు న్యాయం చేయలేకపోయామని, గ్రామాల అభివృద్ధికి చేయుతనిచ్చే నేతలతో జత కట్టాలని ఎంపిటిసిలు తీర్మాణించుకున్నట్లు తెలిసింది. మండల ఎంపిటిసిల ఫోరం మాజీ అధ్యక్షురాలు మమత ఆమె స్వప్రయోజనాలకు ఆమె గ్రామ అవసరాల మందం పనులు చేయించుకున్నారే తప్ప తోటి ఎంపిటిసిల శ్రేయస్సును ఎక్కడ కూడా దృష్టిలో పెట్టుకోలేదని వారు వాపోయినట్లు తెలిసింది. బిఆర్ఎస్‌లో కొత్త ఎంపిటిసిల ఫోరం అధ్యక్షునికి మద్దతు ఇచ్చిన వారిలో మల్లేశం, పొల్సాని తిరుపతిరావు, వాసాల నిరోష, టి కవిత, సంపెల్లి స్వరూప, పొల్సాని రాజేశ్వర్‌రావు, రాచపల్లి రాజయ్య, నేరేళ్ల వసుందరలు పాల్గొన్నట్లు తెలిసింది. ఇక దీనితో హుజురాబాద్ నియోజకవర్గంలోని ఐదు మండలాల పరిధిలో రానున్న పది రోజుల్లో బిఆర్ఎస్ పార్టీలో అసంతృప్తి సెగలు మరింత సెగ పెట్టించేవిధంగా మారనున్నట్లు తెలిసింది.

# విజయ సంకల్ప సభకు తరలిన చొప్పదండి పట్టణ బిజెపి శ్రేణులు

*చొప్పదండి ప్రభాతవార్త:*



వరంగల్ నిర్వహిస్తున్న బిజేపి విజయసంకల్ప సభకు చొప్పదండి పట్టణశాఖ అద్యక్షులు బత్తిని ప్రశాంత్ ఆద్వర్యంలో బిజేపి నాయకులు తరలి వెళ్లారు. ఈ సందర్భంగా బిజేపి జిల్లా కార్యదర్శి చేపూరి సత్యనారాయణ మాట్లాడుతూ భారత ప్రధాని నరేంద్ర మోడి 6109 కోట్ల అభివృదిద పనులకు శంఖుస్థాపన చేస్తున్నారని ఇందులో భాగంగా జగిత్యాల, కరీంనగర్ నుండి వరంగల్ వరకు2,147 రూపాయల కోట్లతో రోడ్డు విస్తరణ పనులు చేపడుతున్నారని తెలంగాణకు ఎన్నో అభివృద్ధి పనులు చేపట్టి తెలంగాణను అభివృద్ధికి కృషిచేస్తున్నారని అన్నారు. రానున్న రోజుల్లో నరేంద్ర మోడి అభివృద్ధి సంక్షేమ పథకాలే తెలంగాణలో బిజేపి అధికారం చెపట్టేందుకు బాటలు వేస్తుందని ఆశాభవం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రధాన కార్యదర్శి చిల్ల శ్రావణ్, బిజేపి జిల్లా కార్యవర్గ సభ్యులు రాజన్నల రాజు, బిజెవైఎం జిల్లా కార్యవర్గ సభ్యులు మంచికట్ల మల్లేష్, గుర్రం సమర్, నాయకులు గుండేటి శివ, రోడ్డవేణి రాజు, వడ్లూరి సుధా కర్, జిట్ట కుమార్, తాడూరి రామక్రిష్ణ, తాటిపెల్లి సంతోష్, రాజన్నల తిరు పతి, ఏముండ్ల రాకేష్, కట్ల వెంకటేశం, రాములు, కళ్యాణ్, కార్యకర్తలు పాల్గొన్నారు.

# హుజురాబాద్ డివిజన్‌లో...

## దివంగత నేత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి జయంతి ఉత్సవాలు...

*జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:*



కరీంనగర్ జిల్లా హుజురాబాద్ డివిజన్ పరిధిలోని జమ్మికుంట, హుజురాబాద్, కమలాపూర్, ఇల్లందకుంట, వీణవంక మండలాల పరిధిలో శనివారం కాంగ్రెస్ పార్టీ నేతలు దివంగత ఉమ్మడి రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి 74వ జయంతి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. జమ్మికుంటలో జిల్లా కాంగ్రెస్ నేత పత్తి కృష్ణారెడ్డి, గూడేపు సారంగపాణిల ఆధ్వర్యంలో వైఎస్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. హుజురాబాద్ కాం గ్రెస్ పార్టీ కార్యలయంలో జిల్లా కాంగ్రెస్ అధికార ప్రతినిధి సొల్లు బాబు, సుశీల, పుష్పలతల ఆధ్వర్యంలో స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యలయంలో వైఎస్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నేతలు మాట్లాడుతూ ఉమ్మడి రాష్ట్రంలో నిరుపేదల కోసం ఆరోగ్య శ్రీ పథకం, పేద విధ్యార్థుల కోసం ఫీజ్ రియంబర్స్‌మెంట్ పెట్టిన రాజశేఖర్‌రెడ్డి చిరస్థాయిగా ప్రజల హృదయాలలో నిలిచిపోతాడని నేతలు కొనియాడారు. ఈ సందర్భంగా కేకులు కట్ చేసి స్వీట్లు పంపిణీ చేసారు. కార్యక్రమంలో యగ్గని శ్రీనివాస్, సలీం, పూదరి రేణుక, ఇమ్రాన్, సజ్జు, రాకేష్, రాజిరెడ్డి, రఘు పతి, శ్రీనివాస్‌గౌడ్, కిరణ్‌రెడ్డి, శ్రీను, సునీత, విజేందర్, రాజేందర్, చాంద పాషా, రియాజ్‌లతో పాటు అనేక మంది కాంగ్రెస్ నేతలు పాల్గొన్నారు.

# నరేంద్ర విద్యాలయంలో బోనాల పండగ, ఫ్రెషర్స్‌డే వేడుకలు

*గంగాధర ప్రభాతవార్త:*



గంగాధర మండలంలోని లక్ష్మీదేవిపల్లి గ్రామంలో నరేంద్ర విద్యాలయ హైస్కూల్‌లో బోనాల పండగ, ఫ్రేషర్స్‌డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు లక్ష్మీదేవిపల్లి, నాగిరెడ్డిపూర్ గ్రామాల్లో పోచమ్మ దేవాలయం వద్ద నైవేద్యం సమర్పించి పూజలు చేశారు. ఆటపాటలతో నృత్యం చేశారు. విద్యార్థుల నృత్యాలు తల్లిదండ్రులను ఆకట్టుకున్నాయి. పాఠశాల ఉత్సహంగా ఆనందంగా గడిపారు. నూతన విద్యార్థులకు స్వాగతం పలుకుతూ విద్యార్థులు నృత్యం చేశారు. పాఠశాల యాజమాన్యం గంగాధర రాజేశం, జి. గోపాల్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు క్రమ శిక్షణతో మెలగాలని పెద్దలయెడ గౌరవ మర్యాదలు ఉండాలని అన్నారు. గ్రామీణ ప్రాంతంలో సౌకర్యాలతో ఉన్నత విద్యా అందించడానికి ఐఐటి కోర్సు కూడా ప్రవేశ పెడుతన్నామన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల అద్యాపక బృందం టి అరుణ్, కరుణాకర్, వై తిరుపతి, ఆర్. తిరుపతి, సిహెచ్ పవన్,ఏ .మల్లయ్య, జి. రినా, నాగజ్యోతి, ఎం మణి, తిరుపతి, రేణుక, ఈ. రేణుక, జే. ప్రతిభ, పి. లావణ్య, కె. జయశీల, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# జలయజ్ఞ ప్రధాత వైఎస్ఆర్ కు ఘన నివాళులు

*రామడుగు ప్రభాతవార్త:*



రాష్ట్రంలోని రైతాంగ సాగునీటి కష్టాలు తీర్చేందుకు ప్రాజేక్టుల పేరుతో జల యజ్ఞానికి శ్రీకారం చుట్టింది. దివంగత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ఆర్ అని యువజన కాంగ్రెస్ పార్లమెంటరీ మాజీ అద్యక్షులు నాగిశేఖర్ అన్నారు. వైఎస్ఆర్ రాజశేఖర్ రెడ్డి 74వ జయంతి వేడుకలలో బాగంగా శనివారం మండలం లోని శానగర్ వరద కాలువ వద్ద వైఎస్ఆర్ చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నాగిశేఖర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రజల కోసం వైఎస్ రాజశేఖర్ రెడ్డి అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచారని ఆయన సేవలను కొనియాడారు. పేద వర్గాల ప్రజల కోసం 104, 108 రైతు రుణమాఫీ, ఆరోగ్య శ్రీ, విద్యుత్ రుణమాఫీ, విద్యార్థులకు ఉచిత విద్యను అందించి ప్రజల మనసును గెలుచుకున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు మొహ్మద్ యూనిస్, సాయిండ్ల నర్సిం గం, రాజు, పల్నాటి చంద్రయ్య, నీలం చిన్న, రాజనర్సు, కనుకరాజు, జవ్వాజి లక్ష్మిరాజం, శ్రీనివాస్, రాజేంద్రచారి, తదితరులు పాల్గొన్నారు.

# క్రమశిక్షణతో అనుకున్న లక్ష్యాన్ని చేరుకోవాలి

*గంగాధర ప్రభాతవార్త:*

ఉపాధ్యాయులు చెప్పే ప్రతి విషయాన్ని తూచా తప్పకుండా పాటించి క్రమ శిక్షణతో మెలిగి ప్రతి విద్యార్థి అనుకున్న లక్ష్యాన్ని చేరుకోవాలని గంగాధర మండలం మధురానగర్ చౌరస్తాలో గల సురభి కాన్వెంట్ హై స్కూల్ కరస్పాండెంట్ వీరేశం అన్నారు. శనివారం పాఠశాలలో ప్రేషర్స్ డే బోనాల పండుగను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ వీరేశం మాట్లాడుతూ ప్రతి విద్యార్థి ఉపాధ్యాయులు చెప్పే ప్రతి విషయాన్ని గమనిస్తూ క్రమశిక్షణతో చదివినప్పుడు మీరు అనుకున్న లక్ష్యాలు చేరుకుంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు విద్యార్థులు చిన్నారులు తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.



# విన్నర్స్ ఏడ్జ పాఠశాలలో మెహందీ కార్యక్రమం

*గంగాధర ప్రభాతవార్త:*



గంగాధరలోని మధురనగర్ గ్రామ స్థాయి విన్నర్స్ ఏడ్జ పాఠశాలలో విద్యార్థులకు మెహంది కార్యక్రమాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు మెహందీని పెట్టుకుని సందడి చేసారు. విద్యార్థులు మెహందీ గొప్పతనం వివరించారు. ఇటి కార్యక్రమంలో చైర్మెన్ టి. మల్లయ్య, ప్రిన్సిపాల్ శ్రీనివాస్ రెడ్డి, టీచర్స్ పాల్గొన్నారు.

# ఘనంగా వైఎస్సార్ జయంతి వేడుకలు





**కోరుట్ల, ప్రభాతవార్త**

కోరుట్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో స్థానిక భీమునిదుబ్బలోని కాంగ్రెస్ కార్యాలయంలో ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, కాంగ్రెస్ ధ్రువతార డాక్టర్ వైఎస్.రాజశేఖర్‌రెడ్డి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పట్టణాధ్యక్షుడు తిరుమల గంగాధర్ మాట్లాడుతూ దివంగత నాయకుడు మహానేత వైఎస్.రాజశేఖర్‌రెడ్డి ప్రజల కోసం కాంగ్రెస్ పార్టీ కోసం తుది శ్వాస వరకు అంకిత భావంతో పనిచేశాడన్నారు. వందలాది మంది కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు వైఎస్ రాజశేఖర్‌రెడ్డికి ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మండలాధ్యక్షుడు కొంతం రాజం, పెరుమాండ్ల సత్యనారాయణ, శ్రీరాముల అమరేందర్, తుపాకుల భాజన్న, మ్యాకల నర్సయ్య, దండవేని వెంకట్, ఎంబేరి సత్యనారాయణ, చిలువేరి విజయ్, తోడేటి శంకర్, వాసం అజయ్, తోడేటి శ్రావణ్, జబ్బార్, సోహెల్, ఆరీఫ్ తదితరులు పాల్గొన్నారు.

**కథలాపూర్‌లో...**

కథలాపూర్ : కాంగ్రెస్ పార్టీ మండల శాఖ ఆధ్వర్యంలో దివంగత ముఖ్యమంత్రి వైఎస్.రాజశేఖర్‌రెడ్డి జయంతి వేడుకలను మండల కేంద్రంలో శనివారం నిర్వహించారు. ముందుగా ఆయన చిత్రపటానికి పూలామాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు కాయితి నాగరాజు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎండి.అజీంలు మాట్లాడుతూ వైస్ రాజశేఖర్‌రెడ్డి రాష్ట్రంలో ప్రతి కుటుంబానికి అందేలా సంక్షేమ పథకాలు రూపొందారన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి గోపిడి ధనుంజయ్‌రెడ్డి, ఎంపీటీసీ పులి శిరీషహరిప్రసాద్, జిల్లా కిసాన్ కాంగ్రెస్ కార్యదర్శి రిక్కల తిరుపతిరెడ్డి, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు పంబల శంకర్, యూత్ కార్యదర్శి రాధారపు సాయితేజ, జవ్వాజి రవి, ఎన్ఎస్‌యూఐ మండలాధ్యక్షుడు ఆకుల సంతోష్, మాజీ సర్పంచ్ చిన్నారెడ్డి, ఎండి.మొయినొద్దీన్, ముదం సురేష్, అనీల్, లచ్చన్న, శ్రీనివాస్, సునీల్ తదితరులు పాల్గొన్నారు.

## న్యాయవాదులకు రెండు రోజుల శిక్షణ

**కోరుట్ల, ప్రభాతవార్త**



ఇండియన్ లీగల్ ప్రొఫెషనల్ అసోసియేషన్ జగిత్యాల జిల్లా యూనిట్ ఆధ్వర్యంలో న్యాయవాదులకు రెండు రోజుల శిక్షణా శిబిరం నిర్వహించారు. మెట్‌పల్లి పట్టణంలోని నిఖిల్ భరత్ కాన్వెంట్ స్కూల్‌లో నిర్వహించే శిక్షణ శిబిరాన్ని మెట్‌పల్లి సివిల్ జడ్జీ నారం అరుణ్‌కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఐఎల్‌పీఏ హైదరాబాద్ ఆధ్వర్యంలో మంచి సదుద్దేశ్యంతో ముందుకువచ్చి మెట్‌పల్లి, కోరుట్ల, జగిత్యాల బార్ అసోసియేషన్‌లో ఉన్న జూనియర్ న్యాయవాదులకు శిక్షణా తరగతులు నిర్వహించడం అభినందనీయమని, ఈ శిక్షణా తరగతులు ఉపయోగించుకొని తమ వృత్తిలో నైపుణ్యం సాధించుకోనే అవకాశం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఐఎల్‌పీఏ రాష్ట్ర అధ్యక్షుడు పొన్నం విజయ్‌దేవరాజు, కార్యదర్శి శాంసన్, కమిటీ సభ్యులు రాములు, రాజేశ్వర్‌రావు, లత, బైరి విజయ్, సుమల, రాజారాం, నర్సయ్య, బద్ది నర్సయ్య, లింబాద్రి, ఆనంద్, గంగుల రాంగోపాల్, జూనియర్, సీనియర్ న్యాయవాదులు పాల్గొన్నారు.

## ఏకపక్షంగా గ్రామపంచాయితీ నిర్మాణం

**రామడుగు ప్రభాతవార్త:**



ప్రజలకు అందుబాటులో ఉండే స్థలంలో కాకుండా పాత గ్రామ పంచాయితీ స్థలంలోనే నూతన గ్రామ పంచాయితి భవన నిర్మాణానికి గోపాల్‌రావుపేట సర్పంచ్ కర్ర సత్యప్రసన్న ఏకపక్ష నిర్ణయాలు తీసుకున్నారని గ్రామ పంచాయితీ వార్డు సభ్యులు ఆరోపించారు. శనివారం గ్రామంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడుతూ మండలంలోని అన్ని గ్రామ పంచాయితీలో కెల్లా గోపాల్‌రావుపేట గ్రామ పంచాయితీకి వ్యాపార వాణిజ్య విద్యా సంస్థలు తదితర అంశాల మూలంగా ఒక ప్రత్యేక స్థానం ఉందని అలాంటి గ్రామ పంచాయితీ నిర్మాణానికి మేజార్టీ వార్డు సభ్యుల అభిప్రాయాలను పరిగననలోకి తీసుకోకుండా సర్పంచ్ తనకు నచ్చిన విధంగా కొత్త గ్రామ పంచాయితీకి ముగ్గు పోయడం సమాంజసం కాదని పేర్కొన్నారు. గ్రామంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద పంచాయితీ భవనానికి సరిపడా స్థలం ఉందని అక్కడ నిర్మాణం చేపడితే ప్రజలందరికి సౌకర్యంగా ఉంటుందని తెలిపారు. కాగా తామందరం సర్పంచ్ సత్యప్రసన్న తీసుకున్న నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ తీర్మాణం చేసి జిల్లా కలెక్టర్‌కు జిల్లా పంచాయితీ అధికారికి ఫిర్యాదు చేయనున్నట్లు పేర్కొన్నారు. ఈ సమావేశంలో ఎంపిటిసి సభ్యుడు నరేందర్ రెడ్డి, వార్డు సభ్యులు జుబేదా బేగం, పురాణం రమేష్, వెంకటేష్, చందన, తిరుపతి, కవిత, ఎడవెల్లి పాపిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నిరవధిక సమ్మెను జయప్రదం చేయాలి

**కోరుట్ల, ప్రభాతవార్త**



మధ్యాహ్న భోజన పథకం సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఈ నెల 10నుండి చేపడుతున్న నిరవధిక సమ్మెను జయప్రదం చేయాలని ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు సుతారి రాములు అన్నారు. సమస్యల పరిష్కారం కోసం రాష్ట్ర సమితి పిలుపు మేరకు మండల విద్యాధికారి కార్యాలయం ముందు శనివారం ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో పనిచేసే మధ్యాహ్న భోజన పథకంలో పనిచేసే కార్మికుల పెండింగ్ బిల్లు, పెరిగిన గౌరవవేతనం చెల్లించాలన్నారు. మధ్యాహ్న భోజన పథకం కార్మికుల కోసం పెంచిన గౌరవ వేతనం రూ. 3వేలు, ఏరియర్స్‌తో పాటూ చెల్లించాలని, పెండింగ్ బిల్లులు వెంటనే అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో వంట కార్మికుల సంఘం నాయకులు కొంక భాగ్యలక్ష్మి, పద్మ, పోషక్క, సఫియా బేగం, దశరథం, హన్మంతు, భాగ్య, నర్సు, లక్ష్మీ, విజయ తదితరులు పాల్గొన్నారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పండ్ల పంపిణి

**రామడుగు ప్రభాతవార్త:**



మండలంలోని గోపాల్‌రావుపేట గ్రామంలో ఆల్ఫోర్స్ విద్యా సంస్థల చైర్మెన్ వి. నరేందర్ రెడ్డి జన్మదిన వేడుకల సందర్భంగా శనివారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు పండ్ల పంపిణి చేశారు. ఈ కార్య క్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# కోరుట్ల వార్త

## ఘనంగా శ్రీదుర్గామాతకు బోనాలు

**కోరుట్ల, ప్రభాతవార్త**



పట్టణంలోని గాంధీరోడ్ రోడ్‌లోని శ్రీశివమార్కండేయ కోటి నవదుర్గాలయంలో ఆషాడ మాసాన్ని పురస్కరించుకొని నిర్వహించే బోనాల కార్యక్రమం శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కుల సంఘ సభ్యులతో పాటూ పట్టణానికి చెందిన పలువురు మహిళలు పెద్ద ఎత్తున బోనాలు ఎత్తుకొని ఊరేగింపుగా వచ్చి అమ్మవారికి నైవేద్యంగా సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. శివశక్తుల పూనకాలు, పోతరాజుల విన్యాశాల నడుమ ఆలయ ప్రాంగణమంతా మారుమ్రోగింది. ఈ వేడుకల్లో కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు పాల్గొని బోనాల వెంట నడువగా, మున్సిపల్ చైర్మెన్ అన్నం లావణ్య బోనం సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మెన్ గడ్డమీది పవన్, పలువురు కౌన్సిలర్లు, సంఘ నాయకులు పాల్గొన్నారు.

## పీఆర్టీయూ మండల కార్యదర్శిగా శ్రీనివాస్

**కోరుట్ల టౌన్, ప్రభాతవార్త**



పట్టణంలోని ఎంపీపీఎస్ గడి ప్రాథమిక పాఠశాలలో పీఆర్టీయూ టీఎస్ మండల కార్యవర్గ సమావేశం శనివారం జరిగింది. ఈ సమావేశంలో పీఆర్టీయూ మండల నూతన ప్రధాన కార్యదర్శిగా ఎం.శ్రీనివాస్‌ను నియమిస్తూ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు మాళ్ల అమర్‌నాథ్‌రెడ్డి, బోయినిపల్లి ఆనంద్ రావు నియామకపత్రం అంజేశారు. ఈ కార్యక్రమంలో మండలాధ్యక్షుడు ఎంఎ.వాజిద్, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు వెంకటసుధీర్, రాష్ట్ర మహిళ ఉపాధ్యక్షుడు సురేఖ, శోభారాణి, రాష్ట్ర కార్యదర్శి సర్తాజ్ అహ్మద్, కృష్ణ మోహన్‌రావు, మండల సభ్యులు సైపొద్దీన్, ప్రసన్నలక్ష్మి, యూసుఫ్‌అలీ, జ్యోతి, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## టీ-9 టికెట్ సమయాల్లో మార్పులు

**కోరుట్ల టౌన్, ప్రభాతవార్త**



గ్రామీణ, పట్టణ ప్రాంత మహిళలు, సీనియర్ సిటిజన్ ప్రయాణీకులకు ఆర్థిక బారం తగ్గించేందుకు టీఎస్ ఆర్టీసీ అందుబాటులోకి తెచ్చిన టీ-9టికెట్ సమయాల్లో మార్పులు చేయడం జరిగిందని డిపో మేనేజర్ ప్రసూన్న లక్ష్మి అన్నారు. ఈ సందర్భంగా శనివారం ఆమె విలేకర్లతో మాట్లాడుతూ ఉదయం 9గంటల నుండి సాయంత్రం 6గంటల వరకు ఉన్న సమయాన్ని ఉదయం 9గంటల నుండి రాత్రి 9గంటల వరకు మార్పు చేయడం జరిగిందన్నారు. ఈ టీ-9 టికెట్ పల్లె వెలుగు బస్సుల్లో 60కిలోమీటర్ల పరిధిలో రూ. 100చెల్లించి మహిళలు, సీనియర్ సిటిజన్లు ప్రయాణించవచ్చన్నారు. ఈ టికెట్‌తో ఒక్కొక్కరికి రూ. 20వరకు ఆదా అవుతుందని, కొత్తగా ఈ టికెట్ కొనుగోలు చేసిన వారు తిరుగు ప్రయాణంలో ఎక్స్‌ప్రెస్ కాంబి రూ. 20టికెట్‌ను కొనుగోలు చేసి ప్రయాణం చేయవచ్చన్నారు. మహిళలు, సీనియర్ సిటిజన్స్ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

# జగిత్యాల వార్త

## పాత పెన్షన్ సాధన సంకల్ప యాత్రకు సంపూర్ణ మద్దతు

### -టిఆర్టీయుటిఎస్ జగిత్యాల జిల్లా శాఖ

*జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :*



జిల్లా కేంద్రంలోని ఓల్డ్ హైస్కూల్లో టిఎస్‌సిపిఎస్‌ఇయు సంఘం నిర్వహించ తలపెట్టిన పాత పెన్షన్ సాధన సంకల్ప యాత్రకు సంబందించి పోస్టర్‌ను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా పిఆర్టీయుటిఎస్ జగిత్యాల జిల్లా అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు యాళ్ల అమర్నాథ్ రెడ్డి,బోయినపల్లి ఆనందరావులు మాట్లాడుతూ,కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీంను రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్దరించాలన్న ప్రధాన డిమాండ్‌తో కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీం ఎంప్లాయిస్ యూనియన్ నిర్వహించ తలపెట్టిన పాత పెన్షన్ సంకల్ప రథ యాత్రకు,ఆగస్టు 12న నిర్వహించే ఛలో హైదరాబాద్ కార్యక్రమానికి కూడా పిఆర్టీయుటిఎస్ సంఘం సంపూర్ణ మద్దతు తెలుపు తున్నట్లు ప్రకటించారు.ఈ కార్యక్రమంలో టిఎస్‌సిపిఎస్‌ఈయు అధ్యక్షులు గంగాధరి మహేష్,కోశాధికారి గొల్లపల్లి మహేష్‌గౌడ్, పిఆర్టీయుటిఎస్ రాష్ట్ర అసోసియేషన్ అద్యక్షులు సంధి శ్రీనివాస్‌రెడ్డి, రాష్ట్ర నాయకులు గోవర్ధన్ ప్రసాద్,వూటూరి రాజు, రత్నాకర్ రావు, నాయకులు పరమేశ్వర్, సుదర్శన్, బొమ్మకంటి శ్రీనివాస్, కుమారస్వామి, శ్రీధర్,ఉమేష్, నవీన్, విజయ్,వంశీ, సుధాకర్, దేవేంధర్, సతీష్, తిరుపతి, అనిల్, శోభన్, గంగయ్య,తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత శిక్షణ సబ్సిడీలో కుట్టు మిషన్‌ల పంపిణీ

*జగిత్యాల,ప్రభాతవార్త :*



జగిత్యాల జిల్లా కేంద్రం లోని జివి కంప్యూటర్ టెక్నాలజీ ఎజుకేషన్ సొసైటీ వారు కుట్టు మిషన్ శిక్షణ పొందిన స్టూడెంట్స్ కు సబ్సిడీ ద్వారా కుట్టుమిషన్‌లు ఇవ్వడం జరిగింది.ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన జగిత్యాల పట్టణ విశ్వ బ్రాహ్మణ సంఘం అధ్యక్షులు సంకోజి రమణ చేతుల మీదుగా లబ్దిదారులకు దాదాపు 50 శాతం సబ్సిడీ మీద కుట్టు మిషన్‌లు ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా జివి కంప్యూటర్ ఎజుకేషన్ నిర్వాహకులు విజయ్ మాట్లాడుతూ అన్ని పట్టణ,గ్రామీణ,నిరుద్యోగ యువతకు (18 నుండి 40 సంవత్సరాలు కలిగిన) వారికి కంప్యూటర్ సాఫ్ట్ వేర్ హార్డ్ వేర్ టేలరింగ్,మగ్గం,బ్యూటిషన్ కోర్సులు ఉచితంగా ట్రైనింగ్ ఇచ్చి శిక్షణ పొందిన వారికి సర్టిఫికేట్‌లు ఇవ్వబడును అని తెలిపారు.ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా రమణ,కార్యక్రమ నిర్వాహకుడు విజయ్‌లను అభినందిస్తూ ఈ అవకాశంను అందరు ఉపయోగించుకోవాలని కోరినారు.

## ప్రధాని సభకు తరలివెళ్ళిన నేతలు

*వీణవంక, ప్రభాత వార్త:*

వరంగల్ జిల్లా లో జరిగిన ప్రధాని మోడీ సంకల్ప సభకు వీణవంక మండలం నుండి వివిధ గ్రామాల నుండి బిజెపి ఆధ్వర్యంలో అసెంబ్లీ కన్వీనర్ మాడ గౌతం రెడ్డి, మండల బిజెపి అధ్యక్షులు ఆదిరెడ్డి, జిల్లా నేతలు పెద్ది మల్లారెడ్డి, నర్సింహా రాజు, నరేష్, మదుగూరి సమ్మిరెడ్డి, మారం తిరుపతి రెడ్డి, మోటం వెంకటేష్, సర్పంచులు ఎనగంటి విజయ శ్రీనివాస్, జ్యోతి సురేందర్ రెడ్డి తో పాటు మండల నేతలు ఐలవేణి కుమార్, ఉడుత కుమార్, ఈదునూరి కుమార్, పుల్లూరి కుమార్, రాసపల్లి కుమార్ లతో పాటు సుమారు రెండు వేల మంది తరలివెళ్ళారు.

## నిరుపేదలు ఆత్మ గౌరవంతో జీవించడానికి డబుల్ ఇండ్ల నిర్మాణం

### అభివృద్ధి సంక్షేమానికి తెలంగాణ దేశానికే ఆదర్శం
### జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్

*సారంగాపూర్,ప్రభాతవార్త :*



నిరుపేదలు ఆత్మగౌరవంతో జీవించడానికి డబుల్ ఇండ్ల నిర్మాణం అని జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ పేర్కొన్నారు.శనివారం సారంగాపూర్ మండలం పోతారం గ్రామంలో 1 కోటి 80 లక్షలతో నిర్మించిన 20 రెండు పడకల గదుల గృహ సముదాయాన్ని జగిత్యాల శాసన సభ్యులు డా.సంజయ్‌కుమార్ ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత పోతారం గ్రామానికి ఇప్పటి వరకు 20 కోట్ల నిధులు అభివృద్ధి సంక్షేమ పథకాలకు మంజూరయ్యాయని అన్నారు. అన్ని కుల సంఘాలకు నిధులు మంజూ రు చేయడం జరిగిందన్నారు.గ్రామంలో 8 ట్రాన్స్‌ఫార్మర్లు ఏర్పాటు ద్వారా నాణ్యమైన కరెంటు అందిస్తున్నామని అన్నారు.86 మందికి కళ్యాణలక్ష్మి పథకం ద్వారా 80 లక్షల రూపాయలు మంజూరు అయ్యాయని అన్నారు.63 మంది గొల్ల కురుమలకు గొర్ల యూనిట్లు మంజూరు అయ్యాయని,60 లక్షల నిధులు ఖర్చు చేశామని అన్నారు.320 మందికి ఆసరా పెన్షన్లు,5 కోట్ల 74 లక్షల రూపాయలను పెన్షన్‌ల ద్వారా ఇప్పటి వరకు గ్రామానికి రావడం జరుగు తుందని ,562 మంది రైతులకు రైతు బంధు పథకం ద్వారా రూ.4.80 కోట్లు,109 మంది బిడి కార్మికులకు దేశంలో ఎక్కడాలేని విధంగా పెన్షన్ ఇస్తున్న సర్కార్ తెలంగాణ సర్కార్ అని పేర్కొన్నారు. తూతూ మంత్రంగా పేదలకు ఇళ్ల నిర్మాణం గత ప్రభుత్వ హాయంలో జరిగాయని,కానీ ఇప్పుడు ముఖ్యమంత్రి కెసిఆర్ నిరుపేదలు ఆత్మగౌరవంతో జీవించే విధంగా డబుల్ బెడ్ రూం ఇండ్ల నిర్మాణం చేపట్టడం జరిగిందని అన్నారు.మన ఊరు మన బడి కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ పాఠశాలలో కార్పొరేట్‌కు దీటుగా మౌలిక వసతుల కల్పన చేశామని అన్నారు.130 కోట్లతో రోల్లవాగు ఆధునీకరణ వల్ల 10 వేల ఎకరాలకు పంట సాగుకు అందు బాటులోకి రానుందన్నారు. కాళేశ్వ రం ప్రాజెక్టు వల్ల ఎకరం పారిందా అని ప్రతిపక్ష నాయకులు ఎద్దేవా చేయడం విడ్డూ రంగా ఉందన్నారు. అంతర్గాం, రాంపూర్ గ్రామాల్లో నేటి నీటి వసతి గతంలో ఉండేదా అని కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా నేడు భూగర్భ జలాలు,చెరువులు జలకళ నిజం కాదా అని ప్రశ్నించారు.దేశంలో ఎక్కడా లేని విధంగా ప్రభుత్వ అధికారుల జీతాలు ఉన్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి కోల జము నశ్రీనివాస్,జెడ్పిటిసి మనోహ ర్‌రెడ్డి, సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు గుర్రాల రాజేంధర్‌రెడ్డి,సర్పంచ్ ఢిల్లీ రామారావు, ఎంపిటిసి సుధాకర్‌రావు,ప్యాక్స్ చైర్మన్ ఏలేటి నరసిం హారెడ్డి,మండల యూత్ అధ్యక్షులు మధన్, నాయకులు ప్రేమనందం, లక్ష్మారెడ్డి, మాజీ ఎంపి టిసిలు మల్యాల జలపతి, సాయిలు, కొల నరసింహారెడ్డి, మాజీ సర్పంచ్ విజయ రంగారావు,అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

## గొల్లపల్లి మండలంలో బిఆర్ఎస్ పార్టీ ఆత్మీయ సమ్మేళనం

### మంత్రి కొప్పుల ఈశ్వర్‌ను భారీ మెజార్టీతో గెలిపించుకోవాలి
### పట్టణ శాఖ అధ్యక్షుడు పడాల జలేంధర్

*గొల్లపల్లి,ప్రభాతవార్త :*



జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండల కేంద్రంలో బిఆర్ఎస్ పట్టణ శాఖ అధ్యక్షుడు పడాల జలేంధర్ ఆధ్వర్యంలో శ్రీ వెంకటేశ్వర ఫంక్షన్ హాల్‌లో బిఆర్ఎస్ పార్టీ ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు.ఈ సందర్భంగా చరవాణి ద్వారా వివిధ హోదాల్లో ఉన్న నాయకులకు,పార్టీ కార్యకర్తలకు మంత్రి కొప్పుల ఈశ్వర్ దిశా నిర్దేశం చేశారు.అనంతరం పట్టణ శాఖ అధ్యక్షులు పడాల జలేంధర్ మాట్లాడుతూ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి ప్రతి ఒక్కరికి తెలియజేయాలని అన్నారు.ప్రతి పక్షాల తప్పుడు ఆరోపణలను తిప్పికొడుతూ మన స్పర్థలు ఉంటే పక్కకు పెట్టి పార్టీ బలోపేతానికి కృషి చేయాలని,మంత్రి కొప్పుల ఈశ్వర్‌ను భారీ మెజార్టీతో గెలిపించు కోవాలని అన్నారు.ప్రజల అవస రాలను గుర్తించి వారికి పార్టీ కార్య కర్తలు అందు బాటులో ఉండి పని చేయాలని, ప్రభుత్వంపై విశ్వాసాన్ని పెంపొ ందించే విధంగా ప్రజలకు అర్థ మయ్యే విధంగా తెలియజేయాలని అన్నారు. అనంతరం జెడ్పిటిసి జలేంధర్, ఎంపిపి శంకర య్యలు మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో రాజీలేని పోరాటం చేసి, ఇప్పటి వరకు ప్రతి ఎన్నికల్లో గెలుపొంది ధర్మపురి నియోజక వర్గం లోని ప్రజల ఆశీస్సులు అందుకొని ముఖ్యమంత్రి కెసిఆర్ మంత్రివర్గంలో షెడ్యూల్డ్ కులాలు, ఆదివాసులు, బలహీన వర్గాల సంక్షేమ మంత్రిగా స్థానం సంపాధించిన కొప్పుల ఈశ్వర్‌ను గెలిపించు కోవాల్సిన బాధ్యత మనందరిపైన ఉందని అన్నారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ కాంపెల్లి హనుమండ్లు, చందోళి సింగిల్ విండో చైర్మన్ వెంకట మాధవరావు, వైస్ ఎంపిపి ఆవుల సత్యం, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కనుకుట్ల లింగారెడ్డి,గొల్లపల్లి బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు బొల్లం రమేష్,ప్రధాన కార్యదర్శి చౌటపల్లి తిరుపతి,జిల్లారైతు సమ న్వయ సమితి సభ్యులు ఓరుగంటి అశోక్‌రావు, జిల్లా గ్రంథాలయ డైరెక్టర్ మారంపల్లి బాబు, ఉపసర్పంచ్ రాజశేఖర్, మాజీ ఎఎంసి చైర్మన్ ముస్కు లింగారెడ్డి, మాజీ వైస్ చైర్మన్ బోయ పోతు గంగాధర్, బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలి

*ధర్మపురి,ప్రభాతవార్త :*




ప్రభుత్వ ఉపాధ్యాయుల అపరిష్కృత సమస్యల్ని ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నవత్ సురేష్ అన్నారు.ధర్మపురి మండల కేంద్రంలో తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం మండల శాఖ ఆధ్వర్యంలో శనివారం సమావేశాన్ని నిర్వహించారు.ఈ సమావేశంలో సురేష్ మాట్లాడుతూ ఉపాధ్యాయుల బదిలీలు పదోన్నతులు చేపట్టడానికి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు.2002,2003 సంవత్సరాలలో ఉద్యోగం సాధించిన ఉపాధ్యాయులకు పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో తపస్ బాధ్యులు అయిల్నేని నరేంధర్‌రావు, వీరమల్ల వెంకటరమణరావు,రొట్టె శ్రీనివాస్,బోనగిరి దేవయ్య,బోయినపల్లి ప్రసాదరావు,కాశట్టి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## మహిళలు ఆషాడ ఉత్సవాల్లో మెహిందీ కార్యక్రమాలు

*జగిత్యాల,ప్రభాతవార్త :*



స్థానిక కరీంనగర్ రోడ్డులోని వాసవి వెల్ఫేర్ అసోసియేషన్ కళ్యాణ మండపంలో, కరీం నగర్ రోడ్ ఆర్య వైశ్య సంఘం మహిళలు ఆషాడ ఉత్సవాల్లో భాగంగా శనివారం మెహిందీ కార్యక్రమాలు ఏర్పాటు చేశారు.వందలాది మంది మహిళలు ఈ కార్యక్రమంలో మెహిందీ అలంకరించుకొని ఆటపాటలతో అలరించారు.అనంతరం అల్పాహారం స్వీకరించారు.ఈనాటి కార్యక్రమంలో కముటాల లక్ష్మి,మార రమాదేవి,లలిత,సుమలత,అవోపా జిల్లా మహిళ అధ్యక్షురాలు మోటూరి అనిత, శ్రీనివాస్, అన్నపూర్ణ, రజిత,శ్రీలత, రజని, కమటాల రవీంధర్,మార కైలాసం,సామాజిక కార్యకర్త తవుటు రాంచంద్రం, ద్యైద రాజేంధర్,జొన్నల విజయ్‌కుమార్,కొండ రజనీకాంత్,వెంకట రమణయ్య, గోలి భూమయ్య,కోటగిరి హరీష్,కొండూరి కళ్యాణ్,దాస మధుకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

మెటుపల్లి వార్త

# ఘనంగా మాజీ ముఖ్యమంత్రి వైఎస్ఆర్ జయంతి వేడుకలు

**మెట్‌పల్లి - ప్రభాతవార్త :** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి, స్వర్గీయ రాజశేఖర్‌రెడ్డి జయంతి వేడుకలను మెట్‌పల్లి డివిజన్‌లోని మెట్‌పల్లి, మల్లాపూర్, ఇబ్రహీంపట్నం మండలాలతో పాటు ఆయా మండలాల్లోని గ్రామాల్లో శనివారం ఘనంగా నిర్వహించారు. కాగా పట్టణంలోని స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పిసిసి నాయకుడు కొమొరెడ్డి లింగారెడ్డి ఆధ్వర్యంలో శనివారం కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈమేరకు కొమొరెడ్డి లింగారెడ్డి మాట్లాడుతూ గతంలో





రాజశేఖర్‌రెడ్డి కాంగ్రెస్ పార్టీ ఉమ్మడి రాష్ట్ర పిసిసి చీఫ్ సిఎల్పి నేతగా రెండు పర్యాయాలు ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రిగా అధికారం చేపట్టి కాంగ్రెస్ నేతలకు, కార్యకర్తలకు పేదలకు బాసటగా నిలిచి పలు సంక్షేమ కార్యక్రమాల్లో భారతదేశంలోనే మొదటి స్థానంలో నిలిచారని కొనియాడారు. 108 అంబులెన్స్ సర్వీస్ పేద ప్రజలకు ఆరోగ్యశ్రీద్వారా ఉచిత వైద్య సేవలు రైతులకు ఉచిత కరెంట్, ఏకకాలంలో ఋణమాఫీ విద్యార్థులకు ఫీజు రియంబర్స్‌మెంట్ మహిళలకు పావలకు వడ్డీ ఋణం, బడుగు బలహీన వర్గాలకు బిసి లోన్లు, పేదలకు ఇందిరమ్మ పథకం కింద ఇళ్ళు , ఇతర సంక్షేమ పథకాలు చేపట్టారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు గంగోళి బాలయ్య, మారుపాక రాజేశ్వర్, మల్లేష్, జైపాల్, సందీప్, విద్యార్థులు పాల్గొన్నారు.

**టిపిసిసి డెలిగేట్ ఆధ్వర్యంలో...**

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి, స్వర్గీయ రాజశేఖర్‌రెడ్డి జయంతిని పురస్కరించుని పట్టణం లోని టిపిసిసి డెలిగేట్ కల్వకుంట్ల సుజిత్‌రావు నివాసంలో ఏర్పాటు చేసిన చిత్రపటానికి కాంగ్రెస్ పట్టణాధ్యక్షుడు మహ్మద్ ఖుతుబోద్దీన్ పాషా శనివారం పూలమాల వేసి వైఎస్సార్ అమర్ రహే అంటూ నినాదాలు చేసి ఘన నివాళులర్పించారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న వృద్ధు బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి అత్యంత ప్రాధాన్యత ఇచ్చారని కొనియాడారు. అభివృద్ధి, ప్రజా సంక్షేమం ఒక్క కాంగ్రెస్ పార్టీతో సాధ్యమని రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయమని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కొరె రాజ్ కుమార్, గద్దల భరత్‌కుమార్, కూన రాజేష్, నీరటి రాజ్‌కుమార్, నిఖిల్, ఎండి అన్వర్, సమీర్, అక్షయ్, శశాంత్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రధాని మోడీ సభకు తరలివెళ్ళిన బిజెపి శ్రేణులు

**మెట్‌పల్లి అర్బన్ - ప్రభాతవార్త :**



ప్రధాని మోడీ వరంగల్‌లో అభివృద్ధి పనులకు శంఖుస్థాపన చేయనున్న తరుణంలో చేపట్టిన భారీ బహిరంగ సభకు మెట్‌పల్లి బిజెపి పట్టణాధ్యక్షుడు బొడ్ల రమేష్ ఆధ్వర్యంలో బిజెపి శ్రేణులు, అభిమానులు శనివారం పెద్ద ఎత్తున తరలివెళ్ళారు. ఈ కార్యక్రమంలో బిజెవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు దొనికెల నవీన్, జిల్లా ఎస్టి మోర్చ అధ్యక్షుడు మన్నె గంగాధర్, బిజెపి, బిజెవైఎం నాయకులు బొడ్ల నరేష్, కొయ్యల లక్ష్మణ్, బొడ్ల ఆనంద్, ఆర్మూర్ రంజిత్, కలికోట శ్రీకాంత్, తోకల గంగనర్సయ్య, నూనె క్రాంతి, తదితరులు పాల్గొన్నారు.

## మెరుగైన న్యాయసేవలను కక్షిదారులకు అందించాలి

### -మెట్‌పల్లి మెజిస్ట్రేట్ అరుణ్‌కుమార్

**మెట్‌పల్లి టౌన్ - ప్రభాతవార్త :** మెరుగైన న్యాయసేవలను కక్షిదారులకు న్యాయవాదులు అందించాలని మెట్‌పల్లి మెజిస్ట్రేట్ అరుణ్‌కుమార్ తెలిపారు. శనివారం ఇండియన్ లీగల్ ప్రొఫెషనల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో న్యాయవాదులకు పట్టణంలో నిర్వహిస్తున్న రెండు రోజుల శిక్షణ వర్క్‌షాపును శనివారం మెట్‌పల్లి మెజిస్ట్రేట్ అరుణ్‌కుమార్ ప్రారంభించారు. ఈమేరకు ఆయన మాట్లాడుతూ కక్షిదారుల విషయాలను పరిగణలోకి తీసుకుని న్యాయపరమైన సలహాలు అందించి కేసు సత్వర పరిష్కారానికి కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు పుప్పాల లింబాద్రి, న్యాయవాదులు మాధవి, నర్సయ్య, దేవరాజు, సుమలత, పాల్గొన్నారు.

## క్లీన్ ఇండియా గ్రీన్ ఇండియాపై వ్యాసరచన పోటీలు

**జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :**



జగిత్యాల జిల్లా కేంద్రంలోని చైతన్య టెక్నో పాఠశాలలో శనివారం విద్యార్థులకు క్లీన్ ఇండియా గ్రీన్ ఇండియా కార్యక్రమం పైన డ్రాయింగ్ కాంపిటీషన్,వ్యాసరచన పోటీలను నిర్వహించారు.ఈ కార్యక్రమం వలన విద్యార్థులలో మనం పర్యావరణాన్ని ఏ విధంగా కాపాడుకోవాలో తెలుస్తుంది.ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ టి.సచిన్ మాట్లాడుతూ మనం మన రాష్ట్రాన్ని దేశాన్ని పర్యావరణపరంగా నివాసయోగ్యంగా మార్చేందుకు మనం ప్రతి ఒక్కరం మొక్కలను నాటాలని,వాటిని సంరక్షించాలని,అప్పుడే మన దేశం సస్యశ్యామలంగా మారుతుంది.రాబోయే తరాలకు మంచి వాతావరణం అందించడం కోసం ప్రతి ఒక్కరం పర్యావరణానికి సంబంధించిన కార్యక్రమాల్లో పాలు పంచుకోవాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల డీన్ మురళీకృష్ణ,సి బ్యాచ్ ఇంచార్జ్ వంశీకృష్ణ,ఉపాధ్యాయిని,ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

## నాటిన మొక్కలకు సంరక్షణ చర్యలు చేపట్టాలి

### -మున్సిపల్ చైర్‌పర్సన్ రాణవేని సుజాత సత్యనారాయణ

**మెట్‌పల్లి అర్బన్ - ప్రభాతవార్త :**



హరితహారంతో భాగంగా నాటిన మొక్కలకు సంరక్షణ చర్యలు చేపట్టాలని మున్సిపల్ చైర్‌పర్సన్ రాణవేని సుజాత సత్యనారాయణ హరితహారం సిబ్బందికి సూచించారు. శనివారం మున్సిపల్ చైర్‌పర్సన్ ఆదేశాల మేరకు పట్టణంలోని జాతీయ రహదారిపై మొదటి వరుసలో పూల మొక్కలను హరితహారం సిబ్బంది నాటారు. ఈ మేరకు చైర్‌పర్సన్ మాట్లాడుతూ ప్రతిరోజు నాటిన మొక్కలకు నీరు అందించి పర్యావరణ సంరక్షణకు సహకరించాలని మొక్కల పెంపకంతోనే స్వచ్ఛమైన ఆక్సిజన్‌ను పొందగలమని తెలిపారు. అలాగే డివైడర్‌పై నాటిన మొక్కలను కటింగ్ చేసి మొక్కలను సర్వంగా సుందరంగా తీర్చిదిద్దాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎన్విరాన్‌మెంట్ ఇంజనీర్ విష్ణు, ముజీబ్, హరితహారం సిబ్బంది పాల్గొన్నారు.

## నివేదిత వృద్ధాశ్రమంలో వృద్ధులకు పండ్లు పంపిణీ

**మల్లాపూర్ - ప్రభాతవార్త :** మల్లాపూర్ మండలంలోని రత్నాపూర్ గ్రామానికి చెందిన లయన్స్‌క్లబ్ మాజీ ప్రెసిడెంట్ డా.వెంకటస్వామి-సుజాత దంపతుల పెళ్ళిరోజు సందర్భంగా రేగుంట గ్రామంలోని నివేదిత వృద్ధాశ్రమంలో వృద్ధులకు ఆదివారం పండ్లు, టవల్స్, మందులను ఉచితంగాపంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో లయన్స్‌క్లబ్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ పంచాయితీ ఆధ్వర్యంలో ఆర్థిక సాయం

**మల్లాపూర్ - ప్రభాతవార్త :**



మల్లాపూర్ మండలంలోని వేంపల్లి గ్రామానికి చెందిన బజారు రాజవ్వ అనారోగ్యం కారణంగా మృతిచెందగా మృతురాలి కుటుంబానికి గ్రామ పంచాయితీ ఆధ్వర్యంలో రూ.10వేలను శనివారం ఆర్థిక సాయంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బిట్ల సరోజన, ఉపసర్పంచ్ రాజనర్సయ్య, ఎంపిటిసి భూమి రాజేందర్, వార్డు సభ్యులు తిరుపతి, మహేష్‌లు పాల్గొన్నారు.

# ఘనంగా గురు పూజోత్సవం

### ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మానం

**కొడిమ్యాల,ప్రభాతవార్త :** తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం జగిత్యాల ఆధ్వర్యంలో గురు పౌర్ణమి(వ్యాస మహర్షి) సందర్భంగా జగిత్యాలలో శుక్రవారం రాత్రి ఉత్తమ గురువులుగా కర్ర నరేందర్‌రెడ్డి స్కూల్ అసిస్టెంట్ బయో సైన్స్ కొడిమ్యాల, కేజీబివి సండ్రల్లపల్లి స్పెషల్ ఆఫీసర్ మంద లింగవ్వ,నోముల రాంరెడ్డి,ఎస్‌జిటి నల్లగొండలను ఎమ్మెల్యే సంజయ్‌కుమార్, జాయింట్ కలెక్టర్ మంద మకరంద్‌లచే సన్మానం చేసి,ప్రశంసా పత్రాలను, జ్ఞాపిక అందజేయడం జరిగింది. అంతకు ముందు జ్యోతి ప్రజ్వలన చేసి గురు పూజోత్సవం కార్యక్రమంను ప్రారంభం చేశారు. జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్‌కుమార్



మాట్లాడుతూ విద్యార్థులను చక్కగా తీర్చి దిద్దేది గురువు మాత్రమేనని అన్నారు.గురువులకు సమాజంలో విశిష్ట గౌరవం ఉందని కొనియాడారు.ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ మంద మకరంద్,ప్రధాన వక్త జిన్నా సత్యనారాయణరెడ్డి,తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర కార్యదర్శి నవాత్ సురేష్,రాష్ట్ర నాయకులు అయిల్నేని నరేందర్‌రావు,వొడ్నాల రాజశేఖర్,వీరమల్ల వెంకట రమణారావు,జిల్లా అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు బోనగిరి దేవయ్య, ప్రసాద్, నాయకులు మహిపాల్‌రెడ్డి, రాజేంద్ర ప్రసాద్, నీలిమ,కొడిమ్యాల మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మమ్మడి హరికృష్ణ ప్రసాద్, ఎనుగు ఆదిరెడ్డి, నాయకులు గుడి భూపతిరెడ్డి, బొమ్మ సురేష్,ఎర్రోజు మోహనచారి, తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదకరంగా మారిన విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ ను మార్చండి

మల్యాల, ప్రభాత వార్త:

మల్యాల మండలం రామన్నపేట గ్రామ నడిబొడ్డున లో గల విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్ ప్రమాదకరంగా మారింది. విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్ జనం రద్దీగా ఉండే ముఖ్య కూడలీ వద్ద ఉండడం వల్ల ప్రజలకు దాని వల్ల అపాయంగా మారింది. గ్రామ నడిరోడ్డు వద్ద గల ఈ స్థలంలోనే జన సామూహంతో పాటు సభలు, సమావేశాలు, బతుకమ్మ, ఆటలు, దసరా వేడుకలు, వినాయక, బక్రీద్, పీరీలను నెలకొల్పుటతో పాటు సభలు సమావేశాలు కూడా నిర్వహించడం వల్ల ఈ ట్రాన్స్ ఫార్మర్ తో ప్రమాదం పొంచి ఉందని పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్ళినప్పటికి వారు స్పందించడం లేదని ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇక్కడ నుండి సురక్షితమైన ప్రాంతంలో ట్రాన్స్ ఫార్మర్ ను షిఫ్ట్ చేయాలని గతంలో జరిగిన మండల సమావేశంలో కో ఆప్షన్ సభ్యులు అజారుద్దీన్ కూడా అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. విద్యుత్ నియంత్రిక శిథిలావస్థకు చేరడంతో పాటు ప్రజలకు ప్రమాదంకు దగ్గరలో ఉన్నందున వెంటనే ఈ ట్రాన్స్ ఫార్మర్ ను అధికారులు స్పందించి సురక్షితమైన స్థలంకి షిఫ్టింగ్ చేయాలని ప్రజలు కోరుతున్నారు.

## రోడ్డెక్కిన రత్నాపూర్ రైతులు

రామగిరి-ప్రభాతవార్త



రామగిరి మండలంలోని రత్నాపూర్ రైతులు మంథని పెద్దపల్లి ప్రధాన రహదారి పై నిరసన కార్యక్రమం చేపట్టారు.నెల రోజుల క్రితం ఐకెపి సెంటర్ లో విక్రయించిన ధాన్యానికి ఒక్కొక్కరికి పదివేల రూపాయల నుండి పదిహేను వేల రూపాయల చొప్పున తక్కువ చెల్లించారని ఆగ్రహం వ్యక్తం చేశారు.ట్రక్ షీట్ లో నమోదైన ధాన్యానికి చెల్లించిన ధాన్యానికి వేల రూపాల్లో వ్యత్యాసం ఉందని రత్నాపూర్ గ్రామ రైతులు తీవ్ర ఆవేదనకు గురయ్యారు.ఈ సంధర్భంగా రత్నాపూర్ ప్రదాన రహదారి పై కూర్చొని నిరసన వ్యక్తం చేశారు.వెంటనే ప్రభుత్వం స్పందించి కోత విధించిన డబ్బులను తిరిగి చెల్లించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో మట్ట రాజ్‌కుమార్,పోచం,బోగె ప్రకాష్,కొడారి సది,పబ్బ మొగిలి,అబ్బ తిరుపతి,మన్నాల లాలి,బర్ల వెంకన్న మరి కొంతమంది పాల్గొన్నారు.

## ఆర్ఎఫ్‌సిఎల్ మజ్దూర్ యూనియన్‌తో కలిసి పోరాటానికి ఐఎన్‌టియుసి సిద్ధం

గోదావరిఖని, ప్రభాతవార్త.

ఆర్ఎఫ్‌సిఎల్ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై ఆర్ఎఫ్‌సిఎల్ మజ్దూర్ యూనియన్‌తో కలిసి ప్రత్యక్ష పోరాటాలు చేసేందుకు ఐఎన్‌టియుసి సిద్ధంగా ఉందని యూనియన్ సీనియర్ నాయకులు నర్సింహ రెడ్డి అన్నారు. గోదావరిఖని ప్రెస్‌క్లబ్‌లో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆర్ఎఫ్‌సిఎల్ మజ్దూర్ యూనియన్ నాయకులు అంబటి నరేష్ మాట్లాడారు. ఆర్ఎఫ్‌సిఎల్ కార్మికులకు న్యాయమైన జీతాలు ఇవ్వకుండా శ్రమదోపిడీ చేస్తూ వెట్టి చాకిరి చేయిస్తున్నారని, ఇది సరైన విధానం కాదని, ప్రతీ కార్మికునికి మెరుగైన వేతనాలు కల్పించాలని, లేకపోతే జాతీయ స్థాయి యూనియన్ ఐఎన్‌టియుసి మద్ధతుతో ఉద్యమం చేస్తామని వారు హెచ్చరించారు. కార్మికుల సంక్షేమం కోసం యాజమాన్యం తగిన నిర్ణయాలు తీసుకోని యెడల ఉద్యమ కార్యచరణ తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. సమావేశంలో నాయకులు గాండ్ల ధర్మపురి, వడ్డెపల్లి దాస్, వంగ లక్ష్మీపతి గౌడ్, నేరెటి సాగర్, తాటి రాజయ్య, ఆర్ఎఫ్‌సిఎల్ కార్మికులు మురళీ క్రిష్ణ, నిమ్మల రవి, జక్కుల సతీష్, గోలి ప్రకాష్, భాషనవేని సంతోష్, ముచ్చర్ల ప్రశాంత్, బండి అశోక్, పంబల మహేందర్, అమిరిశెట్టి శ్రీకాంత్, మర్రి రాము, మ్యాక కరుణాకర్, శ్రీను తదితరులున్నారు.



## తెలంగాణ ఉద్యమకారుల ఫోరం సదస్సు వాల్ పోస్టర్ ఆవిష్కరణ



గోదావరిఖని, ప్రభాతవార్త.

తెలంగాణ లేబర్ పార్టీ ఆధ్వర్యంలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం సదస్సు పోస్టర్‌ను గోదావరిఖని ప్రధాన చౌరస్తా వద్ద శనివారం ఆవిష్కరించారు. తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలని ఆగస్టు 20నతెలంగాణ ఉద్యమ ఫోరం ఆధ్వర్యంలో ఛలో ఇందిరా పార్కు సదస్సును జయప్రదం చేయాలని తెలంగాణ లేబర్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు గొర్రె రమేష్, తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ చీమ శ్రీనివాస్ పిలుపునిచ్చారు. రామగుండం పారిశ్రామిక ప్రాంతం నుంచి అధిక సంఖ్యలో సదస్సుకు పాల్గొని జయప్రదం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఐలయ్య, నూనె రాజేశం, అక్కపాక స్వరూప జ్యోతి, మాడ నారాయణ రెడ్డి, తిరుపతి, జక్కం కవిత, చెరుకు పైడి, భాజా వెంకటేష్, కన్నం బాలచందర్, అఖిల్ వర్మ, పొన్నం రజిత, నూనె కనకలక్ష్మి, రాజేశ్వరీ, కుమారి తదితరులున్నారు.

## సింగరేణి డైరెక్టర్‌కు కృతజ్ఞతలు తెలిపిన టిబిజికెఎస్ అధ్యక్షుడు

గోదావరిఖని, ప్రభాతవార్త.



రామగుండం మెడికల్ కాలేజీలో సింగరేణి కార్మికులకు ఐదు పర్సంటేజ్ (7సీట్లను) కేటాయించినందుకు సంస్థ డైరెక్టర్ బలరాంకు టిబిజికెఎస్ అధ్యక్షులు బి.వెంకట్రావ్, వర్కింగ్ ప్రెసిడెంట్ కెంగర్ల మల్లయ్య శనివారం పూలబొకే అందజేసి కృతజ్ఞతలు తెలిపారు. 2019 నుంచి 2023 వరకు డిస్మిస్ అయిన కార్మికులకు మరొక అవకాశం ఇవ్వాలని డైరెక్టర్‌ను ఈ సందర్భంగా వారు కోరగా, సానుకూలంగా స్పందించారని తెలిపారు.

## బిఎస్ పార్టీలో పలువురు చేరిక

– కండువా కప్పి ఆహ్వానించిన ఆర్ఎస్.ప్రవీణ్ కుమార్



గోదావరిఖని, ప్రభాతవార్త.

బిఎస్‌పి రామగుండం నియోజక వర్గ ఇన్‌ఛార్జి గోలివాడ ప్రసన్నకుమార్ అధ్యక్షతన ఎన్టీపీసీ టివి గార్డెన్స్‌లో పార్టీ సమావేశం శనివారం జరిగింది. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బిఎస్‌పి రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ ఆర్ఎస్.ప్రవీణ్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా పార్టీ సీనియర్ నాయకులు దేవనూరి సంపత్ ఆధ్వర్యంలో ఇతర పార్టీల నుంచి అధిక సంఖ్యలో పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారికి డాక్టర్ ఆర్ఎస్.ప్రవీణ్ కుమార్ బిఎస్‌పి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సమావేశంలో బిఎస్‌పి రామగుండం నియోజక వర్గ అధ్యక్షులు కాసిపేట స్వామి, జిల్లా ప్రధాన కార్యదర్శి రాజనర్సయ్య, ఇంకొక ఇన్‌ఛార్జి జింక ఉదయ్, పార్టీ సీనియర్ నాయకులుజనగామ మల్లేష్, విజయగిరి రాము, సిరికొండ సది, కాసర్ల పోషమల్లు తదితరులున్నారు.




## మున్సిపల్ చైర్‌పర్సన్‌ను కలిసిన గంగపుత్ర మహిళ సంఘం



సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త

సిరిసిల్ల పట్టణ గంగపుత్ర మహిళ సంఘం నూతన కార్యవర్గం ఎన్నుకున్నరు. శనివారం మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళను నూతన అధ్యక్ష కార్యవర్గం మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళ నూతన అధ్యక్ష ప్రధాన కార్యదర్శులను శాలువతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ ఎస్ పట్టణ అధ్యక్షుడు జిందం చక్రపాణి, మహిళ సంఘం నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా వైఎస్ఆర్ జయంతి వేడుకలు



గంభీరావుపేట, ప్రభాతవార్త:

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి 74వ జయంతి వేడుకలు శనివారం గంభీరావుపేట మండల కేంద్రంలో ఘనంగా జరిగాయి. మండల కాంగ్రెస్ అధ్యక్షులు హమీద్ ఆధ్వర్యంలో వైఎస్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఆయన రాష్ట్రానికి చేసిన సేవలను కొనియాడారు. రాష్ట్రంలోని బడుగు, బలహీనవర్గాల ప్రజలకు ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి రాష్ట్రంలోని ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచారని గుర్తచేశారు. ఇట్టి కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, పాపగారి రాజుగౌడ్, లచ్చయ్య, ఎడబోయిన ప్రభాకర్, యాదుల్లాలతో పాటు పలువురు పాల్గొన్నారు.

## బహిరంగ సభకు బయలుదేరిన బీజేపీ నేతలు



మానకొండూర్, ప్రభాతవార్త :

భారత ప్రధాని నరేంద్రమోడీ బహిరంగ సభకు శనివారం మానకొండూర్ మండలంలోని వెల్ది, గంగిపల్లి, మద్దికుంట, లక్ష్మీపూర్ గ్రామాలలోని బీజేపీ నాయకులు 50మంది తరలివెళ్లినట్లు మండల అధ్యక్షుడు రాపాక ప్రవీణ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ఇంచార్జ్ ప్రభాకర్, నియోజకవర్గ ఇంచార్జ్ గడ్డం నాగరాజు, బీజేపీ జిల్లా కార్యదర్శి భాస్కరాచారి, మండల నాయకుడు బొగ్గుల రమేష్, ప్రధాన కార్యదర్శి సోన్నాకుల శ్రీనివాస్, ఉషకోయిల రమేష్, భాషబోయిన ప్రదీప్, ఆరెపల్లి శ్రీహరి, కోండ్ర సురేష్, బూత్ అధ్యక్షుడు రవి, నందగిరి బలరాం, రాకేష్, బీజేపీ నాయకులు బయలుదేరారు.

# బ్లూ బెల్స్‌లో బోనాల పండుగ సంబురాలు





**కరీంనగర్ ఎడ్యుకేషన్ ప్రభాతవార్త:**
కరీంనగర్ పట్టణంలోని హనుమాన్ నగర్ బ్లూ బెల్స్ పాఠశాలలో శనివారం బోనాల పండుగను అంగరంగ వైభవంగా జరిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా 10వ డివిజన్ కార్పొరేటర్ కాసర్ల ఆనంద్ పాల్గొన్నారు. కాసర్ల ఆనంద్ మాట్లాడుతూ.. తెలంగాణ సంప్రదాయానికి చిహ్నమైన బోనాల పండుగను ప్రతి యేట ఆషాడ మాసంలో ప్రతి ఒక్క గ్రామంలో ఘనంగా నిర్వహిస్తారని తెలిపారు. గ్రామ దేవతలైన పోచమ్మ, మైసమ్మ, ఎల్లమ్మ, మహంకలామ్మ, పెద్దమ్మలకు పసుపు, కుంకుమలు, చీర సరెలతో బోనాలు వండి అందరు సుఖశాంతులతో ఉండాలని ప్రతి ఒక్కరు పూజిస్తారని, బ్లూ బెల్స్ పాఠశాల ప్రిన్సిపాల్ జంగా సునీత మనోహర్ రెడ్డి పాఠశాల ఆవరణలో బోనాలు వండి, డప్పు చప్పుళ్ళు ఊరేగింపుతో అమ్మవారికి సమర్పించారు. ఈ కార్యక్రమంలో చిన్నారుల పోతరాజుల వేషధారణ, అమ్మవారి శివసత్తులు అందరినీ ఆకట్టకున్నాయి. ఊరేగింపులో విద్యార్థులు నృత్యాలతో ఆనందంగా గడిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్ని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## బీఎస్పీ ద్వారానే పంచాయతీ కార్మికులకు న్యాయం

**జిల్లా ప్రచార కార్యదర్శి రాజబాబు**



**గంభీరావుపేట, ప్రభాతవార్త:**
పంచాయతీ కార్మికులకు న్యాయం రాష్ట్ర బహుజన్ సమాజ్ పార్టీ అధ్యక్షులు ఆర్.ఎస్ ప్రవీణ్‌కుమార్ ద్వారానే జరుగుతుందని జిల్లా బీఎస్పీ ప్రచార కార్యదర్శి యారపు రాజబాబు అన్నారు. సమస్యల పరిష్కారానికై గంభీరావుపేట మండల కేంద్రంలోని పంచాయతీ కారాలయ ఆవరణలో మూడు రోజులుగా చేస్తున్న పంచాయతీ కార్మికుల నిరవధిక సమ్మెలో శనివారం పాల్గొని వారికి సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ దిగువ స్థాయిలో ఉన్న పంచాయతీ కార్మికులను ప్రభుత్వం నిర్లక్ష్యం చేయడం తగదన్నారు. ప్రతి గ్రామంలో పారిశుద్ధ్యం, నీరు, విద్యుత్ సరఫరాతో పాటు గ్రామానికి అవసరమైన ఎన్నో సేవలు పంచాయతీ కార్మికులు అందిస్తున్నారని, పేద కుటుంబాల నుంచి వచ్చారాన్న వివక్షతో ప్రభుత్వం వీరిపై నిర్లక్ష్యదోరణి ప్రదర్శిస్తుందని విధానాన్ని మార్చుకోని పక్షంలో ప్రభుత్వంపై రాజకీయ తిరుగుబాటు చేయాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలోని ప్రజల సమస్యలు పరిష్కరిచాలనే లక్ష్యంతో బీఎస్పీ నేత ఆర్.ఎస్ ప్రవీణ్‌కుమార్ కంకణబద్ధులై పనిచేస్తున్నారని యాశించడాన్ని మానుకొని ఓటుతో పేదల రాజ్యాన్ని నిర్మించుకోవాలని అందుకు ప్రతి ఒక్కరు సమయాత్తం కావాలని కోరారు. కార్యక్రమంలో బీఎస్పీ నాయకులు లింగంపల్లి మధుకర్, మైసగళ్ల అనిల్, క్రర్రోళ్ల రాజు, నాగరాజుగౌడ్, దేవరాజు, దేవయ్యలతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## ముదిరాజ్ మహాసభ జిల్లా యువత కార్యదర్శిగా గందె రమేష్

**చిగురుమామిడి, ప్రభాతవార్త**



తెలంగాణ ముదిరాజ్ మహాసభ యువజన విభాగం కరీంనగర్ జిల్లా కార్యదర్శిగా చిగురుమామిడి మండలం గాగిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన గందె రమేష్‌ను నియమించినట్లు జిల్లా యువత అధ్యక్షుడు పండుగ బాలు తెలిపి నియామకపు పత్రాన్ని అందజేసినట్లు వారు తెలిపారు. ఈ సందర్భంగా ఉమ్మడి జిల్లా ముదిరాజ్ మహాసభ అధ్యక్షులు గుర్రాల మల్లేశం మాట్లాడుతూ రాష్ట్రంలో అత్యధిక జనాభా కలిగి ఉన్న ముదిరాజ్‌లలో యువకులు రాజకీయ చైతన్యాన్ని నింపుకోవాలన్నారు. సామాజికంగా, రాజకీయంగా, ఆర్థికంగా, విద్యాపరంగా అభివృద్ధి చెందాలంటే యువకులు సంఘ కార్యకలాపాలలో పాలుపంచుకోవాలని, రాజకీయ చైతన్యముతో భాగస్వామ్యులు కావాలన్నారు. నియామకమైన గందె రమేష్‌ను అభినందిస్తూ ముదిరాజ్ యువకులను ప్రోత్సహిస్తూ కుల సంఘ బలోపేతానికి కృషి చేయాలని సూచించారు. తన నియామకానికి సహకరించిన ముదిరాజ జిల్లా మహాసభ నాయకులకు, యువజన విభాగంనకు, చిగురుమామిడి మండల జడ్పీటీసీ గీకురు రవీందర్‌కు రమేష్ కృతజ్ఞతలు తెలిపాడు. ఈ కార్యక్రమంలో సహాసభ రాష్ట్ర ఉపాధ్యక్షులు బల్ల సత్తయ్య, మాజీ జిల్లా ఫిషరీస్ కార్పోరేషన్ చైర్మన్ పోలు లక్ష్మన్, మామిడి తిరుపతి, పండుగ నాగరాజు, గూళ్ళ రాజు తదితరులు పాల్గొన్నారు.

## మదర్ థెరిసా ఇంజనీరింగ్ కళాశాలల ప్లేస్మెంట్ డ్రైవ్‌కు ఎంపిక 25 మంది విద్యార్థులు



**పెద్దపల్లి, ప్రభాతవార్త.**
పెద్దపల్లి పట్టణంలోని మదర్ థెరిస్సా ఇంజనీరింగ్ కళాశాలలో శనివారం హైదరాబాద్ కేంద్రంగా దేశంలోని ప్రధాన నగరాలలో విస్తరించిన ప్రముఖ సంస్థ నిసర్గ కంపెనీ లిమిటెడ్‌లో ఉద్యోగాలకై కళాశాలలో సంస్థ హెచ్ఆర్ విభాగంచే ఉద్యోగ నియామక ప్రక్రియ జరిగింది. వివిధ రౌండ్లలో నిర్వహించిన ఉద్యోగ నియామక పరీక్షలలో చివరికి ఎంపికై 25 మంది విద్యార్థులకు నిసర్గ కంపెనీ వారు ఇచ్చిన నియామక పత్రాన్ని కళాశాల డైరెక్టర్ ఎడవల్లి నవత, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ టి.శ్రీనివాస్, ఎంబిఎ విభాగాధిపతి డాక్టర్ యు.ఉపేందర్ విద్యార్థులకు అందజేశారు. ఎంపికైన విద్యార్థులు హైదరాబాద్, చెన్నై, బెంగళూర్, ఢిల్లీ, ముంబై, కలకత్తా బ్రాంచ్‌లలో పని చేయాల్సి ఉంటుందని తెలిపారు. ఈ సందర్భంగా గత వారం జరిగిన ఉద్యోగ నియామక ప్రక్రియలో ఎంపికై 21 మంది విద్యార్థులను డైరెక్టర్ నవత అభినందించారు. తమ కళాశాలలో గత 25 సంవత్సరాలుగా బిటెక్, ఎంటెక్, ఎంబిఎ, డిప్లమా పట్టాలు పొందిన కొన్ని వేల విద్యార్థులు ప్రభుత్వ ఉద్యోగాలతోపాటు ప్రపంచంలోని చాలా దేశాలలో ప్రముఖ మల్టీ నేషనల్ కంపెనీలలో పని చేస్తూ తమ కళాశాల విద్యార్థులకు అన్ని విధాల తోడ్పడుతుందని అన్నారు.

## వ్యవసాయ బావుల వద్ద విద్యుత్ పోలుల ఏర్పాటు

**గంభీరావుపేట, ప్రభాతవార్త:**



వ్యవసాయబావుల వద్ద వేలాడుతున్న విద్యుత్ తీగల మరమ్మత్తుకు చర్యలు చేపట్టారు. గంభీరావుపేట మండలం ముసాఫనగర్ గ్రామంలోని వ్యవసాయబావుల సమీపంలో శనివారం లూజ్ వైర్ల స్దానంలో విద్యుత్ పోలు వేసి మరమ్మత్తు పనులు నిర్వహించారు. వ్యవసాయబావుల వద్ద విద్యుత్ వైర్లు వేలాడుతుండి రైతులకు ప్రమాధం ఏర్పడే పరిస్థితి నెలకొనివుందని విజ్ఞప్తి మేరకు సెస్ డైరెక్టర్ గౌరినేని నారాయణరావు తక్షణం స్పందించి విద్యుత్ పోలును మంజూరు చేశారు. విద్యుత్ పోలు ఏర్పాటులో ఉప సర్పంచ్ శివరాత్రి నరసయ్య, బిఆర్ఎస్ మండల అధ్యక్షులు పాపగారి వెంకటస్వామిగౌడ్, ఎంపీటీసీ గొర్రె బాలమణి, వార్డు సభ్యులు బండ రమేష్, కొక్కు వెంకటి, బిఆర్ఎస్ నాయకులు లింగన్నగారి దయాకర్‌రావు, గోగు లింగం యాదవ్, చేవుల మల్లేశం, ఐలేని నర్సింగరావు, కృష్ణమూర్తి, గణేష్, శివయ్యలతో పాటు పలువురు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందించిన బొద్దుల

**ఎలిగేడు,ప్రభాతవార్త :** ఎలిగేడు మండలం ధూళికట్ట గ్రామానికి చెందిన రాచకొండ రాయమల్లు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. నిరుపేద కుటుంబమని తన అనుచరుల ద్వారా తెలుసుకున్న కేసీఆర్ సేవాదళం రాష్ట్ర ఉపాధ్యక్షుడు జూలపల్లి జెడ్పీటిసి బొద్దుల లక్ష్మణ్ మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందించి తన దాతృత్వాన్ని చాటుకున్నాడు. లచ్చన్న నిండు నూరేళ్లు చల్లగా ఉండాలని మృతుని బంధువులు ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కేసీఆర్ సేవాదళం జిల్లా అధ్యక్షుడు దండే వెంటేశ్వర్లు,జిల్లా ప్రధాన కార్యదర్శి చాతర్ల కాంతయ్య,కేసీఆర్ సేవాదళం జిల్లా యూత్ అధ్యక్షుడు సతీష్,నాయకులు ఎవురాల రాజు,గ్రామస్థులు పాల్గొన్నారు.

## ఓదెల శ్రీ మల్లిఖార్జున స్వామి పెద్దపట్నం అగ్నిగుండం బ్రహ్మోత్సవాలు

**ఓదెల, ప్రభాత వార్త:**
పెద్దపల్లి జిల్లాలోనే అతిపెద్ద ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన ఓదెల శ్రీ భ్రమరాంబిక మల్లిఖార్జున స్వామి ఆలయంలో ఆదివారం ఉదయం 9 గంటల నుండి గణపతి పూజ, పుణ్య హవచనం, మంటప నస్థాపన, శ్రీ వీరభద్ర ఆరాధనతో ప్రారంభమై రాత్రి అగ్నిగుండ ప్రజల్వన పెద్దపట్నం నిర్వహించబడునని, సోమవారం ఉదయం 5 గంటలకు అగ్నిగుండం దాటుట తదనంతరం దక్షయగా కథ శ్రావణం గెలుపు ఉత్సవాలు మొదలగు కార్యక్రమాలతో శ్రీ మల్లిఖార్జున స్వామి దేవాలయంలో బ్రహ్మోత్సవాలకు భక్తులు అధిక సంఖ్యలో వచ్చి స్వామివారి కృపకు పాత్రులు కాగలరని ఆలయ ఈవో బి. సదయ్య తెలిపారు.

# భగవతిలో ఎన్నికల కోలాహలం



**కరీంనగర్ ఎడ్యుకేషన్ ప్రభాతవార్త:**
2023-24 విద్యా సంవత్సరానికి గాను భగవతి పాఠశాలల సాంప్రదాయాన్ని అనుసరిస్తూ విద్యార్థులకు సీనియర్ విద్యార్థులు, విద్యార్థినిలకు పాఠశాల క్యాబినెట్ ఎన్నికలను నిర్వహించడం జరిగింది. ఇందుకు గాను కార్యక్రమాన్ని పాఠశాల చైర్మన్ బి.రమణారావు, కరస్పాండెంట్ బి.విజయలక్ష్మి ఆధ్వర్యంలో మొదటగా మీట్ ద క్యాండెట్ కారక్రమాన్ని నిర్వహించారు. ఇందులో భాగంగా పోటీ చేసే పదవ తరగతి అభ్యర్థులు ఓటర్లకు తమను, తమ గుర్తులను పరిచయం చేస్తూ ఓట్లను వేయమని కోరతారు. అగ్ని, త్రిశూల్, పృధ్వి విభాగాల నుండి బాలురు, బాలికలు ఎన్నికల్లో పోటీచేస్తారు. ఆరవ తరగతి నుండి పదవ తరగతి వరకు విద్యార్థులు, ఉపాధ్యాయులు ఓటర్లుగా పాల్గొని తమ అభిప్రాయాలను ఓట్ల ద్వారా తెలియజేస్తారు. ఈ ఎన్నికల పట్ల అవగాహన కల్పించి వారిని భవిష్యత్తులో రాజకీయ నాయకురాలుగా ఎదగడానికి ఈ కార్యక్రమం సహకరిస్తుంది. పాఠశాల వాతావరణం నిజమైన ఎన్నికలను తలపించే విధంగా ఎంతో ఆకట్టుకుంది. అనంతరం విద్యార్థులు, ఉపాధ్యాయులు అందరూ పాఠశాల క్యాబినెట్ ఎన్నికలలో పాల్గొని తమ తమ రహస్య ఓటింగ్ ద్వారా ఓటు హక్కును వినియోగించుకోవడం జరిగింది. పాఠశాల చైర్మన్ బి.రమణారావు మాట్లాడుతూ.. పోటీలో పాల్గొన్న విద్యార్థులను అభినందించారు. ఈ ఎన్నికల విధానం విద్యార్థులను భవిష్యత్తులో మంచి ఓటర్లుగా తీర్చిదిద్దుతుందని, మంచి నాయకులుగా ఎదిగే దశలో ప్రోత్సహిస్తుందని తెలియజేశారు. భారత దేశపు ఎన్నికల విధానాన్ని విద్యార్థులకు వివరించారు.

## కరీంనగర్ వార్త

## ఆనాటి శిలాఫలకానికి పాలాభిషేకం చేసిన కాంగ్రెస్ నాయకులు



**కరీంనగర్ టౌన్ ప్రభాతవార్త:**
దివంగత నేత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రేడ్డి జయంతి సందర్భంగా 2008 సంవత్సరంలో నాటి ముఖ్యమంత్రి వైఎస్ఆర్ కరీంనగర్ జిల్లాకు శాతవాహన యూనివర్సిటీని మంజూరు చేసి 11.04.2023లో యూనివర్సిటీ స్థలంలో ఏర్పాటు చేసిన శంకుస్థాపన శిలాఫలకాన్ని శనివారం మాజీ పార్లమెంట్ సభ్యులు పొన్నం ప్రభాకర్, డిసిసి అధ్యక్షులు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ, యూత్ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులు శివసేన రెడ్డితో పాటు పలువురు నాయకులతో కలిసి సందర్శించి, శిలాఫలకానికి పాలాభిషేకం చేయడం జరిగింది. ఈ సందర్భంగా పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.. దివంగత నేత వైఎస్ రాజశేఖర్‌రెడ్డి నేతృత్వంలో 2008 ఏప్రిల్ 11న ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా కరీంనగర్ జిల్లాలో 200 ఎకరాలలో ఏర్పాటు చేయనున్న శాతవాహన యూనివర్సిటీ నిర్మాణంలో భాగంగా శంకుస్థాపన చేయడం జరిగిందని, 2014లో రాష్ట్రంలో కొలువు తీరిన బిఆర్ఎస్ ప్రభుత్వం అభివృద్ధి కార్యక్రమాలు శిలాఫలకాలను గులాబీ రంగు పైలాన్లతో ఏర్పాటు చేసుకుంటూ ఈ యూనివర్సిటీ పట్ల ఎంత నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందో ఈ శిలాఫలకాన్ని చూస్తే అర్థమవుతుంది. యూనివర్సిటీ నిర్మాణంలో ప్రాధాన్యత కలిగిన ఈ శిలాఫలకాన్ని ముఖద్వారం ముందు ఏర్పాటు చేయాలని వైస్ ఛాన్సలర్‌ని కోరారు. లేని పక్షంలో పాలకవర్గంపై జిల్లా యంత్రాంగంపై కాంగ్రెస్ పార్టీ పక్షాన ఒత్తిడి చేయడం జరుగుతుందని అన్నారు. ఎంతో అభివృద్ధి జరగవలసిన ఈ యూనివర్సిటీకి ఆరు సంవత్సరాలు వైస్ ఛాన్సలర్‌ను నియమించలేని నిర్లక్ష్య ప్రభుత్వం అని అన్నారు.

## కోరా జాన్సన్ పాఠశాలలో బెలూన్ డే సంబురాలు



**కరీంనగర్ ఎడ్యుకేషన్ ప్రభాతవార్త:**
నగరంలోని కోరా జాన్సన్ పాఠశాలలో శనివారం బెలూన్ డే సంబరాలు ఎంతో కోలాహలంగా జరిగాయి. పాఠశాల డైరెక్టర్ సింహాచలం హరికృష్ణ మాట్లాడుతూ.. బెలూన్ డే సందర్భంగా చిన్నారులకు శుభాకాంక్షలు తెలిపారు. ఇలాంటి సంబరాలు చిన్నారుల్లో వివిధ రకాల రంగులు వాటి ప్రాముఖ్యత గురించి అవగాహన కలుగుతుందని తెలిపారు. చదువుతో పాటు ఇలాంటి వేడుకలు చిన్నారుల్లో ఉత్సాహాన్ని నింపుతుందని పేర్కొన్నారు. ఈ వేడుకకు సహకరించిన చిన్నారుల్లో ఉత్సాహాన్ని నింపుతుందని పేర్కొన్నారు. ఈ వేడుకకు సహకరించిన చిన్నారుల తల్లిదండ్రులన్ని ప్రశంసించారు. ఇందులో భాగంగా విద్యార్థులో ఏకాగ్రత నింపడానికి స్పెల్ బీ కాంపిటేషన్ నిర్వహించారు. అందులో విజయం సాధించిన విద్యార్థులకు పాఠశాల చైర్మన్ మహిపాల్‌రెడ్డి, డైరెక్టర్లు వరప్రసాద్, రాంరెడ్డి, సింహాచలం హరికృష్ణ, వంగళ సంతోష్‌రెడ్డి, బహుతులు ప్రధానం చేసి విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయ బృందం ఉత్సాహంగా పాల్గొన్నారు.

## త్రినిటి ఇంజనీరింగ్ కళాశాలకు ఎస్‌బిటిఇటి డిప్లమా సిఎస్ఇ అనుమతి



**పెద్దపల్లి, ప్రభాతవార్త.**
స్థానిక త్రినిటి ఇంజనీరింగ్ కళాశాల 2023 సంవత్సరానికి గాను డిప్లమా సిఎస్‌సి కోర్సు ఫైనల్ పేస్ పాలిసెట్ కౌన్సెలింగ్‌కు అనుమతి లభించడం జరిగిందని కళాశాల చైర్మన్ దాసరి ప్రశాంత్ రెడ్డి తెలిపారు. ఉత్తర తెలంగాణలో ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని పెద్దపల్లి జిల్లాలో గల త్రినిటి ఇంజనీరింగ్ కళాశాల 2008వ సంవత్సరంలో స్థాపించడం జరిగిందని, నాటి నుంచి పరిశ్రమకు కావాల్సిన ఉద్యోగ అవకాశాలు ఎక్కువగా ఉన్న ఎప్పటికప్పుడు వినూత్నమైన బిటెక్, ఎంటెక్, ఎంబిఎ, డిప్లమా, డిగ్రీ కోర్సులను ప్రవేశ పెడుతూ 2023లో డిప్లమా కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ కోర్సు ఎఐసిటిఈ, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ, ఎస్‌బిటెట్‌అ నుమతులు పొంది పాలి సెట్ తుది దశ కౌన్సెలింగ్‌లో ఉంచడం జరిగిందని, దీన్ని గమనించి, తమ కళాశాలను మొదటి ఆప్షన్‌గా ఎంచుకోవాలనికోరారు. కళాశాల అనుభవం, వినూత్నమైన కోర్సులు గమనించి దూర ప్రాంతాలకు వెళ్లి మోసపోకుండా తమ ముంగిట్లో ఉన్న త్రినిటి ఇంజనీరింగ్ కళాశాలలో చేరి రాష్ట్ర ప్రభుత్వ స్కాలర్ షిప్‌లు, హాస్టల్ వసతులు ఉపయోగించుకొని ముఖ్యంగా నిరుపేద విద్యార్థులు తమ తల్లిదండ్రులకు ఎక్కువ డబ్బులు ఖర్చు కాకుండా చూసుకొని, అన్ని విషయాలు గమనించి కళాశాలలో చేరాలని సూచించారు. కార్యక్రమంలో కళాశాల అకాడమిక్ డైరెక్టర్ అశోక్ కుమార్, ప్రిన్సిపాల్ డాక్టర్ మణిగణేషన్, ఎఓ సురేష్, మెనేజ్మెంట్ రిప్రజెంటేటీవ్ రాజిరెడ్డి, హెచ్‌ఓడిలు డాక్టర్ నటరాజన్, స్వాతి, ప్రభాకర్ తదితరులున్నారు.

## పేదల మనసులో చిరస్థాయిగా నిలిచిన నాయకుడు వైఎస్ఆర్

-పొన్నం ప్రభాకర్



**కరీంనగర్ టౌన్ ప్రభాతవార్త:**
మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ఆర్ 74వ జయంతి సందర్భంగా శనివారం కరీంనగర్ డిసిసి కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి మాజీ పార్లమెంట్ సభ్యులు పొన్నం ప్రభాకర్, డిసిసి అధ్యక్షుడు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ, రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు శివసేనా రెడ్డి, నగర కాంగ్రెస్ అధ్యక్షులు కోమటిరెడ్డి నరేందర్‌రెడ్డితో పాటు పలువురు నాయకులు హాజరై వైఎస్ఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పొన్నం ప్రభాకర్, డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ, శివసేన రెడ్డి మాట్లాడుతూ.. రాజశేఖర్‌రెడ్డి నిబద్ధత వారికి ఉన్న ముందుచూపుతో పేదల మనసులో చిరస్థాయిగా నిలిచిపోయే విధంగా అనేకమైన సంక్షేమ కార్యక్రమాలు చేపట్టారని, ఈ జిల్లాలో శాతవాహన యూనివర్సిటీ, గౌరవిల్లి గండిపల్లి ప్రాజెక్టు, కాళేశ్వరం ప్రాజెక్టు, వరద కాలువ లాంటి అనేక కార్యక్రమాలు తీసుకొని ఈ ప్రాంత అభివృద్ధికి తోడ్పడిరని, వ్యక్తిగా నాయకుడు ఎవరైనా ఉన్నారు అంటే అది వైఎస్ఆర్ అని చెప్పక తప్పదని, కరెంట్ బిల్లులు కట్టలేని రైతులను ఉచిత కరెంటుతో ఆదుకున్న నాయకుడని, ఉన్నత చదువులు చదివించుకోలేని పేద విద్యార్థుల తల్లిదండ్రులకు ఫీజు రియంబర్స్మెంట్ పథకంతో చేయూతనందించిన మహానీయుడు, ప్రమాదానికి గురైన నిస్సహాయులకు ఆరోగ్య శ్రీ పథకంతో అభయ హస్తం అందించిన ప్రజా నాయకుడైన రాజశేఖర్‌రెడ్డి పేరు సూర్యచంద్రులు ఉన్నంతవరకు నిలిచి ఉంటుందని అన్నారు.

## అంత్యక్రియలు జరిపేది లేదని పట్టుబడుతున్న మృతుని భార్య

**ఎలిగేడు, ప్రభాతవార్త :** ఎలిగేడు మండలం శివపల్లి గ్రామానికి చెందిన దుగ్యాల వెంకట్రావు గురువారం అనుమానస్పందంగా మృతి చెందాడు. పోస్టుమార్టం అనంతరం అంత్యక్రియలు నిర్వహించవలసి ఉండగా మృతుని కుటుంబానికి సవితి తల్లికి మధ్య భూ వివాదం ఉండడంతో అంతేక్రియలను నిలిపివేశారు. మాకు వారసులు ఎవరూ లేరని దుగ్యాల విజయ తనపేరు మీద భూమిని పట్టా చేసుకోవడంతో భూ వివాదంతోనే తన భర్తను నాకు కాకుండా చేశారని అనుమానం వ్యక్తం చేసింది తన అత్త పేరు మీదున్న భూమిని నా పిల్లల పేరు మీద రిజిస్ట్రేషన్ చేసేవరకు అంతే క్రియలు నిర్వహించి లేదని మృతుని భార్య పట్టుబట్టడంతో ఇరువర్గాలకు చెందిన కుటుంబీకులు చర్చలు జరుపుతున్నారు. సమస్య పరిష్కారమైతే ఈ రాత్రికి అంత్యక్రియలు జరిగే అవకాశాలు ఉన్నాయని గ్రామస్థులు తెలిపారు.

## ఘనంగా అల్ఫోర్స్ ఫూజన్-2023, డాక్టర్ వి.నరేందర్‌రెడ్డి జన్మదిన వేడుకలు

**కరీంనగర్ ఎడ్యుకేషన్ ప్రభాతవార్త:**
విద్యార్థులకు సాంస్కృతిక కార్యక్రమాల ద్వారా చాలా అవగాహన కల్పించాలని, వాటి పట్ల ఆసక్తి కనబరిచే విధంగా ప్రోత్సాహకాలను అందించాలని, తద్వారా వారు అందులో పట్టు సాధిస్తారని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్‌రెడ్డితో లకిసి స్థానిక రేకుర్తిలోని ఒక ప్రైవేట్ వేడుక మందిరంలో అల్ఫోర్స్ ఫూజన్ 2023 పేరుతో నిర్వహించినటువంటి సాంస్కృతిక ప్రదర్శన కార్యక్రమాలకు ముఖ్యఅతిధిగా హాజరై సాంప్రదాయబద్ధంగా జ్యోతి ప్రజ్వలన చేసి, చదువుల తల్లి జ్ఞానసరస్వతి మాత విగ్రహానికి పూలమాల వేసి విద్యార్థుల ఆనందోత్సవాల మధ్య ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. నేడు అల్ఫోర్స్ తెలంగాణ విద్యారంగానికి తలమానికమని చెప్పడంలో ఎటువంటి సందేహం లేదని తెలుపుతూ వారి విద్యావిధానాలు చాలా మార్గదర్శకమని, అభినందనీయమని కొనియాడారు. విద్యార్థులను అన్ని రంగాలలో అభివృద్ధి పరుస్తూ విద్యాభివృద్ధికి పర్యాయపదంగా మారారని అభివర్ణించారు. ఇటీవల కాలంలో నిర్వహించిన పలు పరీక్షలలో అద్భుత ప్రదర్శన కనబర్చిన విద్యార్థులను ఘనంగా సన్మానించారు. వేడుకలలో భాగంగా పాఠశాల బృందం నరేందర్‌రెడ్డి జన్మదినోత్సవాన్ని వేడుకగా, ఆకాశమే హద్దుగా అన్నట్లుగా వైభవంగా శాస్త్రోత్తంగా నిర్వహించారు. వారు కేకును కట్ చేసి వారి ఆనందాన్ని పంచుకుంటూ వేడుకలు నిర్వహించినందుకు గాను సిబ్బందికి కృతజ్ఞతలు తెలియజేశారు. సిబ్బంది కానుకగా జ్ఞాపికను ప్రధానం చేశారు. సిబ్బంది వారికి జన్మదినోత్సవ శుభాభివందనలను తెలియజేస్తూ వారి అప్యాయతను పంచుకున్నారు. విద్యార్థులను అన్ని రంగాల్లో ప్రోత్సహిస్తున్నామని తెలుపుతూ ప్రతి విద్యార్థి లక్ష్యంపైపు అడుగులు వేయాలని కోరారు. వేడుకలలో భాగంగా విద్యార్థులు ప్రదర్శించినటువంటి పలు నృత్యాలు అలరించాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# కార్మికుల సమ్మెకు మద్ధతు తెలిపిన కెకె మహేందర్ రెడ్డి

–బార్డర్‌లో సిపాయి గ్రామంలో సపాయి లేకపోతే మనుగడే లేదు

ముస్తాబాద్, ప్రభాతవార్త.



మండల కేంద్రంలో గ్రామ పంచాయతీ కార్మికులు చేస్తున్న నిరవధిక సమ్మె మూడవ రోజుకు చేరగా, శనివారం కాంగ్రెస్ నాయకుడు కెకె మహేందర్ రెడ్డి కార్మికుల శిబిరంలో కూర్చొని వారికి మద్ధతు తెలిపి మీడియాతో మాట్లాడుతూ ఇతరులను వాడుకోవడం, వదిలేయడంఈ ప్రభుత్వానికి కొత్త కాదని, గ్రామ పంచాయతీ కార్మికుల సేవలను విరివిగా వాడుకొని తీరా వారి డిమాండ్లను నెరవేర్చమంటే కనీసం వారిని పట్టించుకునే నాథుడే లేడని, కెసిఆర్ అమలు చేస్తానన్న హామీలనే వాళ్ళ/ డిమాండ్లుగా పేర్కొంటున్నారని, బార్డర్‌లో సిపాయి గ్రామంలో సపాయిలేకపోతే ప్రజల మనుగడ ప్రశ్నార్ధకం అవుతుందని, కాబట్టి తక్షణమే ప్రభుత్వం స్పందించి గ్రామ పంచాయతీ కార్మికుల డిమాండ్లను పరిష్కరించాలని, లేని పక్షంలో అవసరమైతే కాంగ్రెస్ పార్టీ తరుపున కార్మికులతో కలిసి రాష్ట్ర వ్యాప్త ఆందోళన కార్యక్రమాలు చేపడుతామని, వారి సమస్యలు తీర్చే వరకు వారికి కాంగ్రెస్ పార్టీ సంపూర్ణ మద్ధతు తెలుపుతందని అన్నారు. అదేవిధంగా మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో దివంగత వైఎస్సార్ 74వ జయంతి వేడుకలను జరిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఎల్ల బాల్ రెడ్డి, జిల్లా నాయకులు బుర్ర రాములు, ఎంపిటిసి చర్లపల్లి శ్రీనివాస్, మాజీ ఎంపిటిసి గజ్జెల రాజు, మాజీ వార్డు సభ్యులు దీటి నర్సింలు తదితర కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటాం



మానకొండూర్, ప్రభాతవార్త :

తెలంగాణ ఉద్యమంలో ప్రత్యేక పాత్రపోషించి రాష్ట్ర సాధనకు కృషి చేసిన బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటామని రాష్ట్ర సాంస్కృతిక సారథి చైర్మన్ మానకొండూర్ ఎమ్మెల్యే డా.రసమయి బాలకిషన్, సుడా చైర్మన్ టీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు జివి.రామకృష్ణారావు అన్నారు. తొలిపొద్దు పర్యటనలో భాగంగా శనివారం వేకువజామున మానకొండూర్ మండలంలోని ఈదులగట్టెపల్లి, అన్నారం, పచ్చునూర్, లక్ష్మీపూర్, జగ్గయ్యపల్లి, వెల్ది గ్రామాలలో ఎమ్మెల్యే రసమయి బాలకిషన్, సుడా చైర్మన్ జివి.రామకృష్ణారావు పల్లెల్లో విస్తృతంగా పర్యటించి కళ్యాణలక్ష్మి, సీఎమ్మార్ రిలీఫ్‌ఫండ్ చెక్కులను పంపిణీ చేశారు. అన్నారం గ్రామంలో ఇటీవల మృతిచెందిన మృతుల కుటుంబాలను పరామర్శించి సానుభూతి తెలిపారు. ఈదులగట్టెపల్లి గ్రామానికి చెందిన దాంసాని అశోక్‌రెడ్డి, లక్ష్మీపూర్ గ్రామానికి చెందిన రాపాక శ్రవణ్ అనే ఇద్దరు బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు ఇటీవల వేరువురుగా జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతిచెందగా, బిఆర్ఎస్ పార్టీ ఇన్సూరెన్స్ కింద మంజూరైన రూ.4లక్షల రూపాయల చెక్కులను బాధిత కుటంబ సభ్యులకు ఎమ్మెల్యే రసమయి, జివిఆకర్ అందజేశారు. ముఖ్యమంత్రి కేసీఆర్ దేశంలో ఎక్కలేని విధంగా అనేక పథకాలు అమలుచేసి, రాష్ట్ర ప్రజల సంక్షేమంకోసం పాటుపడుతున్న గొప్పనేత అన్నారు. ప్రభుత్వ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకుని, రాబోయేరోజుల్లో బిఆర్ఎస్ పార్టీకి ప్రజలు అండగా నిలవాలన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ శేఖర్‌గౌడ్, ఎంపీపీ సులోచనశ్రీనివాస్‌రెడ్డి, సర్పంచ్‌లు రమాదేవి, బోట్ల కిషన్, అర్చనభగవాన్‌రెడ్డి, రుద్రవరం లక్ష్మీసాయికుమార్, వసంతవీరయ్య, దీపలక్ష్మణ్, రామంచ గోపాల్‌రెడ్డి, ఎంపీటీసీ శ్రీనివాస్‌యాదవ్, రుద్రవరం పద్మప్రభాకర్, మాజీ సర్పంచ్ ఎరుకల శ్రీనివాస్‌గౌడ్, బిఆర్ఎస్ నాయకులు రాపాక రాజేశ్వర్, రమణయ్య, రంగస్వామి, రవి తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే ప్రభాకర్ ప్రత్యేక పూజలు

మానకొండూర్, ప్రభాతవార్త : మండలంలోని గట్టుదుద్దెనపల్లి గ్రామ శ్రీప్రసన్నాంజనేయస్వామి దేవాలయంలో శనివారం మాజీ ఎమ్మెల్యే, బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, బీజేపీ జిల్లా ఇంచార్జి ఎన్‌విఎస్.ప్రభాకర్, బీజేపీ నియోజకవర్గ ఇంచార్జి గడ్డం నాగరాజు స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు రాపాక ప్రవీణ్, మండల ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్, యువమోర్చా, దళితమోర్చా అధ్యక్షుడు ప్రదీప్‌యాదవ్, శ్రీహరి, రమేష్‌పటేల్, కొండ్ర సురేష్, రవి తదితరులు పాల్గొన్నారు.

## మంథని జెఎన్‌టియుహెచ్ లో ప్రశాంతంగా ముగిసిన టౌన్‌ప్లానింగ్ ఆన్‌లైన్ పరీక్ష



రామగిరి–ప్రభాతవార్త

టిఎస్‌పిఎస్ (టిపిబిఒ) నిర్వహించిన టౌన్‌ప్లానింగ్ ఉద్యోగాల ఆన్‌లైన్ పరీక్ష మంథని జెఎన్‌టియుహెచ్ లో శనివారం ప్రశాంతంగా ముగిసింది.రెండు సెషన్స్‌లలో జరిగిన పరీక్షలో 177 మందికి 136 మంది హాజరు కాగా 41 మంది గైర్హాజరైనట్లు వైస్ ప్రిన్సిపల్ చెరుకు శ్రీదర్‌రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు.అభ్యర్థులు సకాలంలో హాజరు కావడంతో ఏ ఒక్కరూ కూడా వెనక్కి తిరిగి వెళ్ళలేదన్నారు.పోలీసులు క్షుణ్ణంగా తనిఖీ నిర్వహించిన అనంతరమే అభ్యర్థులను లోనికి పంపించారన్నారు.ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా రామగిరి పోలీసులు బందోబస్తు చేయగా మంథని సిఐ జి.సతీష్ పరీక్షా కేంద్రాన్ని పరిశీలించారని పేర్కొన్నారు.

## బాధిత కుటుంబానికి పదివేలు ఆర్థిక సహాయం అందించిన

లొంక కేసారం సర్పంచ్ ఎండి.మంజూర్

రామగిరి–ప్రభాతవార్త

ఇటీవలె జరిగిన రోడ్డు ప్రమాదంలో రామగిరి మండలం లొంక కేసారం గ్రామానికి చెందిన కారుపాకల సతీష్ అతని కొడుకు కారుపాకల సిద్దార్థని కల్వచర్ల లోని హెచ్‌పి పెట్రోల్ బంక్ ఎదురుగా లారీ ఢీ కొట్టడంతో కారుపాకల సతీష్ అక్కడికక్కడే మృతి చెందగా అతని కొడుకు కారుపాకల సిద్దార్థ రెండు కాళ్ళు పూర్తిగా దెబ్బ తినడంతో హైదరాబాద్ గాంధీ లో ఏడురోజులుగా చికిత్స పొందుతూ మృతిచెందాడు.ఈ సంధర్భంగా ఆదివారం రోజు వారి కుటుంబాన్ని లొంక కేసారం సర్పంచ్ ఎండి.మంజూర్ పరామర్శించారు.అనంతరం వారి కుటుంబానికి ధైర్యం చెప్పి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.అదేవిధంగా పదివేల రూపాయలు ఆర్థిక సహాయం అందించారు.తమ వెంట బిఆర్ఎస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు ఎండి,ఆరిఫ్,ఎగ్గెం సదయ్య,పిట్టల సది,నాగరాజు,కనకయ్య పాల్గొన్నారు.






## అసాంఘిక శక్తుల కట్టడికే కార్టన్ సెర్చ్‌లు

– జగిత్యాల డిఎస్‌పి ఆర్. ప్రకాష్

మల్యాల, ప్రభాత వార్త:



అసాంఘిక శక్తుల పై ఉక్కుపాదం మోపేందుకే కార్టెన్ సెర్చ్‌లను నిర్వహిస్తున్నట్లు జగిత్యాల డిఎస్‌పి ఆర్. ప్రకాష్ అన్నారు. శనివారం తెల్లవారుజామున మల్యాల మండలం రాజారం గ్రామంలో ముగ్గురు సిఐలు, ఐదుగురు ఎస్ఐ లు 50 మంది పోలీసులతో కలిసి కార్డెన్ సర్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా అనుమానిత వ్యక్తులను ప్రతి ఇంట తనిఖీలు నిర్వహించి వాహనాలకు నెంబర్ ప్లేట్ లేకుండా సరైనా ధ్రువపత్రాలు లేని 42 ద్విచక్ర వాహనాలను స్వాధీన పరుచుకున్నారు. అంతేకాకుండా మూడు ఆటోలు, రెండు ట్రాక్టర్లు కూడా పోలీసులు తమ ఆధీనంలోకి తీసుకున్నారు. ఈ సందర్భంగా జగిత్యాల డిఎస్‌పి ఆర్. ప్రకాష్ మాట్లాడుతూ.... నేరాల అదుపునకు అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడే వ్యక్తులపై ఉక్కుపాదం మోపనున్నట్లు మల్యాల మండలంలో 12 మంది రౌడీ షీటర్లు ఉండగా ఒక్క రాజారం గ్రామంలోనే 6గురు ఉన్నారని, ఇది ఆందోళన చెందవలసిన అంశామని, ప్రజలు తమ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వ శాఖల అధికారులు సంప్రదించాలని, గ్రామంలో శాంతియుత వాతావరణం కు ప్రజలకు పోలీసుల సహకారం కూడా ఎల్లప్పుడు ఉంటుందని ఆయన పేర్కొన్నారు. గ్రామంలో అసాంఘిక శక్తులపై, దౌర్జన్యాలకు పాల్పడే వారిపై ప్రత్యేక నిగా పెట్టినట్లు కూడా ఆయన వెల్లడించారు. ఈ కార్యక్రమంలో మల్యాల సిఐ జిల్లా కోటేశ్వర్, జగిత్యాల టౌన్ సిఐ నటేష్, రూరల్ సిఐ ఆరీఫ్ అలీఖాన్, మల్యాల, పెగడపల్లి, జగిత్యాల టౌన్‌కు చెందిన ఎస్ఐలు తీగల అశోక్, సతీష్, పురుషోత్తం తో పాటు పోలీసులు పాల్గొన్నారు.

## మిత్రుని కుటుంబానికి అండగా నిలిచిన బాల్య మిత్రులు

ముస్తాబాద్, ప్రభాతవార్త.

ముస్తాబాద్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 1987వ సంవత్సరం వరకు కలిసి చదువుకున్న తోటి మిత్రుడు శాదుపల్లి శ్రీనివాస్ గౌడ్ గత 22 రోజుల క్రితం గుండె పోటుతో మృతి చెందగా, శ్రీనివాస్ మరణాన్ని జీర్ణించుకోలేని ఆయన తండ్రి లక్ష్మీనారాయణ గత 11 రోజుల క్రితం హఠాత్తుగా మరణించాడు. ఇంటికి పెద్ద దిక్కులు ఇద్దరు మృతి చెందగా, కుటుంబం రోడ్డున పడ్డది. శ్రీనివాస్‌కు అంగవైకల్యం కలిగిన కుమారుడు అరవింద్, డిగ్రీ చదువుతున్న అర్చన కూతురు కలరు. సమాచారం అందుకున్న 1986–87కు చెందిన పూర్వ విద్యార్థులు వాట్సప్ ద్వారా సమాచారం చేరవేసుకొని వారికి తోచినంత సహాయాన్ని సేకరించి 62వేల నగదును శ్రీనివాస్ భార్య పద్మకు అందించారు. రానున్న రోజుల్లో మిత్రులం అండగా ఉంటామని వెల్లడించారు. తోటి స్నేహితులు ఆర్థిక సహాయాన్ని అందించి, అండగా నిలుస్తామనడంతో కుటుంబ సభ్యుల రోధనలు పలువురిని కంటతడి పెట్టించాయి. ఈ కార్యక్రమంలో కుక్కల దేవేందర్, పార్వతి హరిక్రిష్ణ, అక్కపెల్లి యాదగిరి గౌడ్, ఎనగందుల శంకర్, బొంపల్లి శ్రీనివాస్, మదికొండ నారాయణ, తోటి మిత్రులు తదితరులున్నారు.



# కొనసాగుతున్న జిపి కార్మికుల సమ్మె

పెన్‌పహాడ్, జూలై 8 ప్రభాతవార్త

తమ సమస్యల సాధనకై గ్రామపంచాయితీ కార్మికులు సిఐటియు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నిరవధిక సమ్మె శనివారం మూడవ రోజు కొనసాగింది. ఈ సందరర్భంగా గ్రామపంచాయితీ వర్కర్స్ జిల్లా అధ్యక్షుడు ధనియాకుల శ్రీనివాస్, మండల అధ్యక్షుడు రణపంగ వెంకన్న సమ్మెను ఉద్దేశించి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గ్రామపంచాయితీ కార్మికులను పర్మినెంట్ చేయాలని, జీవో నెంబర్ 51ను రద్దు చేసి జీవో 60 ప్రకారం కారోబార్‌లు, బిల్ కలెక్టర్‌లకు రూ. 19 వేలు వేతనాన్ని అందించాలని, చనిపోయిన వారి కుటుంబాలకు రూ. 10 వేల ఆర్థిక సహాయం అందించి వారి కుటుంబంలో ఒకరికి ఉద్యోగం కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయితీ కార్మికులు గుగ్గిళ్ల ఏడుకొండలు, గుగ్గిళ్ల రవి, రణపంగ శ్రీనివాస్, రణపంగ



సైదులు, రజిత, ఎల్లమ్మ, ముత్తమ్మ, నరేష్, నాగరాజు, నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

# వరంగల్ బిజెపి సభకు తరలిన పార్టీ నాయకులు

పెన్‌పహాడ్, జూలై 8 ప్రభాతవార్త

హన్మకొండలో నిర్వహించిన ప్రధాని మోదీ బిజెపి విజయ సంకల్ప భారీ బహిరంగ సభకు శనివారం మండలంలోని వివిధ గ్రామాల నుండి ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు. పార్టీ మండల అధ్యక్షులు పోకల రాములు ఆధ్వర్యంలో భారీగా తరలివెళ్లారు. అదే విధంగా లింగాల గ్రామం నుండి కూడా తాళ్లపెల్లి మధు ఆధ్వర్యంలో గ్రామానికి చెందిన నాయకులు తరలివెళ్లారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలో ప్రజలు ప్రధాని మోదీ పాలనను కోరుకుంటున్నారని, రానున్న ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్రంలో బిఆర్ఎస్ పార్టీకి ప్రజలు చరమగీతం పాడి బిజెపికి పట్టం కట్టనున్నారని తెలిపారు. తరలివెళ్లిన వారిలో నాయకులు మామిడి సోమయ్య, మామిడి బ్రహ్మం, మామిడి శ్రీనివాస్, తాళ్లపెల్లి మధు, మామిడి గోపి, మామిడి రాంబాబు, మిర్యాల వెంకటేశ్వర్లు, వెంకట్రాములు,



సాయి, కుక్కడపు రామాంజం, మామిడి నితిన్, రాయిరాల జోజి తదితరులు పాల్గొన్నారు.

# మండలంలో మూడవ రోజు కొనసాగిన జిజేఆర్ కప్ క్రీడలు

### అలరించిన మహిళల కోలాటం, షాట్‌పుట్, ముగ్గుల పోటీలు

పెన్‌పహాడ్, జూలై 8 ప్రభాతవార్త

మండలంలోని వివిధ గ్రామాల్లో గత మూడు రోజులుగా నిర్వహిస్తున్న జిజెఆర్ కప్ క్రీడలు శనివారం మూడవ రోజు కొనసాగాయి. ఈ సందర్భంగా మహిళలకు కోలాటాలు, షాట్‌పుట్, ఖోఖో, ముగ్గుల పోటీలు నిర్వహించగా ఈ పోటీల్లో గ్రామాల్లోని ప్రజలను ఆకట్టుకున్నాయి. మండల పరిధిలోని జల్మాలకుంట తండా గ్రామ సర్పంచ్ ధీరావత్ రేచల్ నాగేందర్ షాట్‌పుట్ గేమ్‌ను ఆడి మహిళలకు ఆదర్శంగా నిలిచారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అన్ని రంగాల్లో దూసుకెళ్తున్న మహిళలు క్రీడల్లో కూడా



రాణించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, ప్రజాప్రతినిధులు, మహిళలు, క్రీడాకారులు పాల్గొన్నారు.

# విభజన హామీలను నెరవేర్చాలి

ప్రభాతవార్త, సూర్యాపేట

తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు సందర్భంగా ఇచ్చిన హామీలను అమలు చేయకుండా తెలంగాణ రాష్ట్రంలో మోదీ ఎలా పర్యటిస్తారని డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు కాసాని కిషోర్ ప్రశ్నించారు. పట్టణంలోని నల్లాల బావి సెంటర్ వద్ద డివైఎఫ్ఐ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా ప్రధాని మోదీ తెలంగాణ పర్యటనను నిరసిస్తూ ప్లకార్డులను ప్రదర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉక్కు ఫ్యాక్టరీని నిర్మిస్తామని చెప్పి మోసం చేశారని ఆయనపై ధ్వజమెత్తారు. అదే విధంగా రాష్ట్రంలో కాజీపేట రైలే ్వకోచ్, మెడికల్ కాలేజ్, ఐఐటి, ఐఐఎం, ట్రిపుల్ ఐటి, గిరిజన, మైనింగ్ యూనివర్సిటీలు ఎటుపోయాయని ఆయన ఈ సందర్భంగా ప్రశ్నించారు. ఒక్క హామీని కూడా నెరవేర్చకుండా తెలంగాణ పర్యటనకు రావడానికి మనసు ఎలా ఒప్పిందని ధ్వజమెత్తారు. నిరుద్యోగ సమస్యను పరిష్కరించడంలో కేంద్ర ప్రభుత్వం



ఘోరంగా విఫలమైందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు, కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి కోట గోపి, జిల్లా కార్యదర్శి జె. నర్సింహరావు, వేల్పుల వెంకన్న, కేసగాని భద్రయ్య, ఎండి జహంగీర్, బచ్చలకూర రాంబాబు, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామపంచాయితీ సిబ్బందిని పర్మినెంట్ చేయాలి

కనగల్, జూలై 8 ప్రభాతవార్త

తెలంగాణ గ్రామపంచాయితీ ఉద్యోగ కార్మిక సంఘాల జెఎసీ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు చేపట్టిన సమ్మె శనివారం మూడవ రోజుకు చేరింది. సమ్మెలో భాగంగా మండల కేంద్రంలో భారీ బైక్ ర్యాలీ నిర్వహించించారు. సమ్మెకు మద్దతుగా సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి కానుగు లింగస్వామి మాట్లాడుతూ గ్రామపంచాయితీ సిబ్బంది అందరినీ పర్మినెంట్ చేయాలని, గుర్తింపు కార్డులు ఇవ్వాలని, పని భద్రత కల్పించాలని, జీవో నెంబర్ 60 ప్రకారం వేతనాలు పెంపు చేయాలని, మల్టీపర్పస్ వర ్కర్ విధానాన్ని రద్దు చేయాలని, కారోబార్, బిల్ కలెక్టర్‌లను సహాయ కార్యదర్శులుగా



నియమించాలన్నారు. పంచాయితీ కార్మికుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలన్నారు. కార్మికుల పట్ల ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో విజయ్, కొంగల నర్సింహ, చిత్రం శివ, సురేష్, పుష్ప, వెంకన్న, యల్లమ్మ, మంజుల, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# స్వచ్ఛ సర్వేక్షన్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

ప్రభాతవార్త, సూర్యాపేట

జిల్లాలోని అర్బన్, రూరల్ ప్రాంతాల్లో గల దేవాయాల్లో, దేవాలయ భూముల్లో మొక్కలు నాటే కార్యక్రమాన్ని సంబంధిత శాఖలు తగు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఎస్. వెంకట్రావ్ తెలిపారు. శనివారం జూమ్ మీటింగ్ ద్వారా ఎండోమెంట్, మున్సిపల్ కమీషనర్లు, ఎంపీడీవోలు, ఎంపీవోలు, సంబంధిత జిల్లా అధికారులతో కలెక్టర్ జూమ్ ద్వారా మాట్లాడుతూ కేటాయించిన ల క్ష్యాలను సకాలంలో పూర్తి చేసే విధంగా యాక్షన్ ప్లాన్ రూపొందించాలన్నారు. దేవాలయాల్లో మున్సిపల్ కమీషనర్లు, రూరల్ ప్రాంతాల్లో గల దేవాలయాల్లో ఎంపీడీలు, ఎంపీవోలు హరితహారం కార్యక్రమాన్ని నిర్వహించాలనా ్నరు. ఫారెస్ట్ నర్సరీ లేదా ప్రైవేట్ నర్సరీలలోని పెద్ద మొక్కలను దేవాలయాలకు సంబంధించిన భూములలో నాటాలని, దేవాలయాల ఆవరణల్లో రావి, జమ్మి, పూల మొక్కలు నాటాలని సూచించారు. ఖచ్చితమైన యాక్షన్ ప్లాన్‌తో పటిష్టమైన చర్యలు చేపట్టి స్వచ్ఛ సర్వేక్షన్ కార్యక్రమాన్ని పూర్తి చేసి అవార్డులు పొందే విధంగా చర్యలు



తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈవో సురేష్‌కుమార్, డీపీవో యాదయ్య, ఎండోమెంట్ కమీషనర్ శ్రీనివాసరావు, మున్సిపల్ కమీషనర్ రామాంజులరెడ్డి, డిఎఫ్‌వో సతీష్‌కుమార్, ఎంపీడీవోలు, ఎంపీవోలు, ఎండోమెంట్ అధికారులు పాల్గొన్నారు.

# చెత్త బుట్టల పంపిణీ

ప్రభాతవార్త, సూర్యాపేట

పట్టణంలోని 10వ వార్డులో శనివారం సుధాకర్ పివిసి చైర్మన్ మీలా మహదేవ్ అందించిన చెత్త బుట్టలను జాహ్నవి టౌన్‌షిప్‌లో నివసిస్తున్న కుటుంబాలకు తడి, పొడి, హానికరమైన చెత్తగా వేర్వేరుగా అందించే విధంగా మూడు బుట్టలను శనివారం మున్సిపల్ చైర్మన్ పెరుమాళ్ల అన్నపూర్ణ శ్రీనివాస్ అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జాహ్నవి టౌన్‌షిప్‌లో నివసిస్తున్న ప్రజలు తడి, పొడి చెత్తను వేరు చేసి మున్సిపల్ వాహనాలకు అందించాలని సూచించారు. దీని వలన సూర్యాపేట పట్టణం స్వచ్ఛ సూర్యాపేటగా చేసుకుందామన్నారు. అదే విధంగా సూర్యాపేటకు



ఇప్పటి వరకు మూడు జాతీయ అవార్డులు వచ్చినట్లు తెలిపారు. ఇందుకు సహకరించిన పట్టణ ప్రజలకు ఆమె కృతజ్ఞతలు తెలిపారు. మంత్రి జగదీష్‌రెడ్డి నాయకత్వంలో తడిచిన తొమ్మిదేళ్లలో సూర్యాపేట పట్టణాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధిలో ఉంచామన్నారు. ఈ కార్యక్రమంలో కమీషనర్ రామానుజులరెడ్డి, టౌన్‌షిప్ అధ్యక్ష, కార్యదర్శులు, కార్యవర్గ సభ్యులు, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఏసు మృతి కుటుంబానికి తీరని లోటు

పెన్‌పహాడ్, జూలై 8 ప్రభాతవార్త



ఇరుగు ఏసు మృతి వారి కుటుంబానికి తీరని లోటు అని సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు నెమ్మాది వెంకటేశ్వర్లు అన్నారు. మండల పరిధిలోని రంగయ్యగూడెం గ్రామానికి చెందిన ఇరుగు ఏసు ఇటీవల మృతి చెందగా శనివారం ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాడ సంతాపం తెలిపారు. సంతాపం తెలిపిన వారిలో నాయకులు ఇరుగు నాగయ్య, నెమ్మాది అడివయ్య, వెలుపుల వెంకన్న, నకిరేకంటి దేవయ్య, గోపాల్, దాస్, వీరయ్య ఉన్నారు.

# చిల్లర రాజకీయాలు మానుకోవాలి

**- ఈటలను ఓడించే సత్తా నాకే ఉంది - అందరి భూకబ్జాల బాగోతం బయట పెడతా - కౌశిక్ రెడ్డి అమాయకుడు... ఆయన చుట్టూ దొంగల ముఠా చేరింది - టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకుడు జమ్మికుంట మాజీ మార్కెట్ చైర్మన్ సమ్మిరెడ్డి**



**జమ్మికుంట, ప్రభాత వార్త:**
అర్హత లేని చోట....మోటా నాయకులు తనపై పిచ్చికూతలు కూస్తున్నారని, చిల్లర రాజకీయాలు మానుకోకపోతే ఊరుకునేది లేదని టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకుడు జమ్మికుంట మాజీ మార్కెట్ చైర్మన్ తుమ్మేటి సమ్మిరెడ్డి ఖబర్ధార్ అని హెచ్చరించారు. టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకుడు జమ్మికుంట మాజీ మార్కెట్ చైర్మన్ సమ్మిరెడ్డి జమ్మికుంటలోని తన నివాసంలో మీడిమా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..... హుజురాబాద్ నియోజకవర్గంలో పార్టీ ఇంచార్జీ కౌశిక్ రెడ్డి అమాయకుడని ఆయన చుట్టూ దొంగల ముఠా చేరిందని దాని వల్ల బిఆర్ఎస్ పార్టీకి ఆదరణ తగ్గుతుందని పార్టీ అధిష్టానికి లేఖ రాసి ఈనెల 6న మీడియా సమావేశం ఏర్పాటు చేసినట్లు చెప్పారు. దామోదర్ రెడ్డి దగ్గర ఉన్నది వాల్లేనని మళ్ళీ ఈటల వద్దకు చేరింది వాళ్ళేనని ఇప్పుడు ఆ దొంగల ముఠా కౌశిక్ రెడ్డి వద్ద చేరి ఆయనను తప్పుతోవ పట్టిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సిఎం కేసీఆర్ ఎమ్మెల్సీకి ప్రభుత్వ విప్ గా ఉన్నత హోదా కల్పించి నియోజకవర్గ ఇంచార్జీగా బాధ్యతలు అప్పగించారని, అతని ప్రవర్తన వల్ల ప్రజలు, పార్టీ నాయకులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారని దీని వల్ల పార్టీ ఆదరణ కోల్పోతుందని చెప్పినట్లు గుర్తు చేశారు. దీనిని అపార్థం చేసుకుని కొందరు చోట మోట నాయకులు అవాకులు, చేవాకులు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అర్హత లేని నాయకులు ఇష్టారీతిలో సోషల్ మీడియాలో పోస్ట్ చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. జిల్లా అధ్యక్షుని నుంచి షోకాజ్ నోటీస్ వచ్చింది వాస్తమేనని దానికి నేను అధిష్టానానికి వివరణ ఇచ్చుకుంటారని తెలిపారు. కానీ తనపై అవాక్కులు చేవాక్కులు చేస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు. బిఆర్ఎస్ పార్టీకి ఎవరు కోవర్టులుగా వ్యవహరిస్తున్నారు, ఎవరు అక్రమాలు, కబ్జాలు చేస్తున్నారు, తన వద్ద పూర్తి చిట్టా ఉందని దానిని బహిర్గతం చేస్తానని హెచ్చరించారు. చిల్లర రాజకీయాలు మానుకుని పార్టీ ప్రతిష్టకు పాటుపాడాలని కోరారు. సిఎం కేసీఆర్ అవకాశం ఇస్తే వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో ఈటల రాజేందర్ ను ఓడించే సత్తా నాకే ఉందని టికెట్ ఇవ్వవలసిందిగా విజ్ఞప్తి చేస్తున్నానని తెలిపారు.

చొప్పదండి వార్త

## ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన జన హృదయ నేత వైఎస్.రాజశేఖర్ రెడ్డి



**ముత్తారం, ప్రభాతవార్త.**
ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన జన హృదయ నేత ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి దివంగత వైఎస్.రాజశేఖర్ రెడ్డి అని కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు చొప్పరి సదానందం అన్నారు. శనివారం కేశనపల్లి గ్రామంలో రాజశేఖర్ రెడ్డి 74వ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైఎస్.రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో రైతులకు ఉచిత విద్యుత్, ఏక కాలంలో రుణ మాఫీ, పంటలకు మద్ధతు ధర కల్పించారని అన్నారు. ప్రతి గ్రామంలో ఇందిరమ్మ ఇల్లు ఇచ్చిన ఘనత వైఎస్సార్‌దేనని చెప్పారు. విద్యార్థులకు ఫీజు రియంబర్స్‌మెంట్ సౌకర్యం కల్పించి ఉన్నత విద్యకు కృషి చేశారని గుర్తు చేశారు. రాజీవ్ ఆరోగ్య శ్రీ ద్వారా ప్రతి పేద కుటుంబానికి ఉచితంగా వైద్యాన్ని అందించిన మహానీయుడు రాజశేఖర్ రెడ్డి అని అన్నారు. రాజశేఖర్ రెడ్డి ఆశయ రాహుల్ గాంధీని ప్రధాని చేయడమేనని, మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్‌బాబు నాయకత్వంలో రాహుల్ గాంధీని ప్రధాన మంత్రి చేయడమే లక్ష్యంగా పని చేస్తామని తెలిపారు. రాజశేఖర్ రెడ్డి ఆశయాలను ప్రతీ ఒక్కరూ కొనసాగించాలని కోరారు. కార్యక్రమంలో ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు మద్దెల రాజయ్య, మైనారిటీ సెల్ మండల అధ్యక్షులు వాజీద్ పాషా, సోషల్ మీడియా ప్రతినిధి కోల విజయ్ గౌడ్, కాంగ్రెస్ నాయకులు తూటి రఫీ, బక్కతట్ల కుమార్, చెలుకల జితేందర్, దాసరి చంద్రమౌళి గౌడ్ తదితరులున్నారు.

## జమ్మికుంటలో ఘనంగా మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకలు

**- మరపురాని మహానేతకు ఘన నివాళులు అర్పించిన నాయకులు**



**జమ్మికుంట, ప్రభాత వార్త:**
జమ్మికుంట పట్టణంలో మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి 74వ జయంతి వేడుకలను కాంగ్రెస్ కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు పత్తి కృష్ణారెడ్డి, జమ్మికుంట పట్టణ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు పూదరి రేణుక శివ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. రాజశేఖర్ రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా చిరు వ్యాపారస్థులకు, పేద ప్రజలకు పండ్ల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..... ప్రజా సంక్షేమం అంటే మొదట గుర్తుకు వచ్చే వ్యక్తి దివంగత నేత వైఎస్ రాజశేఖర రెడ్డి అని అటువంటి మహానేత ఈరోజు మన మధ్యలేకపోవడం చాలా దురదృష్టకరం అని అన్నారు. ఆరోగ్య శ్రీ, ఫీజ్ రియంబర్స్‌మెంట్ ద్వారా ఎంతో మంది పేద ప్రజలకు అండగా ఉన్న నేత వైఎస్సార్ అని గుర్తు చేశారు. ఆయన ఆశయాలు నేర్చుకోవాలి అంటే మళ్ళీ తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలని కాంగ్రెస్ పార్టీ ద్వారానే పేదలకు న్యాయం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గూడెపు సారంగపాణి, నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు సజ్జు, జిల్లా ఫిషర్ చైర్మన్ పింగిళి రాకేష్, ఎన్ఎస్‌యుఐ జిల్లా జనరల్ సెక్రటరీ ఎండి ఇమ్రాన్, పట్టణ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎర్రం సతీష్ రెడ్డి, నామినేని రాజేశ్వర్ రావు, మండ అశోక్ గౌడ్, ఎండి. సలీం, ఎగ్గని శ్రీనివాస్, ప్రభుదాస్, ఎండి. మున్నా, శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ సర్పంచ్ లత కుమార్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం



**సైదాపూర్, ప్రభాత వార్త:**
సైదాపూర్ మండలం గొడిశాల గ్రామంలో తెలంగాణ కార్మిక శాఖ కింద నమోదు కార్మికుల కోసం తెలంగాణ ప్రభుత్వం కార్మిక శాఖ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాలు ఏర్పాటు చేయగా అట్టి ఆరోగ్య శిబిరాన్ని సర్పంచ్ చింత లత కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.... నేడు, రేపు కూడా వైద్య పరీక్షలు చేస్తారని, ప్రస్తుతం గొడిశాల గ్రామంలో 400 లేబర్ కార్డ్స్ మాత్రమే ఉన్నాయని ఇంకా చాలా మంది లేబర్ కార్డ్స్ తీసుకుని ఇన్సూరెన్స్ తప్పకుండా చేసుకోగలరని చెప్పారు. పేద కార్మికుల కోసం ప్రభుత్వం ఉచిత వైద్య సేవలు అందిస్తుందని అలాగే కార్మికుల కోసం ప్రమాద భీమా, ఆరోగ్య భీమా, కళ్యాణ లక్ష్మి అందిస్తుందని, వివిధ సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి ప్రజలను అన్ని విధాల ఆదుకుంటున్న ఏకైక ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వం అని, నేను ప్రస్తుత సర్పంచ్ గా ఉండి గ్రామానికి అనేక సేవలు చేశానని, అలాగే మునుముందు కూడా స్థానికంగా ఉంటూ ప్రజల అవసరాల నిమిత్తం ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలను సక్రమంగా ప్రజలకు అందే విధంగా చేయగలరని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్, ఫీల్డ్ అసిస్టెంట్, టెక్నికల్ అసిస్టెంట్, గ్రామపంచాయతీ వార్డు సభ్యులు, గొడిశాల గ్రామ బిఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా కన్వీనర్ చల్లూరి రాజు, పారిశుద్ధ్య కార్మికులు, ఆశ వర్కర్లు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## పుణ్యక్షేత్రాల దర్శనంలో మోహినికుంట వాసులు

**ముస్తాబాద్, ప్రభాతవార్త.**
మండలంలోని మోహినికుంట గ్రామానికి చెందిన సుమారు ఇరవై కుటుంబాలకు చెందిన వారిని పుణ్యక్షేత్రాల దర్శనానికి తీసుకెళ్లిన సర్పంచ్ కల్వకుంట్ల వనజ, మండల రైతు బంధు అధ్యక్షులు కల్వకుంట్ల గోపాల్ రావు దంపతులు శనివారం నేపాల్‌లోని ముక్తినాథ్ మందిర దర్శనం పూర్తి చేసుకున్నామని, తిరుగు ప్రయాణంలో మరిన్ని దైవక్షేత్రాల దర్శనం చేసుకుంటూ మరో మూడు, నాలుగు రోజుల్లో స్వగ్రామానికి చేరుకుంటామని యాత్రికులు ఆనందం వ్యక్తం చేశారు. ఇంతటి మహాద్భాగ్యం కలిగించిన సర్పంచ్ దంపతులకు ఆ భగవంతుని ఆశీస్సులు ఎల్ల వేళలా ఉండాలని కోరుకున్నామని, వారు కూడా మాతో పాటే ఈ యాత్రలో పాల్గొనడం సంతోషంగా ఉందని పత్రికా ప్రకటనలో తెలిపారు.



## ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేసుకున్న వైఎస్సార్

**– కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్**

**గోదావరిఖని, ప్రభాతవార్త.**
సంక్షేమ పథకాలతో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వైఎస్.రాజశేఖర్ రెడ్డి పేద ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేసుకున్నారని కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ అన్నారు. యువజన కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ నజీం, రామగుండం కార్పొరేషన్ అధ్యక్షులు కౌటం సతీష్ ఆధ్వర్యంలో స్థానిక ప్రధాన చౌరస్తా వద్ద వైఎస్సార్ 74వ జయంతి వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ హాజరై వైఎస్సార్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించి, అనంతరం కేక్ కట్ చేసి పంచారు. పేద ప్రజల కోసం అనేక సంక్షేమ పథకాలను, ఎంతో మంది విద్యార్థుల భవిష్యత్‌కు బాటలు వేసిన మహానీయుడు వైఎస్సార్ అని అన్నారు. పేద, బడుగు, బలహీన వర్గాలకు వెన్నంటే ఉండేది కాంగ్రెస్ పార్టీ అని అన్నారు. రానున్న రోజుల్లో కాంగ్రెస్ పార్టీని దేశంలో, రాష్ట్రంలో అధికారంలోకి తీసుకు వచ్చేలా కార్యకర్తలు సైనికుల్లా పని చేయాలని అన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్పొరేటర్లు, మహిళా కాంగ్రెస్ నాయకులు, యువజన కాంగ్రెస్ నాయకులు, ఎన్ఎస్‌యుఐ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



వేములవాడ వార్త

# రామగుండం ప్రజలను మోసం చేస్తున్న ఎమ్మెల్యే చందర్

**- ఇప్పటి వరకు ఎన్ని నిధులు వెచ్చించి ఎంత అభివృద్ధి చేశారో చెప్పాలి - ఇండస్ట్రియల్, ఐటి పార్కులు ఎక్కడ పెట్టారో చూపించండి - కార్మికుల శ్రమతో వచ్చిన మెడికల్ కాలేజీలో 25శాతం సీట్లు ఇవ్వాలి - గోదావరిఖనిలో వెయ్యి పడకల అధునాతన ఆసుపత్రిని నిర్మించాలి - మున్సిపాలిటీకి ప్రత్యేక నిధులు పైసా కూడా ఎమ్మెల్యే చందర్ తీసుకు రాలేదు - డిఎంఎఫ్టి నిధులు సిద్ధిపేట, సిరిసిల్లా, గజ్వేల్‌లలో ఖర్చు చేస్తున్నారు - కార్మికులకు కనీసం మిషన్ భగీరథ నీరు అందించాలని డిమాండ్ - ఎమ్మెల్యే చందర్‌పై నిప్పుచిమ్మిన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు రాజ్‌ఠాకూర్ - నాలుగునర్న ఏళ్లలో అభివృద్ధి శూన్యం... ఏదైనా చూపిస్తే రాజీనామా చేస్తా - మున్సిపల్ ఫ్లోర్ లీడర్ మహంకాళి స్వామి**

**గోదావరిఖని, ప్రభాతవార్త.**

రామగుండం నియోజక వర్గంలో గడిచిన నాలుగున్నర సంవత్సరాల కాలంగా ఎలాంటి అభివృద్ధి పనులు చేపట్టకుండా ప్రజలను రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ మోసం చేస్తున్నాడని కాంగ్రెస్ పార్టీ నాయకులు తీవ్ర అభియోగం చేశారు. ఈ మేరకు శనివారం నాడు గోదావరిఖని ప్రెస్‌క్లబ్‌లో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. నాలుగున్నర సంవత్సరాల కాలంలో మొదటి నుంచి ఇండస్ట్రియల్ పార్కు, ఐటిపార్కులు అని చెప్పుతూ ప్రజలను మోసం చేస్తున్న ఎమ్మెల్యే కోరుకంటి చందర్ ఎక్కడ ఏ పరిశ్రమ పెట్టాడో, ఏ కంపెనీకి చెందిన ఐటి పార్కు నెలకొల్పాడో చూపించాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు రాజ్‌ఠాకూర్ మక్కాన్‌సింగ్ డిమాండ్ చేశారు. ఎమ్మెల్యే పదవీ కాలమంతా అబద్ధాలతో... మాయ మాటలు చెప్పి కాలయాపన చేశారని ఆయన అన్నారు. కార్మికులు రక్తాన్ని చెమటగా మార్చి ఉత్పత్తి సాధిస్తే వచ్చిన లాభంతో రామగుండంలో మెడికల్ కాలేజీ నిర్మిస్తే ఆ మెడికల్ కళాశాలలో నూటికి 5శాతం సీట్లు ఇవ్వడం సిగ్గు చేటని, వెంటనే 25శాతం సీట్లు కేటాయించాలని డిమాండ్ చేస్తున్నట్లు మక్కాన్‌సింగ్ తెలిపారు. కార్మికుల శ్రమతో వచ్చిన కాలేజీని చందర్ తాను కాలేజీ తెచ్చానని చెప్పుకోవడంలో అర్థం లేదని అన్నారు. సింగరేణి సంస్థకు చెందిన సింగరేణి భూములలో ఆసుపత్రి నిర్మించడానికి 500 కోట్ల రూపాయలు కేటాయించి వీటితోపాటు సింగరేణి



ఆసుపత్రిని అనుసంధానం చేయగా, కార్మికుల శ్రమతో వచ్చిన ఈ కళాశాలకు కేటాయించిన కేవలం 5శాతం సీట్ల కోసం ముఖ్యమంత్రి చిత్ర పటానికి పాలాభిషేకం చేయడం సిగ్గుమాలిన చర్యని అన్నారు. కార్మికుల శ్రమ మీద వచ్చిన కళాశాల కోసం కార్మికులకు పాదాభివందనం చేసి, కార్మికులకు ధన్యవాదాలు చెప్పిందని మక్కాన్‌సింగ్ తెలిపారు. గోదావరిఖని పట్టణంలో కార్మికుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని వెయ్యి పడకల సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిని నిర్మించాలని ఆయన డిమాండ్ చేశారు. డిస్ట్రిక్ట్ మినరల్ ఫండ్స్ డిఎంఎఫ్టి నిధులు జిల్లాకు రావాల్సినవి ఎమ్మెల్యే అసమర్థత వలన ఒక్క పైసా రావడం లేదని, డిఎంఎఫ్టి నిధులు సిరిసిల్లా, సిద్ధిపేట, గజ్వేల్ ప్రాంతాలలో వందల కోట్ల రూపాయలు ఖర్చు చేసి అక్కడ అభివృద్ధి చేస్తున్నారని, ఇక్కడి నిధులను అక్కడికి తరలిస్తున్నారని ఆయన తెలిపారు. మిషన్ భగీరథకు కార్యక్రమం రాష్ట్ర వ్యాప్తంగా వేల కోట్ల రూపాయలు కేటాయించి మారుమూల గ్రామాలకు నీటి సరఫరా చేస్తూ గోదావరిఖని కార్మిక వర్గానికి మాత్రం ఈ పథకాన్ని అమలు పరచకపోవడం దురదృష్టకరమని వారు పేర్కొన్నారు. సింగరేణి కార్మికులకు వెంటనే స్వచ్ఛమైన నీటిని మిషన్ భగీరథ పథకం ద్వారా అందించాలని ఆయన డిమాండ్ చేశారు. రామగుండం మున్సిపల్ కార్పొరేషన్‌కు ఎమ్మెల్యే కోరుకంటి చందర్ ఎన్నిక అయ్యాక 2019 జనవరి నుంచి స్పెషల్ డెవలప్‌మెంట్ కింద ఒక్క పైసా తీసుకు రాలేదని మున్సిపల్ కాంగ్రెస్ ఫ్లోర్ లీడర్ మహంకాళి స్వామి ఆరోపించారు. ఎమ్మెల్యే తన హయాంలో ప్రత్యేక నిధుల కింద మున్సిపాలిటీకి ఒక్క పైసా తీసుకు వచ్చినట్లు నిరూపించిన తన కార్పొరేటర్ పదవీకి రాజీనామా చేస్తానని ఆయన ఛాలెంజ్ చేశారు. లేకపోతే ఎమ్మెల్యే వెంటనే రాజీనామా చేయాలని మహంకాళి స్వామి డిమాండ్ చేశారు. నాలుగున్నర సంవత్సరాల్లో అదిగో... ఇదిగో అని కాలయాపన చేసిన ఎమ్మెల్యేకు తగిన గుణపాఠం చెప్పేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని ఆయన అన్నారు. రోడ్లన్ని జలమయం అవుతున్నాయని, ఒక్క రోడ్డు సక్రమంగా వేయడం లేదని, కోట్లాది రూపాయల నిధులను కమీషన్‌లకు ఆశ పడి కాంట్రాక్టర్లకు బిల్లులు కేటాయిస్తున్నారని మహంకాళి స్వామి ఆరోపించారు. ప్రజలను మోసం చేస్తున్న ఎమ్మెల్యే అభివృద్ధి విషయంలో ఎప్పుడైనా బహిరంగ చర్చకు సిద్ధంగా ఉన్నామని, దమ్ముంటే ఎమ్మెల్యే వచ్చి అభివృద్ధి చూపించాలని, ఐటి పార్కులను ఎక్కడ పెట్టారోచూపించాలని డిమాండ్ చేశారు. ఈ విలేకరుల సమావేశంలో మున్సిపల్ కార్పొరేటర్లు, నాయకులు ఎండి.ముస్తాఫా, గాదం నందు, పెద్దెల్లి ప్రకాష్, యుగేంధర్, గట్ల రమేష్ తదితరులున్నారు.

## 108 కలశాలతో అయ్యప్పస్వామికి అభిషేకం

**యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.**

యైటింక్లయిన్‌కాలనీలోని అయ్యప్ప స్వామి ఆలయంలో స్వామివారికి 108 కలశాలతో శనివారం అభిషేకాలు నిర్వహించారు. ఆలయంలో పంచ లోహ విగ్రహ ప్రతిష్టాపన జరిగి 41వ రోజు పూర్తయిన సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలు, హోమాలను కేరళకు చెందిన నంబూద్రి గురుస్వామి ఆధ్వర్యంలో నిర్వహించి, అభిషేకం చేశారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ కల్వ చంద్రశేఖర్ రెడ్డి, ఆలయ ప్రధాన గురుస్వామి, కమిటీ సభ్యులు, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయండి

**- తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర అధ్యక్షులు చీమ శ్రీనివాస్**

**పెద్దపల్లి, ప్రభాతవార్త.**



తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర అధ్యక్షులు చీమ శ్రీనివాస్, ఉత్తర తెలంగాణ కన్వీనర్, జిల్లా అధ్యక్షులు గుండేటి ఐలయ్య యాదవ్ డిమాండ్ చేశారు. ఆగస్టు 20న హైదరాబాద్ ఇందిరా పార్క్ వద్ద జరిగే తెలంగాణ ఉద్యమకారుల ఆత్మగౌరవ సదస్సుకు సంబంధించిన పోస్టర్లను పెద్దపల్లి జిల్లా కేంద్రంలోశనివారం ఆవిష్కరించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం కోసం ఎనో్న త్యాగాలు చేశామని, ఆగస్టు 20న జరిగే తెలంగాణ ఉద్యమకారుల సదసస్సుకు రాష్ట్ర నలుమూలల నుంచి ప్రతీ ఉద్యమకారుడు హాజరు కావాలని కోరారు. ఆనాడు పెద్దపల్లి గడ్డ మీద ఎనో్న ఉద్యమాలు చేశామని, తెలంగాణ ఉద్యమానికి ఊపిరిగా నిలిచామని, నేడు రాష్ట్రం కోసం కష్టపడ్డ ఉద్యమకారుల కోసం సంక్షమ్త్ర బోర్డు ఏర్పాటు కోసం మరో ఉద్యమానికి నాంది పలుకుతునాంన్నమని తెలిపారు. తెలంగాణ రాష్ట్రం కోసం కష్టపడ్డ ప్రతీ ఉద్యమకారుడు ఏ పార్టీలో ఉన్న తగిన ప్రాధాన్యత, గుర్తింపు ఇవ్వాలని కోరారు. రానున్న రోపజుల్లో ఉద్యమకారుల సంక్షేమ బోర్డు ఏర్పాటు కాకపోతే వచ్చే ఎన్నికల్లో ఉద్యమకారుల సత్తా ఏంటో ప్రభుత్వానికి చూపిస్తామని అన్నారు. కార్యక్రమంలో మహిళా రాష్ట్ర అధ్యక్షురాలు జ్యోతి రెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పటోళ్ల సురేందర్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి వేల్పుల గట్టయ్య, నూనె రాజేష్, రాష్ట్ర కార్యదర్శి గుడిసె గట్టయ్య యాదవ్, చంద్రకళ, ముస్కె ఈశ్వరమ్మ, దేవేందర్, సుధాకర్, నారాయణ రెడ్డి, మంతని సంపత్, వివిధ మండలాల అధ్యక్షులున్నారు.

## రోడ్డుపై చెత్త వేసే జరిమానాలు తప్పవు

**- మున్సిపల్ కమీషనర్ రాజశేఖర్**

**సుల్తానాబాద్, ప్రభాతవార్త.**



మున్సిపల్ పరిధిలోని ప్రజలు ఎవరైనా రోడ్లపై, మురుగు కాలువలలో చెత్తను వేస్తే జరిమానాలు విధిస్తామని మున్సిపల్ కమీషనర్ ఎంఆర్.రాజశేఖర్ అన్నారు. శనివారం కమీషనర్ మాట్లాడుతూ నూతనంగా ఏర్పడిన సుల్తానాబాద్ మున్సిపల్‌ను స్వచ్ఛ మున్సిపల్‌గా తీర్చిదిద్దేందుకు చైర్ పర్సన్ ముత్యం సునీత కౌన్సెలర్లు అందరితో కలిసి సమష్టి కృషి చేస్తున్నామని, మున్సిపల్ పరిధిలో అన్ని వార్డులలో పరిశుభ్రంగా ఉండేలా ప్రజలందరూకృషి చేయాలని, వర్షాకాలంలో సీజనల్ వ్యాధుల ప్రబలుతాయని, ప్రతీ ఒక్క గృహదారులు తమ చుట్టూ పక్కల పరిశుభ్రంగా ఉంచుకోవాలని, రోడ్లపై, మురుగు కాలువలలో చెత్తను వేయవద్దని, విధిగా తమ గృహాలలో వ్యర్థ పదార్థాలను నిలువ చేసి కాలనీలకు వచ్చే చెత్త బండ్లకు అందించాలని అన్నారు. తడి, పొడి చెత్తలను వేరు చేయాలని, ఏ ఒక్కరూ నిర్లక్ష్యంగా వ్యవహరించినా వెయ్యి రూపాయలు జరిమానా విధిస్తామని తెలిపారు. నిత్యం ఆర్‌పిలు పర్యవేక్షిస్తారని, చెత్త వేసిన వారి ఫోటోలను బంధించి, వారి గృహాలకు మున్సిపల్ సిబ్బంది చేరుకొని జరిమానాలు విధిస్తారని, జరిమానాలను అధిక్రమిస్తే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు. ప్రజలందరూ చెత్త రహిత మున్సిపాలిటీగా తీర్చిదిద్దేందుకు సహకారం అందించాలని కోరారు.

## ఘనంగా వైఎస్సార్ జయంతి వేడుకలు



**సుల్తానాబాద్, ప్రభాతవార్త.**

దివంగత ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ వైఎస్.రాజశేఖర్ రెడ్డి జయంతిని పురస్కరించుకని పట్టణంలోని స్థానిక చౌరస్తా వద్ద బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ధన్నాయక్ దామోదర్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ వైఎస్.రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు బడుగు, బలహీన వర్గాల కోసం అనేక సంక్షేమ కార్యక్రమాలను చేపట్టి ప్రజలు ఆర్థికంగా ఎదిగేందుకు తోడ్పడ్డారని కొనియాడారు. ఈ కార్యక్రమంలోజడ్పిటిసి స్వరూప ప్రకాష్ రావు, ఉమ్మడి కరీంనగర్ జిల్లా మాజీ సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు అన్నయ్య గౌడ్, ఊట్ల వరప్రసాద్, అబ్బయ్య గౌడ్, పన్నాల రాములు, చిలుక సతీష్, అబ్దుల్ మతిన్, అనిల్, గాదాసు రవి తదితరులున్నారు.

## గ్రామ పంచాయతీ కార్మికులను పర్మినెంట్ చేయాలి

**పెద్దపల్లి, ప్రభాతవార్త.**

పెద్దపల్లి మండల కేంద్రంలో ఎంపిడిఓ ఆఫీస్ ముందు గ్రామ పంచాయతీ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో 3 రోజుల ననుంచి గ్రామ పంచాయతీ సిబ్బంది చేస్తున్న నిరవధిక సమ్మెలో రాష్ట్ర వ్యాప్తంగా సమ్మెలో ఐఎఫ్టియు భాగస్వామిగా ఉందని, సమ్మెలో పాలొ్గంటుందని ఐఎఫ్టియు రాష్ట్ర సహాయ కార్యదర్శి లింగయ్య తెలిపారు. ఈ సందర్భంగా సమ్మె శిబిరాన్ని సందర్శించిన తెలంగాణ ప్రగతి శీలట గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ ఐఎఫ్టియు రాష్ట్ర సహాయ కార్యదర్శి కాదాశి లింగమూర్తి మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న గ్రామ పంచాయతీ కార్మికుల సమ్మె న్యాయమైందని, తమ హక్కులను నెరవేర్చాలని, జీవో నెంబర్ 51ని సవరించాలని, మల్టీ పర్పస్ విధానాన్ని రద్దు చేయాలని, కనీస వేతనం 25 వేలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బాలసాని పరుశరాం, మహ్మద్ ఖాజా, సోగాల శేఖరయ్య, మామిడిపల్లి తిరుపతి, శారద, గుండేటి ప్రభాకర్, సత్యనారాయణ, మార్త అనిల్ తదితరులున్నారు.

ధర్మపురి వార్త

# ఘనంగా మాజీ ముఖ్యమంత్రి వైయస్ జయంతి వేడుకలు

**చందుర్తి, ప్రభాతవార్త :**

ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్‌రెడ్డి జయంతి వేడుకలను చందుర్తి మండల కేంద్రంలో చందుర్తి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు చింతపంటి రామస్వామి ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వైయస్ రాజశేఖర్‌రెడ్డి 74వ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పార్టీ మండల అధ్యక్షులు రామస్వామి, జడ్పీటిసి నాగం కుమార్‌లు మాట్లాడుతూ వైయస్సార్ ముఖ్యమంత్రిగా ప్రజలకు చేసిన సేవలు మరువలేనివన్నారు. వైయస్ ముఖ్యమంత్రిగా ఉన్నపుడు విద్య, వైద్యం, నీటిపారుదల రంగంలో విశేష సేవలు అందించారన్నారు. పాదయాత్ర చేసి కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తెచ్చిన ఘనత ఆయనదేనన్నారు. రాష్ట్ర ప్రజల కోసం ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేశారని గుర్తు చేశారు. వైయస్ఆర్ చేసిన సేవలను ప్రజలు గుర్తుపెట్టుకొని రాబోవు రోజుల్లో కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తేవాలన్నారు. ఈ కార్యక్రమంలో జోగాపూర్ ఎంపిటిసి మ్యాకల గణేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు గొట్టె ప్రభాకర్, పులి సత్యం, బొజ్జ మల్లేశం, మధు, దారం చంద్రం, శ్రీనివాస్, వెంకటేశం, దూది శ్రీను, పులిసె అంజి తదితరులు పాల్గొన్నారు.



# గ్రామపంచాయతీ కార్మికుల దీక్షకు కాంగ్రెస్ మద్దతు

**చందుర్తి, ప్రభాతవార్త :**

తమ డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ చందుర్తి మండల కేంద్రంలో చందుర్తి, రుద్రంగి మండలాల గ్రామపంచాయతీ కార్మికులు గురువారం నుండి నిరాహార దీక్ష చేపట్టగా ఈ దీక్షలు శనివారంతో మూడవ రోజుకు చేరాయి. వీరికి జడ్పీటిసి నాగం కుమార్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు చింతపంటి రామస్వామి పార్టీన ఆయకులు సంఘీభావం ప్రకటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో కార్మికులకు ఇచ్చిన హామీలను ప్రభుత్వం నెరవేర్చాలన్నారు. గ్రామపంచాయతీ పరిశుధ్య కార్మికులకు నెలకు 19 వేలు వేతనం ఇవ్వాలని, మృతిచెందిన కార్మికులకు పది లక్షల ప్రమాద భీమా ఇవ్వాలని, అర్హత కలిగిన కారోబార్లను జూనియర్ పంచాయతీ కార్యదర్శులుగా నియమించాలన్నారు. లేనిచో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆందోళనను కొనసాగిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జోగాపూర్ ఎంపిటిసి మ్యాకల గణేష్ నాయకులు పులి సత్యంగౌడ్, దారం చంద్రం, గొట్టె ప్రభాకర్, బొజ్జ మల్లేశం, దూది శ్రీనివాస్, పంచాయతీ కార్మికులు పాల్గొన్నారు.



# పేదల గుండె చప్పుడు వైయస్ఆర్

**- జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు ఆది శ్రీనివాస్**

**వేములవాడటౌన్, ప్రభాతవార్త :**



పేదల గుండె చప్పుడు వైయస్సార్ అని రాజన్న సిరిసిల్ల జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు. వేములవాడ పట్టణంలో దివంగత నేత వైయస్ రాజశేఖర్‌రెడ్డి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉమ్మడి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు రాష్ట్రానికి వైయస్ఆర్ చేసిన సేవలు ఎనలేనివని గుర్తు చేశారు. రైతును రాజు చేయాలనే సంకల్పంతో తొలి సంతకం ఉచిత కరెంటుపైన చేశారని, జలయజ్ఞం ద్వారా అనేక ప్రాజెక్టులు కట్టిన ఘనత డాక్టర్ వైయస్ఆర్‌దేనని గుర్తు చేశారు. పేద ప్రజలకు ఆరోగ్యశ్రీ ద్వారా ఉచితంగా వైద్యాన్ని అందించిన గొప్ప మహానేత వైయస్ఆర్ అని కొనియాడారు. ఫీజు రీఎంబర్స్‌మెంట్ ద్వారా ఉచితంగా విద్యనందించి ఎంతోమంది విద్యార్థులను డాక్టర్లను ఇంజనీర్లను చేసిన ఘనత డాక్టర్ వైయస్ఆర్‌దే అన్నారు. ఏదైనా ప్రమాదం జరిగితే వెంటనే 108 అంబులెన్స్ వచ్చి ప్రమాదం జరిగిన వ్యక్తిని హాస్పిటల్‌కు ఉచితంగా చేర్చి ప్రాణాలు కాపాడిన వ్యక్తి వైయస్ రాజశేఖర్‌రెడ్డి అన్నారు. రాజన్న ఆలయానికి వచ్చే భక్తులకు, ప్రజలకు నీటి సౌకర్యం ఉండాలని ఎల్ఎండి నుంచి పైప్‌లైన్ ద్వారా వేములవాడకు 9 కోట్లు మంజూరు చేశారని గుర్తు చేశారు. అనేక సంక్షేమ పథకాలు రూపకల్పన చేసి ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేసుకున్న గొప్ప మహానేత డాక్టర్ వైయస్ రాజశేఖర్‌రెడ్డి అని కొనియాడారు.

# ఘనంగా వైయస్సార్ జయంతి వేడుకలు

**తంగళపల్లి, ప్రభాతవార్త :**

తంగళపల్లి మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జలగం ప్రవీణ్ ఆధ్వర్యంలో దివంగత నేత, ఆరోగ్యశ్రీ ప్రదాత, అపర భగీరథుడు, మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్‌రెడ్డి జయంతి వేడుకలను పార్టీ కార్యాలయంలో కేక్ కట్ చేసి ఘనంగా సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా జలగం ప్రవీణ్ మాట్లాడుతూ ముఖ్యమం త్రి వైయస్సార్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు చిరస్థాయిలో నిలిచిపోతాయన్నారు. ప్రతిఒక్కరూ వైయస్ఆర్ ఆశయ సాధనకు ప్రతిఒక్క కాంగ్రెస్ ఫార్టీ కార్యకర్త కృషిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యేను కలిసిన రెడ్డి సంఘం సభ్యులు

**వేములవాడ, ప్రభాతవార్త :**



వేములవాడ ఎమ్మెల్యే చెన్నమనేని రమేష్‌బాబును వేములవాడ డివిజన్ రెడ్డి సంక్షేమ సంఘం మండల, గ్రామ అధ్యక్షులు, సభ్యులు శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు. దక్షిణ కాశీగా ప్రసిద్ధిగాంచిన వేములవాడలో రెడ్డి సంఘం భవన నిర్మాణానికి అనుకూలమైన స్థలాన్ని కేటాయించాలని ఎమ్మెల్యేను కోరారు. దీనికి ఎమ్మెల్యే స్పందిస్తూ సంఘం అభివృద్ధికి తప్పక కృషిచేస్తానన్నారు. భవన నిర్మాణానికి అనుకూలమైన స్థల కేటాయింపుకు సంపూర్ణంగా సహకరిస్తామని సభ్యులకు తెలిపారు. అనంతరం వారు ఎమ్మెల్యేను శాలువాతో సన్మానించారు.

# వరంగల్ ప్రధాని సభకు తరలిన బిజేపి శ్రేణులు..

**తిమ్మాపూర్, ప్రభాత వార్త:**



వరంగల్ జిల్లాలో రైల్వే వేగన్ ఫ్యాక్టరీ శంకస్థాపనకు వస్తున్న భారత ప్రధాని నరేంద్ర మోడీ కార్యక్రమం సందర్భంగా బారతీయ జనతాపార్టీ తెలంగాణ శాఖ ఆద్వర్యంలో కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి సారద్యంలో ఏర్పాటు చేసిన బహిరంగ సభ నిమిత్తం కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం నుండి శనివారం కార్యకర్తలు తరలివెళ్లారు. మండలంలోని కొత్తపల్లి నుండి సమారు 50 వాహానాల్లో 200 మంది పైగా బహిరంగ సభకు వెళ్లినట్లు తిమ్మాపూర్ మండల బిజెపి అద్యక్షులు సుగుర్తి జగదీశ్వరాచారి పేర్కోన్నారు. ఈ సందర్బంగా జెండాను ఊపి ర్యాలీని ప్రారంబించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఈసీ మెంబర్ మావురపు సంపత్, గూట్ల శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి కిన్నెర అనిల్, బిజేవైయం అద్యక్షులు గడ్డం అరుణ్, కంది రాజేందర్ రెడ్డి, వెలుగు మధుకర్ , రాజు, కుమార్, తాళ్ళపల్లి రాజు, కిసాన్ మోర్చ జిల్లా ఉపాద్యక్షులు బోనాల మోహన్, బండి స్వామీ, దుర్షెట్టి రమేష్, మాడిశెట్టి సత్యనారాయణ రమేష్, శ్రీనివాస్ తదతరులు పాల్గోన్నారు.

# జడ్పీటీసీ నిధులతో యాదవ సంఘానికి బోరు

**- జడ్పీటిసికి కృతజ్ఞతలు తెలిపిన యాదవ సంఘం నేతలు**

**తంగళపల్లి, ప్రభాతవార్త :**



తంగళపల్లి మండలంలోని గోపాల్‌రావుపల్లె గ్రామంలో యాదవ సంఘానికి జడ్పీటిసి బోరు మంజూరు చేసి బోరు వేసే కార్యక్రమానికి జడ్పీటిసి భర్త, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు పూర్మాని రామలింగారెడ్డి భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులు, యాదవ సంఘం నేతలు బోరును మంజూరు చేసిన జడ్పీటీసీకి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా యాదవ సంఘం అధ్యక్షుడు మిరాల భాస్కర్ యాదవ్, సర్పంచ్ కూతూరి పద్మ, ఎంపిటిసి దుర్గా ప్రసాద్, యాదవ సంఘం జిల్లా నాయకులు గొట్ల ఐలయ్య యాదవ్, యాదవ సంఘం నేతలు తదితరులు పాల్గొన్నారు.

# గ్రీన్‌ఫీల్డు హైవేలో నష్టపోతున్న రైతులకు ఎకరానికి రూ. 25లక్షలు పరిహారం చెల్లించాలి

## - ప్రధానమంత్రికి, కేంద్రమంత్రికి లేఖ రాసిన శ్రీదర్‌బాబు

మంథని - ప్రభాతవార్త

గ్రీన్‌ఫీల్డు నేషనల్ హైవే నిర్మాణంలో పెద్దపల్లి జిల్లా మంథని డివిజన్‌లోని పలు గ్రామాల్లోని రైతుల వ్యవసాయ భూములు కోల్పోతున్న నేపథ్యంలో వారికి కేంద్ర ప్రభుత్వం మార్కెట్ రేటుతో పరిహారాన్ని చెల్ ్లంచేవిధంగా చర్యలు తీసుకోవాలని ఏఐసిసి కార్యదర్శి మంథని ఎమ్మెలే ్య శ్రీధర్‌బాబు డిమాండ్ చేశారు. ఈమేరకు ఆయన శనివారం ప్రధానమంత్రి మోదీ, కేంద్ర రోడ్డు రవాణా శాఖ మంత్రి నితిన్‌గడ్కారి,, ముఖ్యమంత్రి కెసిఆర్‌కు మేయిల్‌ద్వార లేఖను పంపించారు. మంచిర్యాల నుండి వరంగల్ వరకు నిర్మించ తలపెట్టిన గ్రీన్‌ఫీల్డు నేషనల్ హైవే కోసం చేస్తున్న భూసేకరణలో మంథని డివిజన్‌లోని నాగారం, పందులపల్లి, కన్నాల,నగరంపల్లి, పుట్టపాక, రామయ్యపల్లి, రాజాపూర్,ఆదివారంపేట, బేగంపేట, నవాబ్‌పేట, మచ్చుపేట, లక్కారం, కాజిపల్లి, సర్వారం, ముత్తారం, అడవిశ్రీరాంపూర్, ఓడేడ్ గ్రామాల నుండి నేషనల్ హైవే నిర్మాణ పనులు జరుగనున్న నేపథ్యంలో భూసేకరణ జరుగుతుందన్నారు. దీనిలో వ్యవసాయ భూములు కోల్పోతున్న రైతులకు ఎకరానికి రూ. 25లక్షలు అదేవిధంగా బోరుబావులకు రూ.10లక్షలు, పైపులైన్లకు రూ.4లక్షలు పరిహారంగా చెల్లించాలని ఆయన కోరారు. భూములు కోల్పోతున్న వారందదరు కూడ రెండుపంటలు పండించుకునే నాణ్యమైన సారవంతమైన భూమి అని ఆయన అన్నారు. కేవలం ఈ వ్యవసాయి ూభూమిపైననే వారి జీవనోపాధి జరుగుతుందని అలాంటిది వారి భూములు కోల్పోవటంతో వారు రోడ్డున పడే పరిస్థితి ఏర్పడిందన్నారు. భూములు కోల్పోతున ్న రైతులకు సరైన విధంగా నష్టపరిహారం చెల్లిస్తూ వారికి ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చూపెట్టాలన్నారు. రైతుకు మార్కెట్ ధరతో పరిహారం చెల్లించాలని లేని పక్షంలో అదే ధరతో కూడిన భూమిని మరోచోట కొనివ్వాలని ఆయన కోరారు. హైవే నిర్మాణంలో భూములు కోల్పోతున్న రైతుల భూసమస్యలు పెండింగ్‌లో ఉన్నాయని ప్రోహిబిటెడ్ కింద అన్ని భూ సమస్యలు పరిష్కరించాలని ఆయన కోరారు. మంచిర్యాల నుండి వరంగల్ వరకు నిర్మిస్తున్న గ్రీన్‌ఫీల్డు హైవే నిర్మాణంలో భూములు కోలొ ్పతున్న రైతుల అభ్యర్థనను కేంద్ర ప్రభుత్వం పరిశీలనలోకి తీసుకోవాలని ఆయన కోరారు.



# వైఎస్ రాజశేఖర్‌రెడ్డి సేవలు తెలుగు ప్రజలు మరిచిపోలేరు

## - మంథనిలో ఘనంగా జయంతి వేడుకలు

మంథని - ప్రభాతవార్త

మాజీ ముఖ్యమంత్రి దివంగత వైఎస్ రాజశేఖర్‌రెడ్డి చేసిన సేవలను తెలుగు రాష్ట్రాల ప్రజలు ఏనాటికి మరిచి పోలేరని మంథని కాంగ్రెస్ నాయకులు పేర్కొన్నారు. శనివారం మాజీ ముఖ్యమంత్రి డాక్టర వైఎస్ రాజశేఖర్‌రెడ్డి జయంతి సందర్భంగా ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు ఆదేశాల మేరకు మంథని పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వైఎస్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు ఆరిప ంచారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2004-09లో కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకవచ్చిన ఏకైక నాయకుడు వైఎస్ రాజశేఖర్‌రెడ్డి అని వారు అన్నారు. రైతులకు ఉచిత విద్యుత్,, రుణమాఫీ, పంటలకు మద్దతు ధరతో పాటు ప్రతి గ్రామంలో ఇందిరమ్మఇండ్లు, ఇచ్ ్చన ఘనత వైఎస్ఆర్ ది అన్నారు. విద్యార్థులకు ఫీజు రియంబర్స్‌మెంటు సౌకర్యం కల్పించి ఉన్నత విద్యకు కృషిచేశాడన్నారు. ఆరోగ్య శ్రీ ద్వార పేదవారికి వైద్యసేవలు అదించాడని 108,104 లాంటి అంబులెను ్స సౌకరా ్యలు కల్పించాడన్నారు. రాజశేఖర్‌రెడ్డి ఆశయ సాదన కోసం అందరు కృషిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కిసాన్‌సెల్ జిల్లా చైర్మన్ ముస్కుల సురేందర్‌రెడ్డి, టిపిసిసి ఎన్నికల కమిటీ సభ్యుడు శశిభూషణ్‌కాచే, సింగిల్‌విండో డైరక్టర్ రావికంటి సతీష్, నాయకులు ఎరుకల ప్రవీణ్, ఆజీంఖాన్, మంథని సత్యం, రవితేజగౌడ్, జంజర్ల శేఖర్, భండారి ప్రసాద్, బూడిద శంకర్, ఐలి ప్రసాద్, ఆర్ల నాగరాజు, రాంరాజశేఖర్, పార్వతి కిరణ్, పర్శవేన మోహన్, ఆరెల్లి కిరణ్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



# తెలంగాణలో వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వం..

## అర్హులైన అందరికి ఇండ్లు నిర్మిసాం.. జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కవ్వంపల్లి సత్యనారాయణ

తిమ్మాపూర్,ప్రభాత వార్త:

తెలంగాణలో వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమని, అర్హులైన ప్రతి ఒక్కరికి ఇండ్లు నిర్మిస్తామని ,మాజీ పార్లమెంట్ సభ్యులు పొన్నం ప్రభాకర్ ,కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు డా.కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు.మానకొండూర్ నియోజకవర్గం తిమ్మాపూర్ మండలం మహాత్మనగర్ గ్రామంలోని ఎస్సారెస్పీ స్దలంలో నివసిస్తున్న నిరపేదల ఇండ్లను కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ కమిటి అధ్యక్షులు డా.కవ్వంపల్లి సత్యనారాయణ,మాజీ పార్లమెంట్ సభ్యులు,పొన్నం ప్రభాకర్ గౌడ్,మండల అధ్యక్షులు మోరపల్లి రమణారెడ్డి నాయకులతో కలిసి నిరుపేదల ఇండ్లను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మట్లాడుతూ పూరి గుడిసెల్లో నివసిస్తున్న నిరుపేదలు స్దానిక ఎమ్మెల్యేకు,ప్లానింగ్ బోర్డు చైర్మన్‌కు వీరి బాధలు కనిబడటం లేదా అని ప్రశ్నించారు.ఎన్నికలప్పుడు డబుల్ బెడ్ రూం ఇండ్లు ఇస్తామని ఇచ్చిన వాగ్దానాలు ఎందుకు నెరవేర్చలేదో ప్రజలకు చెప్పాలని అర్హత ఉన్న,నిరుపేదలకు ఇండ్లు ఇవ్వకపోవడం చాలా బాధకరం అన్నారు.ఈ సమస్యను అధికారుల దృష్టికి తీసుకవెల్లి పరిష్కారానికి ప్రతి పక్షపార్టీగా మా వంతు కృషి చేస్తామని ఒక వేళ మీకు చేతకాకపోతే రానున్న ఎన్నికల్లో తెలంగాణలో వచ్చేది కాగ్రెస్ ప్రభుత్వమని ,మూడు నెలల్లో అర్హులైన ప్రతి ఒక్కరికి ఇండ్లు నిర్మించి ఇస్తామన్నారు. కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ గత 30 సంవత్సరాలుగా నివసిస్తున్న నిరుపేదలను ఇక్కడి నుండి ఖాళీ చేయాలని ఎస్సారెస్పిఅధికారులు ఇబ్బంది పెట్టడం సరైంది కాదన్నారు.గత పది యేళ్ళుగా అధికారంలో ఉన్న బీఆర్ఎస్ ప్రభుత్వం డబుల్ బెడ్ రూం ఇండ్లు ఇస్తామని చెప్పి ఇవ్వకుండా మోసం చేసిందని,తిమ్మాపూర్ గ్రామంలో నిర్మించిన ఇండ్లను అర్హులైన నిరుపేదలకు ఇవ్వకుండా కమీషన్లకు అమ్ముకున్నారని ఎద్దేవా చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే నిరుపేదలందరికి ఇండ్ల నిర్మిస్తామని భరోసా కల్పించారు.ఈ కార్యాక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మోరపల్లి రమణారెడ్డి,మాజీ సర్పంచ్ లక్ష్మారెడ్డి,ఎస్ ఎల్ గౌడ్,గూడ కమలాకర్,మాచర్ల అంజయ్యగౌడ్, మామిడి అనిల్ కుమార్ గూడ కనకయ్య, తదితరులు పాల్గొన్నారు.



# మంథని వార్త

## మృతుని కుటుంబాన్ని పరామార్శించిన యువజన కాంగ్రెస్ నాయకులు

మంథని రూరల్ - ప్రభాతవార్త



మంథని మండలంలోని బిట్టుపల్లి గ్రామంలో ఇటీవల మృతిచెందిన తెలుసురి ఓదెలు కుటుంబాన్ని ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు ఆదేశాల మేరకు యువజన కాంగ్రెస్‌నాయకులు శనివారం పరామార్శించారు. ఈ సందర్భంగా వారు మృతుని కుటుంబసభ్యులకు 50కిలోల బియ్యం అందించారు. కాం గ్రెస్ కుటుంబ సభ్యులను కాంగ్రెస్ పార్టీ అన్నివిదాలుగా ఆదుకుంటుందని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ నాయకులు ఎరుకల ప్రవీణ్, పెంటరి రాజు, పోగుల మహేందర్, దొరగోర్ల శ్రీనివాస్, ఎరుకల రమేశ్‌బాబు, గగువ్వల రాజమల్లు, వేల్పుల శ్రీనివాస్, చెరుకుతోట భరత్, నరేశ్, సదయ్య, పున్నం సదానందం, రాజ్‌కుమార్, ఆరెల్లి కిరణ్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## క్రాంతిని సన్మానించిన మాజీ ఎమ్మెల్యే రాంరెడ్డి

మంథని రూరల్ - ప్రభాతవార్త



మత్స్యపారిశ్రామిక సంఘం జిల్లా డైరక్టర్‌గా ఏకగ్రీవంగా ఎన్నికైన బోయినిపేటకు చెందిన పోతరవేన క్రాంతికుమార్‌ను శనివారం బిజెపి సీనియర్ నాయకుడు మాజీ ఎమ్మెల్యే రాంరెడ్ ్డ ఆయన కార్యాలయంలో సన్మానించారు. భవిష్యతు ్తలో మరిన్ని ఉన్నత పదవులు అందుకోవాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అద్యక్షుడు వీరబోయిన రాజేందర్, పట్టణ అద్యక్షుడు బూడిద తిరుపతి, ఉపాధ్యక్షుడు రేపాక శంకర్, బూడిద రాజు, దాసరి శ్రవణ్, బుర్ర రాజూగౌడ్, రావుల చంద్రయ్య, రాజు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ బిసి సెల్ అధ్యక్షులుగా బొంగని రాజు..

తిమ్మాపూర్,ప్రభాత వార్త:

తిమ్మాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ బిసి సెల్ అధ్యక్షులుగా మండలంలోని రేణికుంట గ్రామానికి చెందిన బొంగని రాజును నియమించినట్లు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మోరపల్లి రమణారెడ్డి తెలిపారు.బొంగని రాజుకు నియామక పత్రాన్ని జిల్లా అధ్యక్షులు,మానకొండూర్ నియోజకవర్గ ఇన్ చార్జీ కవ్వంపల్లి సత్యనారాయణ అందజేశారు.ఈ సందర్భంగా రాజు మాట్లాడుతూ నాపై నమ్మకంతో ఈ పదవి కట్టబెట్టినందుకు రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం కృషి చేస్తానని నా నియామాకానికి సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు మోరపల్లి రమణారెడ్డి,బ్లాకు కాంగ్రెస్ అధ్యక్షులు ఎస్.ఎల్ గౌడ్,జిల్లా కార్యదర్శి మామిడి అనిల్‌కుమార్,కాంగ్రెస్ సీనీయర్ నాయకులు కేతిరెడ్డి ఎల్లారెడ్డి,గూడ కనకయ్య,గూడ కమలాకర్,మాచర్ల అంజయ్య గౌడ్,బోయిని దివాకర్,బాణాల కరుణాకర్ పాల్గోన్నారు.

# మంత్రి కొప్పుల సమక్షంలో పార్టీలోకి భారీ చేరికలు

- రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ఆకర్షితులై కాంగ్రెస్,బిజెపి నుండి 70 మంది చేరిక
- కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్

**గొల్లపల్లి,ప్రభాతవార్త :** జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలం గోవిందుపల్లి గ్రామం నుండి యంగ్ స్టార్స్ యూత్ అసోసియేషన్ యూత్ అధ్యక్షుడు కలమడుగు తిరుపతి ఆధ్వర్యంలో 50 మంది యూత్ సభ్యులు.బుగ్గారం మండల శెకల్ల గ్రామం నుండి కాంగ్రెస్,బిజెపి పార్టీల నుండి 20 మంది కార్యకర్తలు శనివారం కరీంనగర్ మంత్రి క్యాంపు కార్యాలయంలో సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ సమక్షంలో పార్టీలోకి చేరిన 70 మందిని పార్టీ కుండువా కప్పి ఆహ్వానించిన మంత్రి కొప్పుల ఈశ్వర్.ఈ సందర్భంగా మంత్రి కొప్పుల ఈశ్వర్ మాట్లాడుతూ రాష్ట్రంలో అమలవుతున్న అభివృద్ధి,సంక్షేమ పథకాలు,కార్యక్రమాలకు ఆకర్షితులై పార్టీలోకి చేరుతున్నారని,ప్రతిపక్షాలు తుడిచిపెట్టుకు పోతున్నాయని అన్నారు.ప్రజల ఆకాంక్ష మేరకు స్వరాష్ట్రాన్ని సాధించి పెట్టి అన్ని తెలంగాణను అన్ని రంగాలలో ప్రగతి పథాన నడిపిస్తున్న కెసిఆర్ మహోన్నత నాయకులు అని ఆయన కొనియాడారు.బిఆర్ఎస్ అంటే తిరుగులేని రాజకీయ శక్తి అని,కాంగ్రెస్ బిజెపిలు ప్రజల విశ్వాసాన్ని



పూర్తిగా కోల్పోయాయని, ముఖ్యమంత్రి కెసిఆర్ సుపరిపాలనకు అన్ని వర్గాల నుంచి సంపూర్ణ మద్దతు లభిస్తున్నదని వివరించారు.

# పల్లె దవాఖానాలు.. ప్రతి ఒక్కరికి వైద్య సేవలు

- 24 గంటలు వైద్య సదుపాయాలు - అందుబాటులో వైద్యులు, సిబ్బంది
- కార్పొరేట్ స్థాయి వైద్యంతో తొలగిన ఇబ్బందులు
- అన్ని రకాల వైద్య సదుపాయాలతో ప్రభుత్వ ఆస్పత్రులు
- నిరుపేదలకు ఆరోగ్యమే లక్ష్యంగా పనిచేస్తున్న ఎమ్మెల్యే

**కోనరావుపేట,ప్రభాతవార్త:** ప్రజారోగ్యం పై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించింది. నిరుపేదల గడగడపకు మెరుగైనా వైద్య సేవలందించేందుకు శ్రీకారం చుట్టింది. అందులో భాగంగానే పల్లె దవాఖానాల ఏర్పాటుకు ముందుకు రావడమే కాకుండా అచరణలో పెట్టింది. ప్రతి మండలంలో పల్లె దవాఖానాలను ఏర్పాటు చేసి, ప్రజలకు మరింతా అందుబాటులోకి వైద్య సేవలను తీసుకవచ్చింది. కార్పొరేట్ స్థాయిలో ప్రభుత్వ దవాఖానాల్లో వైద్య సేవలందించేందుకు సకల సౌకర్యాలు కల్పించింది. గతంలో మాదిరిగా కాకుండా 'నేను పోతా బిడ్డో..సర్కారు దవాఖానా'కు అని ప్రభుత్వ ఆస్పత్రులకు రోగులు పరుగులు పెడుతున్నారు. ఇప్పటికే కొందరు కార్పొరేట్ సంస్థలు పల్లెల్లో వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి, ఉచితంగా వైద్యంతో పాటు మందులు ఇస్తామని జోరుగా ప్రచారం చేసినప్పటికి, ప్రజలు నమ్మలేని పరిస్థితి నెలకొంది. కోనరావుపేట మండలం కేంద్రంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో 24 గంటలు మెరుగైనా వైద్య సేవలందించడంతో పాటు గర్భిణులకు పురుడు పోసేందుకు అన్ని సౌకర్యాలు అందుబాటులోకి తీసుకవచ్చారు. ఇటీవల వేములవాడ నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ చెన్నమనేని రమేష్ బాబు చేతుల మీదుగా కోనరావుపేటలో పల్లెదవాఖానాను సైతం ప్రారంభించారు. ఇప్పటికే కొలనూర్,ధర్మారం, నిజామాబాద్‌లలో పల్లెదవాఖానలకు పక్క భవానలు ఉండగా, మామిడిపల్లి, సుద్దాల,వట్టిమల్ల గ్రామాల్లో నిర్మాణాలు సాగుతున్నాయి. త్వరలో మండలంలో మరో రెండు పల్లె దవాఖానాలు మరిమడ్ల, బావుసాయిపేట గ్రామాల్లో ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపడమే కాకుండా ఆరోగ్య శాఖ మంత్రి హరీష్‌రావు దృష్టికి తీసుకవెళ్లగా సానుకులంగా స్పందించినట్లు తెలిసింది. ప్రతి పల్లె దవాఖాన పరిధిలో 5 వేల మందికి వైద్య సేవలందించే లక్ష్యంగా పని చేస్తున్నారు. ఈ విధంగా మారుమూల ప్రాంతాలకు సైతం మెరుగైనా వైద్య సేవలందించడమే లక్ష్యంగా ఎమ్మెల్యే రమేష్‌బాబు ప్రత్యేక దృష్టి సారించారు. కొన్ని కార్పొరేట్ వైద్య సంస్థలు మండలంలో ఇంటింటికి వైద్య పరీక్షలు చేస్తామని తిరగడం, ప్రజల వ్యక్తిగత సమాచారం సేకరించడం చేస్తున్నారు. కానీ ఇప్పటికే ప్రభుత్వం ప్రతి జిల్లాలో వైద్య, ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో డిజిటల్ హెల్త్ ప్రొఫైల్ ప్రక్రియను తయారు చేసింది. ఇప్పటి వరకు జిల్లాలో 3.45 లక్షల మంది హెల్త్ ప్రొఫైల్ తయారు చేయగా, త్వరలోనే అందరికి హెల్త్ కార్డులను అందించే ప్రక్రియ ప్రారంభించే సన్నహాలు సిద్ధం చేస్తున్నారు.ఈ ప్రాంత ప్రజలకు మరింతా వైద్యం అందించేందుకు ఇటీవల వేములవాడలో వంద పడకల ఆస్పత్రికి నిర్మించి, నియోజవకర్గ ప్రజలకు కార్పొరేట్ స్థాయి వైద్యం అందుబాటులోకి తీసుకవచ్చారు. అందులో కంటి చికిత్స,మోకాళ్ల ఆపరేషన్‌లతో పాటు చర్మ వ్యాధులకు సంబంధించిన చికిత్సలతో ప్రజలకు మెరుగైనా సేవలందిస్తున్నారు. కోనరావుపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి జాతీయస్థాయిలో అందించే నేషనల్ క్వాలిటీ అస్యూరెన్స్




స్టాండర్స్(ఎన్‌క్యూఏఎస్) భాగంగా 90.1 శాతం నాణ్యత తో రాష్ట్రంలోనే మొదటి స్థానం నిలిచింది. దీంతో ఎన్‌క్యూఏఎస్ సర్టిఫికెట్‌ను సొంతం చేసుకుంది. ఇలాంటి ప్రాంతంలో కార్పొరేట్ సంస్థల ఆస్పత్రులు వచ్చి,సేవా పేరిట రాజకీయం చేస్తున్నారని పలువురు ఆరోపిస్తున్నారు. స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ చెన్నమనేని రమేష్‌బాబు ఆరోగ్య సమాజం కోసం నిరంతరం పాటు పడడమే కాకుండా కోనరావుపేట ప్రజలకు కార్పొరేట్ స్థాయి వైద్య సేవలందించేందుకు ప్రభుత్వానికి పలు ప్రతిపాదనలు పంపించారు.

### ప్రజారోగ్యం పైనే దృష్టి సారించా..

**- డాక్టర్ చెన్నమనేని రమేష్‌బాబు, ఎమ్మెల్యే వేములవాడ నియోజకవర్గం**

ప్రజలందరు ఆరోగ్యంగా ఉండేందుకు ప్రత్యేక దృష్టి సారించా. కొందరు వైద్య సేవలతో రాజకీయాల్లోకి రావాలని చూస్తున్నారు. వారి బారిన పడకుండా నా నియోజకవర్గ ప్రజలు పడకుండా కాపాడుకుంటా. కార్పొరేట్ స్థాయి వైద్య సేవలందించేందుకు ఏర్పాట్లు చేయడంతో పాటు వేములవాడలో వంద పడకల ఆస్పత్రి, మండలాల్లో పల్లె దవాఖనల ఏర్పాటుతో గడగడపకు మెరుగైనా వైద్యం అందించేందుకు నిరంతరం పని చేస్తున్నా.ఇప్పటికే వైద్య,ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో డిజిటల్ హెల్త్ ప్రొఫైల్ ప్రక్రియ పూర్తి చేసి, హెల్త్ కార్డులు జారీ చేసే సన్నహాలు చేస్తున్నారు. కొందరు సేవ పేరుతో వ్యక్తిగత సమాచారం తీసుకొని ప్రజలను మోసం చేస్తున్నారు.వైద్యం పేరటి దోపిడీ పోతే,ప్రజలు నమ్మెపరిస్థితిలో లేరు. త్వరలోనే ఆరోగ్య కోనరావుపేటతో పాటు మరో కొనసీమగా తయారు అవుతుంది.



# కన్నవారు కాదన్నారు.... ఆశ్రమం లేక ఆరుబయట వృద్ధురాలి గాథ



**వీణవంక, ప్రభాత వార్త:** కనిపెంచిన కొడుకులు ఇంటికి తాళం వేసి తల్లిని కాదనడంతో ఆశ్రమం లేక ఆరుబయట బైఠాయించిన సంఘటన శనివారం మండలంలోని హిమ్మత్ నగర్ గ్రామంలో జరిగింది. వివరాలలోకి వెళితే.... మండలంలోని హిమ్మత్ నగర్ గ్రామానికి చెందిన సంగ మధురమ్మ రాజయ్యలకు ఇద్దరు కుమారులు, ఒక కుమార్తె కలరు. ఆరు సంవత్సరాల క్రితం రాజయ్య మరణించాడు. కుమార్, శ్రీనివాస్ లు వివాహం జరిపించి చెరో ఐదు ఎకరాలు ఆస్తితో పాటు నగదు పంచి ఇచ్చారు. వంతుల వారీగా తల్లి ఆలన పాలన చూసుకోవాల్సిన కుమారులు ఇంటికి తాళం వేయడంతో ఇంటి ఆరు బయట ఉంటూ పక్క ఇండ్లలో బిక్షాటన చేసుకుంటూ కాల మెళ్ళచేస్తున్నానని మధురమ్మ ఆమె ఆవేదన వ్యక్తం చేసింది.

# జీరో ప్రమాదాలే లక్ష్యంగా పని చేయాలి

**- సింగరేణి ఆర్జీ 2 జిఎం ఎ.మనోహర్**



**యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త:** జీరో ప్రమాదాలే లక్ష్యంగా పని చేయాలని సింగరేణి ఆర్జీ 2 జిఎం ఎ.మనోహర్ సూచించారు. శనివారం వకీలుపల్లి గనిని ఆయన సందర్శించారు. నా భద్రతా నా బాధ్యత - నాభద్రతే నా కుటుంబ భద్రత అనే నినాదంతో నెల రోజుల పాటు రక్షణపై అవగాహణతో సేఫ్టీ మెనేజ్మెంట్ ప్లాన్‌లో రూపొందించిన విధంగా రక్షణ సూత్రాలు పాటిస్తూ, రక్షణ పరికరాలు ధరించి బొగ్గు ఉత్పత్తి సాధించే విధంగా చర్యలు తీసుకోవాలని, జీరో ప్రమాదాలు అనే లక్ష్యంతో పని చేయాలని దిశా నిర్దేశం చేశారు. వారు ముందుగా గనిలోని పని స్థలాలను సర్వే మ్యాఫ్ ద్వారా పరిశీలించి, 3 సీమ్ టాప్ సెక్షన్‌లో కంటిన్యూస్ మైనర్ ఉత్పత్తిపై అధికారులతో సమీక్షించారు. అనంతరం గనిలోకి దిగి పని స్థలాలను స్వయంగా పరిశీలించారు. వారి వెంట గని ప్రాజెక్ట్ అధికారి శ్రీనివాస్ రెడ్డి, గని మెనేజర్ రవి కిరణ్, సర్వే అధికారి అఫ్సర్ ఫాషా తదితరులున్నారు.

# ప్రభుత్వ పాఠశాలల్లో కార్పొరేట్ విద్య

**- జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్**



**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** ప్రభుత్వ పాఠశాలల్లో కార్పొరేట్ విద్య అందిస్తున్నామని జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ పేర్కొన్నారు. జగిత్యాల జిల్లా కేంద్రంలోని ధరూర్ క్యాంపు ఎస్టీ బాలుర వసతి గృహంలో ప్రభుత్వం ద్వారా మంజూరైన ఉలెన్ బ్లాంకెట్‌లను,నోట్,పాఠ్య పుస్తకాలను విద్యార్థులకు శనివారం పంపిణీ చేసి,అనంతరం విద్యార్థులతో కలిసి మద్యాహ్న భోజనం చేసిన జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్‌కుమార్. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ 1 కోటి 72 లక్షలతో జిల్లా కేంద్రంలో బాలుర వసతి గృహం నిధులు మంజూరు చేయడం జరిగిందని,అందరికీ నాణ్యమైన విద్య అందించాలనేది ముఖ్యమంత్రి కెసిఆర్ లక్ష్యమని అన్నారు.రాష్ట్రంలో విద్య,ఉద్యోగాల్లో గిరిజనులకు 10 శాతం రిజర్వేషన్ కల్పించడం జరిగిందని,రాష్ట్రంలో గిరిజనులు,ఆదివాసీలు స్వయం పాలన ఉద్దేశ్యంతో తండాలు,గ్రామాలను గ్రామ పంచాయతీలుగా చేయడం జరిగిందన్నారు.రాష్ట్రంలో 91 గిరిజన గురుకుల పాఠశాలల ఏర్పాటు,66 వేల మంది విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నారని,88 జూనియర్ కళాశాలలో 23 వేల మంది,22 ఎస్టీ డిగ్రీ కళాశాలను ఏర్పాటు చేయడం జరిగిందని,మొత్తం 1 లక్ష 4 వేల గిరిజన,ఆదివాసీ బిడ్డలకు ఎంతో ఉపయోగం అని అన్నారు.అంబేద్కర్ ఓవర్సీస్ విద్య ద్వారా విదేశాల్లో విద్య కోసం స్కాలర్‌షిప్ అందిస్తున్నామని,గిరిజన,ఆదివాసీలకు పోడు పట్టాల పంపిణీ ద్వారా భూమిపై హక్కు కల్పిస్తూ,రైతుబంధు,భీమా కల్పించడం జరిగిందని అన్నారు.గిరిజనులకు పరిశ్రమల ఏర్పాటుకు ప్రోత్సాహం అందిస్తున్నామని అన్నారు.శీట్లా భవానీ,సంత్ సేవాలాల్,సమ్మక్క సారక్క,కొమురంభీం జయంతి కార్యక్రమాలు ప్రభుత్వ పక్షాన నిర్వహించడం జరుగుతుందని అన్నారు.ఎస్టీ హాస్టల్ కూడా త్వరలో అందుబాటులోకి వస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో వార్డెన్ వెంకట్‌రెడ్డి,కౌన్సిలర్ శ్రీలతరామ్మోహన్‌రావు,క్యాంపు రామాలయం చైర్మన్ నరేష్,కౌన్సిలర్ చాంద్‌పాషా,మాజీ సర్పంచ్ నారాయణగౌడ్,వొంటిపులి రాము,కౌన్సిలర్‌లు గుగ్గిల్ల హరీష్,కూతురు రాజేష్,సాఫ్ట్ శ్రీనివాస్‌గౌడ్,నాయకులు తదితరులు పాల్గొన్నారు.

